




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 31 | వెల : 4 | సోమవారం 13 జనవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12


## తెలంగాణలో అన్ని పార్టీలు కలిసి పనిచేయాలి: సిఎం



**హైదరాబాద్,జనవరి 12 :** కొంతమంది ప్రజా ప్రతినిధులు ఏ పార్టీలో ఉన్నామని కాకుండా పదవుల్లో ఉండాలను కుంటు న్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు ఆత్మకథ 'ఉనిక' పుస్తకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి బండి సంజయ్, గవర్నర్లు బండారు దత్తాత్రేయ, హరిబాబు, మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సిఎం.. యూనివర్సిటీలు ఉనికిని కోల్పోయే పరిస్థితి నెలకొందన్నారు. విద్యార్థుల పోరాటా లతోనే చాలా సమస్యలకు పరిష్కారం లభించి ందని తెలిపారు. పాలకపక్షం, ప్రతిపక్షం కలిస్తేనే ప్రభుత్వమని, గతంలో సభలో రెండు పక్షాలకు సరైన ప్రాధాన్యం ఉండేదన్నారు. కాలక్రమేణా ఆ స్ఫూర్తిని కోల్పోయామని, తమిళనాడులో అన్ని పార్టీలు ఒకటిగా పనిచేస్తాయని గుర్తు చేశారు.



## దేశ యువ జనాభా సత్తాకు ప్రధాని మోడీ ప్రశంస

- వారి సామర్థ్యంతో 2047 నాటికి అభివృద్ధి భారతం అవుతుంది
- వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ సదస్సులో ప్రధాని

**న్యూఢిల్లీ,జనవరి 12 :** భారతదేశ యువ జనాభా సామర్థ్యాలు ఎటువంటివి అంటే అభివృద్ధి చెందిన దేశం కావడానికి అవి దోహదం చేస్తాయని ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ఉద్ఘాటించారు. ఢిల్లీలో 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' సదస్సులో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, అభివృద్ధి చెందిన దేశం కావాలన్న భారత్ లక్ష్యాన్ని కష్టమైనదిగా కొంత మంది భావించవచ్చు కానీ అది అసాధ్యం కాదని అన్నారు. 'వికసిత్ భారత్' స్ఫూర్తి దేశ ప్రతి అడుగును, విధానాన్ని, నిర్ణయాన్ని మార్గనిర్దేశకం చేస్తుంటే భారత్ అభివృద్ధి చెందిన దేశం కాకుండా ఏ శక్తీ అడ్డుకోజాలదని ఆయన అన్నారు. దేశ యువ జనాభా బలం, సంఖ్యలను ఆయన ఈ సందర్భంగా ప్రధానంగా ప్రస్తావించారు. 'ముందుకు సాగడానికి ఏ దేశానికైనా భారీ లక్ష్యాలు నిర్దేశించవలసి ఉంటుంది. ఇప్పుడు భారత్ ఇదే చేస్తోంది' అని మోడీ చెప్పారు. దేశం వివిధ రంగాల్లో గడువు కన్నా ముందే ఎన్నో లక్ష్యాలు సాధిస్తోందని ఆయన తెలిపారు. 2030 నాటికల్లా పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ మిళితం చేయాలని భారత్ లక్ష్యం నిర్దేశించుకున్నదని, ఆ టోగానే దేశం లక్ష్యం చేరుకుంటుందని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఒక్కటే దేశాన్ని ముందుకు తీసుకుపో జాలదని ప్రధాని అన్నారు. 'వికసిత్ భారత్' మోడీ ఒక్కరిదే కాదని, మీ అందరిదీ

వివరాలు 2లో

## మా ఓపికను బలహీనంగా తీసుకోవద్దు..

### సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు వార్నింగ్

**హైదరాబాద్,జనవరి 12 :** ప్రజల దృష్టి మళ్లించేందుకు రేవంత్ రెడ్డి హింసా రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ప్రజలు తమను ప్రశ్నించకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. సంక్షేమంలో విఫలమైన రేవంత్ రెడ్డి హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. యాదాద్రిలో దాడులు చేస్తున్నవారిని పోలీసులే ప్రోత్సహిస్తు న్నట్లు కనిపిస్తుందని అన్నారు. సిద్దిపేట బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. హెూం మంత్రి, ముఖ్యమంత్రిగా ఉండి రేవంత్ రెడ్డి హింసాత్మక సంఘటనలను ప్రోత్సహిస్తే పెట్టుబడులు వస్తాయా అని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి, అల్లు



అర్జున్ ఇళ్ల మీద దాడులు, బీఆర్ఎస్, బీజేపీ కార్యాలయాలపైనా కాంగ్రెస్ గుండాలు దాడులు చేశారని హరీశ్‌రావు మండిపడ్డారు. ముఖ్య మంత్రి మౌనం ఈ దాడులను ప్రోత్స హిస్తున్నట్లుగా ఉందని అన్నారు. రాగద్వేషాలకు అతీతంగా పాలిస్తానని ప్రమాణం

వివరాలు 2లో

## పాలమూరు జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం - డిప్యూటీ సీఎం భట్టి



**తిమ్మాజిపేట,జనవరి 12 :** ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం పోతిరెడ్డిపల్లిలో రూ.3.45 కోట్లతో నిర్మించనున్న 33/ 11 కేవీ సబ్‌స్టేషన్‌కు

వివరాలు 2లో



## తెలుగు ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు!

**హైదరాబాద్,జనవరి 12:** తెలుగు ప్రజలందరికీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలి పారు. భోగ భాగ్యాలను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని దాదాపు కోటి మంది రైతులు, నిరుపేదలు, వ్యవసాయ కూలీ కుటుంబాల్లో ఈ పండుగ కొత్త వెలుగులు తెస్తుందని అన్నారు. రైతు భరోసాను రూ.12 వేలకు పెంచటంతో పాటు వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇంది రమ్మ ఆత్మీయ భరోసా నగదు సాయం,

వివరాలు 2లో

## ఢిల్లీలో బిజెపి గెలిస్తే మురికివాడలను కూల్చివేస్తుంది

- భూ సేకరణకే ఆ పార్టీ ప్రాధాన్యం ఇస్తోంది
- మురికివాడల వాసుల సంక్షేమం పట్టదు
- ఆప్ చీఫ్ కేజ్రీవాల్ ఆరోపణ



**న్యూఢిల్లీ,జనవరి 12 :** ఢిల్లీలో రానున్న శాసనస భ ఎన్నికల్లో బిజెపి గెలిచి అధికారంలోకి వచ్చిన ట్లయితే నగరంలోని అన్ని మురికివాడలను కూల్చివేస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ ఆదివారం ఆరోపిం చారు. ఢిల్లీ మాజీ ముఖ్య మంత్రి కేజ్రీవాల్ ఢిల్లీ షాకూర్ బస్తీ ప్రాంతంలో విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, మురికి వాడల వాసుల సంక్షేమం కన్నా భూ సేకరణకే బిజెపి ప్రాధాన్యం ఇస్తోందని కూడా ఆరోపించారు. 'వారికి ముందు మీ వోట్లు, ఎన్నికల అనంతరం మీ భూమి కావాలి' అని కేజ్రీవాల్ బిజెపిని ప్రస్తావిస్తూ చెప్పారు. బిజెపి చేపట్టిన 'జహాఁ ఝుగ్గి వహాఁ మకాన్' (ఎక్కడ మురికివాడలు ఉంటే అక్కడ ఇళ్లు) అన్న పథకాన్ని కూడా ఆయన విమర్శిస్తూ, అది కంటితుడుపు అని అన్నారు. 'గడచిన ఐదు సంవత్సరాల్లో వారు మురికివాడల వాసుల కోసం కేవలం 4700 ఫ్లాట్లు నిర్మిం చారు' అని ఆయన చెప్పారు. మురికివాడల వాసుల అవసరాలను పరిగణించకుండానే ప్రస్తుతం వారి అధీనంలోని భూమిని స్వాధీనం చేసుకోవాలని బిజెపి యోచిస్తోందని కూడా కేజ్రీ వాల్ ఆరోపించారు. కేజ్రీవాల్ వెంట షాకూర్ బస్తీ నియోజకవర్గం ఆప్ అభ్యర్థి, పార్టీ సీనియర్ నేత సత్యేందర్ జైన్ ఉన్నారు. జైన్ నాలుగవ సారి ఈ సీటును తిరిగి గెలుచుకోవాలని వాంఛిస్తు న్నారు. ఆయన 2013, 2015, 2020 సంవత్స రాల్లో ఎన్నికల్లో గెలిచారు.

## ఇస్రో స్పాడెక్స్ డాకింగ్ మిషన్‌లోద కీలక ముందడుగు

- మూడు మీటర్ల దూరానికి ఉపగ్రహాలు
- డిసెంబర్ 30న ఇస్రో స్పాడెక్స్ ప్రయోగం
- కొనసాగుతున్న డాకింగ్ ప్రక్రియ
- డాకింగ్ విజయవంతమైతే ఆ సాంకేతికత కలిగిన నాలుగో దేశంగా భారత్
- భారత భావి ప్రయోగాలకు ఇది ఎంతో కీలకం



**బెంగళూరు,జనవరి 12 :** భవిష్యత్ ప్రయోగాల నిమిత్తం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన ఉపగ్రహాల డాకింగ్ ప్రక్రియలో కీలక ముందడుగు పడింది. స్పాడెక్స్ ఉపగ్రహాలు చేజర్, టార్గెట్ రెండింటినీ విజయవంతంగా మూడు మీటర్ల దూరానికి తీసుకువచ్చారు. డేటా విశ్లేషణ అనంతరం డాకింగ్ ప్రక్రియ నిర్వహిస్తారు. డిసెంబర్ 30న ఈ మిషన్‌ను ఇస్రో లాంచ్ చేసింది. చిన్న వ్యోమనౌకలను ఉపయోగించి డాకింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడమే దీని లక్ష్యం. ఈ ప్రయోగం విజయవంతం అయినట్లయితే డాకింగ్ టెక్నాలజీ కలిగిన నాలుగవ దేశంగా భారత్ అవతరిస్తుంది. ప్రస్తుతం ఈ టెక్నాలజీ అమెరికా, రష్యా, చైనా వద్ద ఉంది. చంద్రునిపై నమూనాలు సేకరించి భూమిపైకి తీసుకురావడం, అంతరిక్షంలో భారత సొంత స్పేస్ స్టేషన్ ఏర్పాటు, 2040 నాటికి చంద్రునిపైకి మనుషులను పంపడం వంటి లక్ష్యాలకు ఈ ప్రయోగం ఎంతో కీలకం. ప్రస్తుతం డాకింగ్ ప్రక్రియ కొనసాగుతోంది.

## మంత్రి పొంగులేటికి తృటిలో తప్పిన ప్రమాదం..!

**హైదరాబాద్,జనవరి 12 :** తెలంగాణ సమాచార, ప్రసారాలు, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. ఆదివారం రాత్రి వరంగల్ నుంచి ఖమ్మం వస్తుండగా తిరుమలాయపాలెం వద్ద మంత్రి ప్రయాణిస్తున్నకారు టైర్లు రెండు పేలిపోయాయి. దీంతో కారు అదుపు తప్పినా, డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో మంత్రి పొంగులేటికి ప్రమాదం తప్పింది. ఈ ఘటన తర్వాత మంత్రి పొంగులేటి ఎస్కార్ట్ వాహనంలో ఖమ్మం నగరానికి చేరుకున్నారు. ప్రమాద సమయంలో కారులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితోపాటు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, డీసీసీబీ డైరెక్టర్లు బొర్రా రాజశేఖర్, తుళ్లూరి బ్రహ్మయ్య కూడా ఉన్నారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# దేశ యువ జనాభా సత్తాకు ప్రధాని మోడీ ప్రశంస

(మొదటి పేజీ తరువాయి)

అని ఈ సదస్సు కోసం దేశం అంతటి నుంచి వచ్చిన యువజనులతో ఆయన చెప్పారు. వారి అభిప్రాయాలు దేశ విధానాల్లో భాగం అవుతాయని, దేశానికి దిశ సూచిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఆశావహ లక్షాల సాధనకు దేశంలోని ప్రతి పౌరుని క్రియాశీలక భాగస్వామ్యం, సంఘటిత కృషి అవసరమని ఆయన సూచించారు. భారీ లక్షాలు నిర్దేశించుకుని, వాటి దిశగా చిత్తశుద్ధితో కృషి చేయవలసిన ఆవశ్యకత గురించి చెప్పడానికి ప్రధాని మోడీ 1930 దశకంలో ఆర్థిక సంక్షోభం దరిమిలా యుఎస్ ఉత్థానాన్ని, మౌలిక సౌకర్యాలు లేని వెనుకబడిన ప్రాంతం నుంచి ప్రధాన ఆర్థిక శక్తిగా సింగపూర్ వృద్ధి చెందడాన్ని ఉటంకించారు. భారత్ ఏ విధంగా బహిరంగ మలవిసర్జన రహిత దేశంగా మారిందీ, కొవిడ్ వైరస్‌కు వ్యతిరేకంగా వ్యాక్సిన్లను ఉత్పత్తి చేసి, తన జనాభాకు టీకాలు వేసిందీ ప్రధాని మోడీ వివరించారు. 2047 వరకు 25 సంవత్సరాలు భారత్‌కు అమృత్ కాలం అని మోడీ స్పష్టం చేస్తూ, యువ జనాభా వికసిత్ భారత్ కలను సాఫల్యం చేస్తుందని తనకు పూర్తి నమ్మకం ఉందని తెలియజేశారు. ఆకస్మిక పరివర్తనకు ఇదే తగిన సమయం అని ఆయన అన్నారు. వచ్చే దశాబ్దంలో ఒలింపిక్స్‌ను నిర్వహించాలని కూడా దేశం ఆశిస్తోందని, పూర్తి అంకితభావంతో ఆ దిశగా కృషి చేస్తోందని ఆయన చెప్పారు. స్వామి వివేకానందకు యువ తరంపై అపార విశ్వాసం ఉందని, అన్ని సమస్యలకు యువజనులు పరిష్కారాలు కనుగొనగలరని అన్నారని ఆయన తెలియజేశారు. తనకు ఆయన మాటలపై సంపూర్ణ విశ్వాసం, 'గుడ్డి నమ్మకం' ఉన్నాయని మోడీ చెప్పారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన జయంతిని జాతీయ యువజనోత్సవంగా పాటిస్తున్నారు. భారత అభివృద్ధిలో అధిక వృద్ధి పాత్ర గురించి మోడీ నొక్కిచెబుతూ, వివిధ రంగాల్లో దేశ సామర్థం, బడ్జెట్ ఆర్థికవ్యవస్థ వృద్ధితో ఎలా వృద్ధిచెందాయో తెలియజేశారు. మౌలిక వసతుల కోసం బడ్జెట్ పది సంవత్సరాల్లో ఆరింతలు అయిందని ఆయన తెలిపారు. భారత ఆర్థికవ్యవస్థ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థ కావడానికి ముందుకు సాగుతోందని ప్రధాని స్పష్టం చేస్తూ, వచ్చే దశాబ్దం నాటికి అది 10 ట్రిలియన్ డాలర్లను అధిగమిస్తుందని సూచించారు.

# అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్‌లో ఎందుకు చేరారు.. పోచారంను నిలదీసిన ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్,జనవరి 12 :** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైనా ఆ పార్టీలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు చేరారో చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయించిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ ప్రజలు క్షమించరని స్పష్టం చేశారు. ఆదివారం బాన్సువాడలో పర్యటించిన కవిత మీడియాతో మాట్లాడుతూ కన్న తల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీకి పోచారం శ్రీనివాస్ రెడ్డి ద్రోహం చేశారని ఆరోపించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో బాన్సువాడ నియోజకవర్గానికి ఏడాదికి రూ.1000 కోట్ల చొప్పున అప్పటి సీఎం కేసీఆర్ రూ.10,000 కోట్లు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడకు ఏడాదికి రూ.1000 కోట్లు తీసుకురాగలుగుతారా ? అని ప్రశ్నించారు.రైతు భరోసా సాయం విషయంలో మాట మార్చిన కాంగ్రెస్ పార్టీలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు కొనసాగుతున్నారు ? అని కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. ప్రజలకు పనికిరాని పార్టీలోకి మారుడు ఎందుకు ? అని నిలదీశారు. కొంతమంది నాయకులు పార్టీ మారినా బీఆర్ఎస్‌తోనే ప్రజలు, కార్యకర్తలు ఉన్నారని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బాన్సువాడతోపాటు తెలంగాణ వ్యాప్తంగా గులాబీ జెండా ఎగరేద్దాం అని ఆమె పిలుపునిచ్చారు.రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని రూ.12 వేలు ఇస్తున్నారని కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోతల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదని ఎద్దేవా చేశారు. రైతుల కోసం కేసీఆర్ పెట్టిన అన్ని పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ధ్వజమెత్తారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. మహిళలకు, ఆటో డ్రైవర్లకు, కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కిందని చెప్పారు.ఆటో డ్రైవర్లకు ఏడాదికి ఇస్తామన్న రూ.12 వేలను వెంటనే చెల్లించాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం చూపుతున్నదని అన్నారు. గత ఏడాది కాలంలో ఒక్క ప్రాజెక్టులో కూడా తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదని ఆరోపించారు. గురు కులాల్లో తిండి సరిగ్గా లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అనేక ప్రభుత్వ గురుకులాల్లో విషాహారం తిని విద్యార్థులు మరణిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.**మాజీ ఎంపీ మందా మృతి పట్ల ఎమ్మెల్సీ కవిత సంతాపం..** నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం మృతి పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాగర్ కర్నూల్ నుంచి నాలుగు సార్లు లోక్ సభకు ఎన్నికయ్యి రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. జగన్నాథం గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు: మంత్రి పొన్నం ప్రభాకర్..



**హైదరాబాద్,జనవరి 12 :**అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర బి సి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో హైదారాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు అధికారుల మంత్రి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి 10వ తేదిన జిల్లా కలెక్టర్లు రాష్ట్ర స్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 4 పథకాల ప్రారంభోత్సవానికి సంబంధించి సమీక్షా సమావేశం ముఖ్యమంత్రి నిర్వహించారన్నారు. హైదారాబాద్ కి సంబంధించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ కానుక ఈ రెండు పథకాలు హైదరాబాద్, జీహెచ్ఎంసీ పరిధిలో లేనందున మిగతా రెండు కార్యక్రమాలు రేషన్ కార్డులు పంపిణీ ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారుల ఎంపిక చేయనున్నామన్నారు. ప్రతి లబ్దిదారులకి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రధాన లక్ష్యంగా సర్వే ఎంపిక జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి జరిగేలా ఎంపిక ప్రక్రియ జరుగుతుందన్నారు. హైదరాబాద్ ప్రజలకు విజ్ఞప్తి చేసుకున్నా సర్వే అనంతరం కూడా అధికారులకు సమాచారం ఇవ్వచ్చన్నారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ప్రభుత్వం అర్హులందరికీ న్యాయం చేస్తుందన్నారు. ప్రజలు రాజకీయ ప్రలోభాలుకు గురికావద్దన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం రేషన్ కార్డులు నిరుపేదలకు అందించేందుకు స్పష్టమైన నిర్ణయం తీసుకుందన్నారు. రేషన్ కార్డులు ఇవ్వడానికి కలెక్టర్ల సమావేశంలో ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుందని చెప్పారు. అన్ని ఉమ్మడి జిల్లాలో ఇన్చార్జి మంత్రులు సమావేశాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈరోజు హైదారాబాద్ జిల్లా సమావేశం జరిగిందన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అధికారులతో సమావేశం జరిగింది. వారి సూచనలు పరిగణలోకి తీసుకొని అవసరమైతే ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుం టున్నాం. ప్రజలందరు ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలన్నారు. 16-20వ తేది మధ్య ఫీల్డ్ వెరిఫికేషన్ జరుగుతుంది. ఫీల్డ్ వెరిఫికేషన్ తరువాత వచ్చిన జాబితా జనవరి 20-24 మధ్య వార్డుల వారీగా గ్రామసభలు ఏర్పాటు చేసి లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేస్తారు. 21-25 మధ్య డేటా ఎంట్రీ పూర్తిచేసి ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వం కేటాయించింది.26 నుండి కొత్త రేషన్ కార్డులు వస్తాయి. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ప్రకటన ఉంటుంది. హైదరాబాద్ లో స్వంత స్థలం ఉండి ఇళ్లు లేని వారికి 50 శాతం అప్లికేషన్ లు వచ్చాయి. ఇంకా సర్వే త్వరలో పూర్తి చేసిన తర్వాత అర్హత గల లబ్దిదారుల జాబితా తెలుస్తుందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ 10 లక్షల 70 వేల 463 దరఖాస్తులు ప్రజాపాలనలో రాగా అందులో 50 శాతం సర్వే చేయగా అందులో ఇంటి స్థలం ఉన్నవారు 9,913 మంది ఉన్నారని మంత్రి తెలిపారు. అయినప్పటికీ హైదరాబాద్‌లో స్థలం అంశం ప్రత్యేకమైనదని అందుకు నిరుపేదలకు మంచి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని, ప్రజాప్రతినిధులు సూచన మేరకు మల్టీ స్టోర్ కట్టడానికి లేదా స్లమ్స్ డెవలప్ చేసి ఇల్లు నిర్మించేలా యాక్షన్ ప్లాన్ తీసుకు న్నాం. హైదరాబాద్‌లో ఇళ్ల సమస్య పరిష్కారం చేస్తంముఖ్యమంత్రి ప్రభుత్వం ఇళ్ల పై ఒక నిర్ణయం తీసుకుంటుంది. హైదరాబాద్ ప్రజలకు ఎక్కడ అన్యాయం జరగనివ్వం. మైగ్రేషన్ అయిన వారికి ఇళ్లు రేషన్ ఇవ్వాలి. ఈ విషయంలో ప్రజలు సహకరించాలి.. జీరో టూ క్రైటీరియ ఉంటుందన్నారు.వార్డుల వారీగా ఈ ప్రక్రియ జరుగుతుంది. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ, రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరుగుతుందన్నారు. రాజకీయాలకు అతీతంగా పేద ప్రజలకు న్యాయం జరగాలని పేద ప్రజల సొంతింటి కళ నిజం చేయాలని ప్రజలు స్వచ్ఛందంగా సానుకూలంగా ఈ ప్రక్రియను ప్రజలు విజయవంతం చేయాలి .ప్రభుత్వం ఏ కార్యక్రమం చేసిన ప్రజల సహకారం కావాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కి గ్యాస్, 2 లక్షల రూపాయల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ ని 10 లక్షలకు పెంచాం. 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. సన్న వడ్లకు 500 బోనస్ ఇచ్చాం. డైట్ చార్జీలు పెంచాం. రైతు భరోసా 12 వేలు ఇస్తున్నాం. భూమి లేని రైతు కూలీలకు 12 వేలు ఇస్తున్నాం. ఇప్పుడు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. రేషన్ కార్డులలో చేర్పులు మార్పులు నిరంతర ప్రక్రియ అని అన్నారు. అసంపూర్తి నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూంలు పూర్తి చేస్తామన్నారు.విలేఖరుల సమావేశంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ ఇలంబర్తి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుషెట్టి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ మందా జగన్నాథం కన్నుమూత



**హైదరాబాద్,జనవరి 12:**నాగర్ కర్నూలు మాజీ ఎంపీ మందా జగన్నాథం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మందా జగన్నాథం హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతూ నేడు తుదిశ్వాస విడిచారు. మందా జగన్నాథం నాగర్ కర్నూలు లోక్ సభ స్థానం నుంచి నాలుగు సార్లు ఎంపీగా గెలిచారు. మందా జగన్నాథం ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగానూ సేవలందించారు. మందా జగన్నాథం 1951 మే 22న జన్మించారు. ఆయన 1996, 1999, 2004, 2009లో ఎంపీగా గెలిచారు. మూడు సార్లు టీడీపీ తరఫున లోక్ సభలో అడుగుపెట్టిన ఆయన 2009లో కాంగ్రెస్ తరఫున నెగ్గారు. ఇటీవల లోక్ సభ ఎన్నికల ముందు బీఎస్పీలో చేరారు. మందా జగన్నాథం మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. నాగర్ కర్నూలు ఎంపీగా, సామాజిక తెలంగాణ ఉద్యమకారుడిగా మందా జగన్నాథం కీలకపాత్ర పోషించారని కొనియాడారు. ఆయన మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల సంతాపం తెలియజేస్తున్నానని, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు.

# పాలమూరు జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, ఎంపీ మల్లు రవితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పాలమూరు అభివృద్ధికి రానున్న ఐదేండ్లలో రూ.లక్ష కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు.ఉమ్మడి జిల్లాలో ప్రాజెక్టులను పూర్తి చేసి నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీని కూడా అమలు చేస్తామన్నారు. ముఖ్యంగా కృష్ణానీటిలో ప్రతిచుక్కను ఒడిసిపట్టి తాగునీ టితోపాటు 12లక్షల ఎరకాలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్, కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్‌తోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మా ఓపికను బలహీనంగా తీసుకోవద్దు..

(మొదటి పేజీ తరువాయి)

చేసి, అందుకు విరుద్ధంగా రేవంత్ పాలన కొనసాగుతుందని విమర్శించారు. కాంగ్రెస్ గూండాలు బరితెగించి దాడులు చేస్తున్నారని అన్నారు.రాష్ట్రం కంటే రాజకీయ ప్రయోజనాలే రేవంత్ రెడ్డికి ముఖ్యమయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మారుస్తున్నారని అన్నారు. మా ఓపికను బలహీనంగా తీసుకోవద్దని హెచ్చరించారు. ప్రశ్నిస్తే దాడులు చేయడం మంచిది కాదని హితవు పలికారు. ప్రజాస్వామ్య సూత్రాలను విస్మరించి.. విపక్ష నేతల అరెస్టు చుట్టే పోలీసుల్ని తిప్పడంతో రాష్ట్రంలో క్రైం రేట్ పెరిగిందని తెలిపారు. 23 శాతం క్రైం రేట్ పెరిగిందని.. మతకలహాలు కూడా పెరిగాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దాడుల సంస్కృతి మార్చుకుంటే కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరారు. రాష్ట్రపతి పాలన పెట్టి అయినా రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# తెలుగు ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు..!

(మొదటి పేజీ తరువాయి)

ఆహార భద్రతను అందించే కొత్త రేషన్ కార్డులు, గూడు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసే నాలుగు సంక్షేమ పథకాల అమలుకు సంక్రాంతి పండుగ నాంది పలుకుతోందని అన్నారు.ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వారందరికీ చేరాలనేది తన సంకల్పమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వ్యవసాయంతో పాటు ఉపాధి కల్పన, పారిశ్రామిక రంగాలన్నింటా తెలంగాణ రాష్ట్రం తిరుగులేని పురోగమనం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలందరూ సంతోషంగా తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబురాలు జరుపుకోవాలని అన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ నేతల దౌర్జన్యం..



## - కరీంనగర్ కలెక్టరేట్‌లో రసాభాసగా ముగిసిన సమీక్షా సమావేశం

**కరీంనగర్,జనవరి 12:** కరీంనగర్ కలెక్టరేట్‌లో ఆదివారం నిర్వహించిన సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. రైతుల పక్షాన ప్రశ్నించినందుకు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ నేతలు దౌర్జన్యానికి దిగారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఆయన్ను పోలీసులు బలవంతంగా బయటకు లాక్కెళ్లారు.ఆదివారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ప్రభుత్వ పథకాల గురించి చర్చ జరిగింది. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతుండగా.. ఆయన్ను కౌశిక్ రెడ్డి నిలదీశారు. ఏ పార్టీ తరఫున మాట్లాడుతున్నావంటూ ప్రశ్నించారు. దళితులు, రైతుల పక్షాన కాంగ్రెస్ నాయకులను నిలదీశారు. దీంతో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఆగ్రహానికి గురయ్యారు. ఈ క్రమంలో పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య వాగ్వాదం నెలకొంది. అది కాస్త తోపులాటకు దారితీయడంతో కౌశిక్ రెడ్డిని పోలీసులు బలవంతంగా బయటకు తీసుకెళ్లారు.కాగా, బయటకు వచ్చిన అనంతరం పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ బీఫామ్‌తో గెలిచి సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేని అంటూ చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్ తరఫున మాట్లాడితే మేం చూస్తూ కూర్చోవాలా అని ప్రశ్నించారు.

## ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ



(హైదరాబాద్ )ప్రముఖ సినీ రచయిత ప్రస్తుత రాజ్యసభ సభ్యులు గౌరవనీయులు విజయేంద్ర ప్రసాద్ గారు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లీ ప్రచురించిన ముస్లిం స్వాతంత్ర సమరయోధుల కాలమానాన్ని హైదరాబాదు లోని వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ముస్లింల ఐక్యత కొరకు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి చేస్తున్న సేవ మాటల్లో వర్ణించలేనిది. ఈ పవిత్రమైన కార్యాన్ని రాష్ట్ర వ్యాప్తంగా %ం% దేశ వ్యాప్తంగా విస్తరింపచేయాలని ఆయన ఫరూక్ షిబ్లీ గారిని కోరారు. అలాగే ఇంతమంది స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలతో కాలమానాన్ని తీసుకురావటం అభినందనీయం అని అన్నారు. మాతృ భూమి కొరకు ప్రాణాలు త్యాగం చేసిన వారు ఇంత మంది ఉన్న ముస్లిం సమాజంలో వారి త్యాగాలు ప్రపంచానికి చాటి చెప్పాల్సిన అవసరం ఉంది. కాబట్టి 10మంది ముస్లిం స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్ర ఆధారంగా వెబ్ సిరీస్ తయారు చేసి వారి రుణాన్ని తీర్చుకుందామని అన్నారు. ఈ సందర్భంగా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లీ మాట్లాడుతూ మీరు ముస్లిం స్వాతంత్ర సమరయోధుల వెబ్ సిరీస్ తయారు చేస్తే యావత్తు ముస్లిం సమాజం మీకు రుణపడి ఉంటుంది అని, మీకు ధన్యవాదాలు తెలియచేయటానికి మాటలు సరిపోవు అని ఆయన అన్నారు.

## పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ పథకం

### నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ పెద్ద శంకరంపేట జనవరి 12** పేదలకు వరం లాంటిదని సీఎంఆర్ పథకమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు ఆదివారం శంకరంపేట (అ)మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎమ్మెల్యే పంపిణీ చేశారుఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ రాజీవ్ ఆరోగ్యశ్రీ ని వినియోగించుకోవాలని ప్రతి ఒకరు గవర్నమెంట్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ చేపించుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు మా ఈ ప్రజా ప్రభుత్వంలో అత్యాధునిక పరికరాలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నాయి అని తెలిపారు ప్రతి ఒకరికి రాజీవ్ ఆరోగ్యశ్రీ 1000000 పది లక్షల రూపాయాల వరకు పేదల చికిత్స నిమిత్తం ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే అన్నరు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మాజీ జడ్పీటీసీ సురేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్ ఎంపీటీసీ సంతు సెట్ మాజీ సర్పంచ్ సత్యనారాయణ సంగమేశ్వర్ సెట్,చెందర్ అశోక్ రవీందర్ పటేల్,సుభాష్ సార్, సాయిలు, విట్టల్, అనంతరావు అంజిరెడ్డి,గోవిందరావు, పటేల్ సాయిలుమాడశెట్టిపల్లి మాజీ ఎంపీటీసీలు సాయి రెడ్డి, రాజు, అంజయ్య పటేల్, మండల్ యూత్ మండల్ అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి, శేషిధర్ రెడ్డి, బద్దరం వెంకన్న,దండు మల్లేశం మహేష్, సాయిలు, యాదయ్య,తదితరులు పాల్గొన్నారు

## స్వామి వివేకానంద అడుగుజాడల్లో పయనించాలి

### మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్



**నారాయణఖేడ్ పెద్ద శంకరంపేట జనవరి 12.** స్వామి వివేకానంద చూయించిన అడుగుజాడల్లో యువత ప్రతి ఒక్కరు పయనించాలని పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని వివేకానంద విగ్రహానికి ఆర్ వి ఎస్ స్వచ్ఛంద సంస్థ... ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు పూలమాలలు వేశారు.. భారతీయ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానందున్ని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్.. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధు.. పేట మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ మాజీ ఎంపిటిసి సుభాష్ గౌడ్ . నారా గౌడ్. వేణుగోపాల్ గౌడ్. ఆర్ వి ఎస్ సంతోష్ కుమార్.. జనార్దన్.. ఆర్ వి ఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు గంగారెడ్డి. రాజేష్ సంగమేశ్వర్. ఆర్ఎస్ఎస్ బాధ్యులు జైహింద్ రెడ్డి సీతారామారావు.. వీరప్ప.. సర్వేశ్వర్ .. మధు.సంతోష్ కుమార్. శైలేష్.. రవి వర్మ అధిక సంఖ్యలో యువకులు తదితరులు పాల్గొన్నారు..

# మూలాలను మరవొద్దు







- భారతీయ సంస్కృతి పునరుజ్జీవనానికి కృషి చేద్దాం
- మాతృభాషను ప్రేమిద్దాం
- ప్రకృతిని కాపాడుకుందాం
- భారత పూర్వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు
- 'ద వెన్యూ' ఫంక్షన్ హాల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**హైదరాబాద్:** మన మూలాలను మరచిపోకూడదని భారత పూర్వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు చెప్పారు. మన మూలాల్లో గొప్ప సంస్కృతి ఉందని, గొప్ప సామాజిక, ధార్మిక విలువలున్నాయని అన్నారు. ఆదివారం ఆయన హైదరాబాద్ అజీజ్ నగర్ వద్ద ఉన్న 'ద వెన్యూ ఫంక్షన్ హాల్' లో స్వర్ణభారత్ ట్రస్ట్ నిర్వహించిన సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "కన్నతల్లిని, జన్మభూమిని, మాతృదేశాన్ని మరచకూడదు. మనం తెలుగువారం. తెలుగులోనే మాట్లాడుకుందాం. ఇంగ్లిష్ భాష నేర్చుకోవచ్చు, ఆ భాషలో మాట్లాడవచ్చు. కానీ ఇంగ్లిష్ వారిలా మారవద్దు. వారి సంస్కృతికి బానిసలు కావద్దు." అని స్పష్టం చేశారు. పండగలు సమైక్యతా భావాన్ని బోధిస్తాయని శ్రీ వెంకయ్యనాయుడు చెప్పారు. సంక్రాంతి పండగ అంటే ప్రకృతిని పూజించే, ప్రకృతిని ఆరాధించే, ప్రకృతిని ప్రేమించే పండగ అని అన్నారు. "చీమలకు చక్కెర పెట్టి, పశువులకు దండం పెట్టే సంస్కృతి మనది. ఆ సంస్కృతిని మరవద్దు." అని సూచించారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే రోజే సంక్రాంతి అని, సూర్యుడే మన జీవితానికి వెలుగు అని శ్రీ వెంకయ్యనాయుడు చెప్పారు. "ఉదయం తలుపు తీయగానే సూర్యుడి కిరణాలతో ఇంట్లోకి వెలుగు వస్తుంది. అలాగే సూర్యుడితో మన జీవనం మమేకమయితే మన జీవితంలోకి వెలుగులు వస్తాయి. పిల్లలందరూ సూర్యోదయానికి పూర్వమే నిద్ర లేవడం అలవాటు చేసుకోవాలి. సూర్యరశ్మి వంటికి తగలాలి." అని చెప్పారు. అందరూ సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవాలని, అప్పుడు అంతా మంచే జరుగుతుందని అన్నారు.

" సంక్రాంతి సందర్భంగా మన ముందు తరాలకు సంస్కృతీ సంప్రదాయాలను చేరవేసేందుకు, మన పెద్దల వైభవాన్ని తెలియజేసేందుకు ప్రతి ఒక్కరూ 10 అంశాల మీద దృష్టి పెట్టాలన్నది నా ఆకాంక్ష.

1. మన మూలాలకు తరలి వెళదాం. భారతీయ సంస్కృతి పునరుజ్జీవనానికి కృషి చేద్దాం. సేవా కార్యక్రమాల్లో పాల్గొందాం.
2. పాశ్చాత్య జీవనాన్ని అనుకరించటం మానుకుని, భారతీయులుగా జీవనం సాగిద్దాం.
3. ఆరోగ్యాన్ని కాపాడే మన సంప్రదాయ ఆహారమే తీసుకుందాం.
4. ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత పెంచి, రసాయనాల వాడకాన్ని విడనాడుదాం.
5. మన భారతీయ మాతృభాషలను గౌరవించి, ప్రోత్సహించి, మాతృభాషా పరిరక్షణకై ఉద్యమిద్దాం.
6. మన సంపన్నమైన సామాజిక వ్యవస్థను సమగ్ర రూపానికి తీసుకువచ్చిన కుటుంబ వ్యవస్థను కాపాడుకుందాం.
7. సంపదను పెంచుకుంటూ అందులో కాస్త ఇతరులతో పంచుకుందాం.
8. ప్రకృతిని ప్రేమిద్దాం. ప్రకృతితో కలిసి జీవిద్దాం. వ్యాయామం చేద్దాం.
9. మన ఆట, మన పాట, మన బాట, మన మాట, మన భాష, మన యాస, మన గోస, మన కట్టు, మన బొట్టు మరచిపోకుండా కాపాడుకుందాం.
10. మనము మన బాధ్యతలను, కర్తవ్యాలను, పనులను నిర్వర్తించి దేశ భవిష్యత్తుకు సహకరిద్దాం. " అని సూచించారు.



అంతకు ముందు తెలుగుదనం ఉట్టిపడేలా, పల్లె వాతావరణం కళ్లకు కట్టేలా ద వెన్యూ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను శ్రీ వెంకయ్యనాయుడు గారు తన సతీమణి ఉషమ్మగారు, ఇతర కుటుంబసభ్యులతో కలిసి సందర్శించారు. హరిదాసు సంకీర్తనలు, భోగిమంటలు, గాలిపటాలతో ఆవరణ కళకళలాడింది. శ్రీ వెంకయ్యనాయుడు దంపతులు ఎంతో ఉత్సాహంతో గాలిపటాలను ఎగరవేశారు. పాతకాలపు మంచాలపై కుటుంబసభ్యులతో కలిసి కూర్చొని తాము పల్లెలో గడిపిన బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. వ్యవసాయ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఎడ్లబండి, రోళ్లు, రోకళ్లు, తిరగలి తదితర ఉపకరణాల ప్రదర్శన ఆకట్టుకుంది. పల్లె సంస్కృతిని గుర్తు చేస్తూ చక్కటి ఏర్పాట్లు చేశారని ద వెన్యూ ఫంక్షన్ హాల్ యజమాని శ్రీ తుమ్మల సంపత్ ను అభినందించారు.

ఈ సందర్భంగా సంక్రాంతి ప్రాశస్త్యాన్ని ఆధ్యాత్మిక, లౌకిక కోణంలో శతావధాని శ్రీ ఆముదాల మురళి వివరించారు. తెలుగు జానపద వైభవాన్ని, సంక్రాంతి వైభవాన్ని కళ్లకు కట్టేలా తమ గానము, జానపద నృత్య ప్రదర్శనతో డాక్టర్ లింగా శ్రీనివాస్ బృందం అలరించింది. తెలుగు పద్యగానంతో చిరంజీవి విష్ణుభట్ల కార్తీక్ అలరించారు. స్వర్ణభారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి దీపావెంకట్ గారు వందన సమర్పణ చేశారు. అంతకుముందు శ్రీ తుమ్మేటి రఘోత్తమ్ రెడ్డి గారు, మరికొందరు రచనలతో రైతునేస్తం వారు ప్రచురించిన 'పండని పంటలు', రఘోత్తమరెడ్డిగారి 'మిద్దెతోట ' పుస్తకానికి హిందీ అనువాదమైన 'బాగ్ వని' పుస్తకాలను శ్రీ వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. సంక్రాంతి సంబరాల్లో చేవెళ్ల ఎంపీ శ్రీ కొండా విశ్వేశ్వర రెడ్డి, అనకాపల్లి ఎంపీ శ్రీ సి.ఎం.రమేశ్, ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు శ్రీ కామినేని శ్రీనివాస్, శ్రీ వై.ఎస్.చౌదరి, టీటీడీ పూర్వఛైర్మన్ శ్రీ సతీశ్ రెడ్డి, ప్రముఖ చలనచిత్ర నటుడు శ్రీ బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాలెం వెంకన్న దేవాలయములో గోదా రంగనాయక స్వామి అమ్మవార్ల కళ్యాణం



**బిజినపల్లి: జనవరి 12** బిజినపల్లి మండలం లో గల పాలెం గ్రామంలో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గోదా రంగనాయక స్వామి అమ్మవార్ల కళ్యాణం ఈ రోజు ఉదయం 11:00 గంటలకు సామూహికంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొరవి రామానుజాచార్యులు తెలిపారు గోదా రంగనాయకుల కళ్యాణోత్సవ కార్యక్రమానికి భక్తులు పూలు,పండ్లు టెంకాయలు,స్వామి వారికి వడి బియ్యం పూజా సామాగ్రి తమ ఇంటి నుండి తెచ్చుకోవాలని సూచించారు.అనంతరం భక్తులకు తలంబ్రాలు, స్వామి వారికి నివేదించిన తీర్థ ప్రసాదాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్ 8074776229 లకు సంప్రదించాలన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయం అందించిన పిఏసిఎస్ చైర్మన్ నాయనోళ్ల బాలరాజు గౌడ్

**బిజినపల్లి, జనవరి12.:**

మండల కేంద్రానికి చెందిన గుంపాల అంజనేయులు అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందడంతో పెద్ద దిక్కు కోల్పోయిన బాధిత కుటుం బానికి ఆదివారం పీఏసీఎస్ చైర్మన్ నాయినోళ్ల బాల్ రాజు గౌడ్ రూ.20 వేల ఆర్థిక సాయం అందజేసి పరామర్శించారు. ఇంటి యజమానిని కోల్పోయి తీవ్ర మనోవేదనతో ఉన్న బాధిత కుటుంబ సభ్యులకు అన్ని విధాల అండగా ఉంటామని ధైర్యం కల్పించి భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో ఎంపీటీసీ సంఘం జిల్లా మాజీ కన్వీనర్ మంగి విజయ్, వసంతాపూర్ మాజీ సర్పంచ్ బచ్చన్న, మంగి విల్సన్, ఎమ్మార్పీఎస్ నాయకుడు కరిగిల్ల ధశరథం, నాగేంద్రం, సుధాకర్, మంగి రాజు తదితరులు ఉన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క



**బిజినపల్లి, జనవరి12:** నాగర్ కర్నూల్ జిల్లాలో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేసే మార్కండేయ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభంతో పాటు 5 విద్యుత్ ఉపకేంద్రాల శంకుస్థాపనలను రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తో కలిసి ప్రారంభం చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యటించి సుమారు రూ. 89.41 కోట్ల నిధులతో మార్కండేయ ఎత్తిపోతల పథకం ప్రారంభంతోపాటు,5 విద్యుత్ ఉప కేంద్రాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను చేశారు. తిమ్మాజీపేట మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రూ. 3.45 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవి విద్యుత్ ఉపకేంద్రాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. అనంతరం బిజినపల్లి మండలంలోని శాయిన్ పల్లి గ్రామం వద్ద బిజినపల్లి మండలంలోని 18 గిరిజన తండాలు, 5 గ్రామాల్లోని 7,310 ఎకరాల ఆయకట్టుకు సాగునీటితో పాటు ఆయా గ్రామాలకు తాగునీరు అందించేందుకు 76 కోట్ల 26 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన మార్కండేయ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం బిజినపల్లి మండలం పాలెం గ్రామంలో 2.32 కోట్ల వ్యయంతో 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన పనులను ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చెప్పిందే చేస్తాం, చేసేదే చెబుతాం, మనసుపెట్టి పనిచేసే రానున్న ఐదు సంవత్సరాలలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో పాటు అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటామని, తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాలమూరు రంగారెడ్డి, ఇతర ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి వెనుకబడిన పాలమూరు జిల్లాను శశ్యామలం చేసే అన్నపూర్ణ జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్తును అందిస్తామని అదేవిధంగా మిగులు విద్యుత్తును ఇతర రాష్ట్రాలకు ఇస్తామని తెలియజేశారు. రైతులకు ఇస్తున్న ఉచిత కరెంటు సబ్సిడీ డబ్బులను రైతుల తరఫున ప్రభుత్వం ఏడాదికి రూ 12 వేల కోట్ల రూపాయలను విద్యుత్ శాఖకు చెల్లిస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఉచితంగా 200 యూనిట్ల కరెంటును గృహ జ్యోతి పథకం ద్వారా గత మార్చి ఒకటి నుంచి ఇస్తున్నామని, డిస్కంలో పై భారం పడకుండా ప్రజా ప్రభుత్వం ఆ డబ్బులను చెల్లిస్తున్నారు .రైతులకు పంట నష్టపరిహారం చెల్లించడంతో పాటు పంట బీమా, రైతు బీమా ప్రీమియం డబ్బులను కూడా ప్రభుత్వమే రైతుల పక్షాన చెల్లిస్తున్నారు. పైరవీలు లేకుండా, దళారుల బెడద లేకుండా అవసరం ఉన్నచోట అడిగిన రైతులకు సకాలంలో ట్రాన్స్ఫార్మర్లు అందజేస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానిదేనని, విద్యుత్ శాఖలో అత్యవసర సమస్యల పరిష్కారం కొరకు 1912 నెంబర్ ను అందుబాటులోకి తీసుకువచ్చామని ఆయన సూచించారు. రైతులకు, విద్యుత్ అవసరాలు ఉన్న వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా కావలసిన సామాగ్రిని రూపాయి ఖర్చు లేకుండా, ఎలాంటి పైరవీ లేకుండా అందజేయడానికి కావలసిన యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని ముందుకు పోతున్నారు. పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకం లో భాగంగా నిర్మాణం చేపడుతున్న ప్రాజెక్టులకు 2013 భూ సేకరణ చట్టాన్ని తుంగలో తొక్కిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, రాష్ట్ర విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మహబూబ్నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, నాగర్ కర్నూల్ విద్యుత్ శాఖ పాల్ రాజ్ గారు, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీధర్ శెట్టి శ్రీనివాసులు జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లట్టుపల్లిలో హన్మ్య నాయక్ స్మారక క్రికెట్ పోటీలు ప్రారంభం

**బిజినపల్లి: జనవరి 12** సంక్రాంతి పండుగ సందర్భంగా బిజినపల్లి మండల పరిధిలోని లట్టుపల్లిలో గ్రామమాజీ సర్పంచ్ హన్మ్య నాయక్ స్మారక గ్రామ స్థాయి క్రికెట్ పోటీలను లట్టుపల్లి క్రికెట్ క్రీడా ప్రాంగణంలో లో ఆదివారం నాడు గిరిజన నాయకుడు ముడావత్ గోవిందు నాయక్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నేటి నుండి ఈ నెల17 వరకు వివిధ టీం సభ్యులతో 10 ఓవర్లకు ముగింపు చేయనున్నట్లు తెలిపారు. విజయం గెలిచిన మొదటి బహుమతి 25వేల నగదు రెండవ బహుమతి 15 వేల నగదు ఈనెల 17న ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చందు లాల్, పాండు నాయక్,భారతి, వెంకటయ్య,సాలేమ్మ, శంకర్ నాయక్,శాంతి, నాయకులు గోపాల్ నాయక్, పూల్య నాయక్, శ్రీను నాయక్, చేతన్, మునిందర్,శేఖర్,రాజు నాయక్ పాల్గొన్నారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రాష్ట్రపతి పాలన విధించాలి

- రేవంత్ కు రాష్ట్ర ప్రయోజనాల కంటె రాజకీయాలే ముఖ్యం
- కాంగ్రెస్ గుండాలు బరితెగించి దాడులు చేస్తుర్రు
- శాంతిభద్రతల విషయంలో కేంద్రం జోక్యం చేసుకోవాలి
- రాష్ట్రంలో 23 శాతం క్రైం రేట్ పెరిగింది
- రైతులను కాంగ్రెస్ నట్టేట ముంచింది
- మాజీ మంత్రి హరీశ్ రావు
- సిద్ధిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం






**సిద్దిపేట, జనవరి 12 :** రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతింటున్నాయని, కేంద్రం జోక్యం చేసుకుని రాష్ట్రపతి పాలన విధించాలని మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్ రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల్ని కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని అన్నారు. రేవంత్ రెడ్డి నుంచి రాహుల్ వరకు కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీ నిలబెట్టుకోలేదని అన్నారు. బహిరంగ చర్చకు తాను సిద్ధమని, ఎకరానికి రూ.9 వేలను ఇస్తామని ఏటా రైతులను ముంచుతున్నదన్నారు. ఉపాధి లో 90 లక్షల మందికి ఎగ్గొట్టే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నదన్నారు. గుండాలతో కొట్టించుడో, చిల్లరగాళ్లతో తిట్టించుడు మానండని హితవు పలికారు. అసెంబ్లీ లో చెప్పిన మాటలు కూడా తప్పుతున్నారని, పది పంటలకు బీమా అని చెప్పి ఒక్క పంటకే ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టిన తిట్టు తిట్టకుండా రైతులు తిడుతున్నారని అన్నారు. ప్రజల దృష్టి మళ్లించేందుకు రేవంత్ రెడ్డి హింసా రాజకీయాలు చేస్తున్నారని, ప్రజలు తమను ప్రశ్నించకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. సంక్షేమంలో విఫలమైన రేవంత్ రెడ్డి హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాదాద్రిలో దాడులు చేస్తున్న వారిని పోలీసులే ప్రోత్సహిస్తున్నట్లు కనిపిస్తుందని, హోం మంత్రి, ముఖ్యమంత్రి గా ఉంది ఆయనే అని, హింసాత్మక సంఘటనలను ప్రోత్సహిస్తే పెట్టుబడులు వస్తాయా అని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి, అల్లు అర్జున్ ఇళ్ళమీద దాడులు, బీఆర్ఎస్, బీజేపీ కార్యాలయాలపైనా కాంగ్రెస్ గుండాలు దాడులు చేశారని అన్నారు. ముఖ్యమంత్రి మౌనం ఈ దాడులను ప్రోత్సహిస్తున్నట్లుగా ఉందన్నారు. కాంగ్రెస్ గుండాలు బరితెగించి దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రం కంటే రాజకీయ ప్రయోజనాలే రేవంత్ రెడ్డికి ముఖ్యమయ్యాయని ఆరోపించారు. రాష్ట్రాన్ని రావనకష్టంగా మారుస్తున్నారని, బీఆర్ఎస్ ఓపికను బలహీనంగా తీసుకోవద్దని, ప్రశ్నిస్తే దాడులు చేయడం మంచిది కాదని హితవు పలికారు. రాష్ట్రంలో మతకలహాలు పెరిగాయని, 23 శాతం క్రైం రెట్ పెరిగిందన్నారు.

## యువతకు స్ఫూర్తి ప్రదాత
# స్వామి వివేకానంద



- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్
- దుబ్బాకలో బీజేపీ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు

**సిద్దిపేట, జనవరి 12 :**

భారతదేశ యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ అన్నారు. తన బోధనల ద్వారా భారతదేశ యువతను చైతన్య వంతం చేస్తూ దేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. దుబ్బాకలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు గొల్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతజాతి గొప్పదనాన్ని, సంస్కృతిని ప్రపంచ దేశాలకు తెలిపిన మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. ప్రపంచ దేశాలు భారత్ ను చిన్న చూపు చూస్తున్న సమయంలో భారతదేశం గొప్పదనాన్ని సంస్కృతి, సాంప్రదాయాలని ప్రపంచ దేశాల ముందు చాటి చెప్పి, చికాగోలో జరిగిన ప్రపంచ సర్వమత సమ్మేళనంలో స్వామి వివేకానంద చేసిన ప్రసంగం ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించిందని గుర్తు చేశారు. దేశం సంస్కృతి సాంప్రదాయాలు, పద్ధతులను ఎలుగెత్తి చాటిన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా దేశ ప్రజలు స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్సెన్ చారీ, సుభాశ్ రెడ్డి, సుంకోజు ప్రవీణ్, గాజుల భాస్కర్, రమేశ్ రెడ్డి, పుట్ట వంశీ, బావాజీ రాజేశ్, కారంకంటి రాజు, సంపంగి అశోక్, బెజ్జంకి రాజు, కారంపూరి బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శం..
# వివేకానంద



- వివేకానంద ఆశయాలను కొనసాగించాలి
- మాజీ మంత్రి హరీశ్ రావు
- సిద్దిపేటలో వివేకానంద విగ్రహానికి పూలమాల, నివాళి

**సిద్దిపేట, జనవరి 12** స్వామి వివేకానంద జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమని, యువత ఆయన్ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం వివేకానంద విగ్రహానికి ఎమ్మెల్యే హరీశ్ రావు పూలమాల వేసి నివాళులర్పించారు. జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద హిందూ మత ఔన్నత్యాన్ని, భారత దేశ సాంస్కృతిక చారిత్రక వారసత్వం, వైభవాన్ని ప్రపంచ సర్వమత మహాసభలో చాటి చెప్పారని గుర్తు చేశారు. తన ప్రసంగాలతో భారత జాతిని మేల్కొల్పారని, దేశ యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపడంతో పాటు వారికి కర్తవ్యాన్ని బోధించారన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు.

## జర్నలిస్టుల ఉచిత గుండె వైద్య శిబిరానికి
# విశేష స్పందన

### ధన్యవాదాలు తెలియజేసిన టియుడబ్ల్యూజే నేతలు










**కూకట్ పల్లి :** సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వివేకానందనగర్ కాలనీలోని బండారు ఆసుపత్రి యాజమాన్యం జర్నలిస్టుల కోసం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత గుండె వైద్య శిబిరానికి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివేకానందనగర్ కాలనీ అధ్యక్షులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ నిత్యం ఎంతో మానసిక ఒత్తిడికి లోనయ్యే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల సద్ద వహించాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల పాత్ర సమాజానికి అత్యంత అవసరం అన్నారు. అనంతరం ఆసుపత్రి నిర్వాహకులు, డాక్టర్ సుశృత్ కుమార్ మాట్లాడుతూ నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పరితపించే జర్నలిస్టుల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఈకో, టుడిఇకో, ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలతో పాటు గుండె సంబంధిత అన్ని పరీక్షలను నిర్వహించామన్నారు. ఈ గుండె వైద్య శిబిరంలో 60 మంది జర్నలిస్టులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారన్నారు. నిత్యం మానసిక ఒత్తిడికి లోనయ్యే జర్నలిస్టులు ఎక్కువ శాతం బిపి, షుగర్ తో బాధపడుతున్నట్లు గుర్తించామన్నారు. తప్పునిసరిగా సంవత్సరానికి ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. జర్నలిస్టులకు ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చినా వైద్య సహాయం చేయడానికి తమ సిద్దంగా ఉన్నామని తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ నేటి యాంత్రిక యుగంలో జర్నలిస్టులు తప్పని సరిగా తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రి నిర్వాహకులకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ తరపున, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జర్నలిస్టు నాయకులు మామిడాల రవీందర్ రెడ్డి, పరమేష్, దయాసాగర్, నిమ్మల శ్రీనివాస్, రాహుల్, నాగరాజు యాదవ్, మాణిక్యరెడ్డి, శేషారెడ్డి, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కరీం, లక్ష్మణ్, హరి, భాస్కర్, చంద్ర, బంటు ప్రవీణ్, అంజిబాబు, నగేష్, కిషోర్, నరసింహ, స్థానిక జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు

# గగ్గోలు పెడితే..అబద్ధాలు నిజాలు కావు !

తప్పు చేయలేదు..కానీ వేలకోట్ల ఆస్తులు మాత్రం సమకూరాయి. భూములన్నీ హాంఫట్ అయ్యాయి. ధరణి పేరుతో పేదలను జలగల్లా పీల్చారు. పథకాల పేరుతో డబ్బులు పందేరం చేశారు. సిరిసిల్లలో 2500 ఎకరాల ప్రభుత్వ భూమి అనుయాయులకు అప్పనంగా కట్టబెట్టారు. ఇదంతా యువరాజా వారు కెటిఆర్ అవినీతిపై పుంఖానుపుంఖాలుగా వస్తున్న ఆరోపణలు. చెల్లెలు కవితమ్మ కూడా అవినీతి చేయలేదు. కానీ లిక్కర్ స్కామ్‌లో ఇరుక్కుని జెయిల్‌కు వెళ్లి బెయిల్‌పై వచ్చారు. చూస్తుండగానే కాళ్లకుచెప్పులు లేని వారు కోట్లకు పడగలెత్తారు. తెలంగాణలో వీరి కుటుంబం కోట్లకు పడగలెత్తింది. దీనికి సమాధానం లేదు. ఇప్పుడుఫార్ములా-ఇ రేస్ కేసు మలుపుల మీద మలుపులు తిరుగుతూ పవర్‌ఫుల్ యాక్షన్ మూవీని తలపిస్తోంది. మాజీ మంత్రి కేటీఆర్‌పై ఫార్ములా-ఈ రేస్ కేసు రచ్చ రేపుతోంది. ఫార్ములా-ఈ రేస్ కేసులో పైసావంతు కూడా అవినీతి జరగేలదని కెటిఆర్ వాదిస్తున్నారు. 55 కోట్లు మాత్రం ఇచ్చేశానంటున్నాడు. ఓ మంత్రిగా, ఎవరి అనుమతి లేకుండా ఇంత పెద్దమొత్తంలో డబ్బులు ఎందుకు దాటవేశారన్నదానికి సమాధానం చెప్పడం లేదు. అవినీతి జరరగలేదు. ఏం చేసుకుంటారో చేసుకోండని, వెయ్యి కేసులు పెట్టినా భయపడేది లేదన్న వాదనతో కెటిఆర్ అబద్దాన్ని నిజం చేయాలని చూస్తున్నారు. ఇక్కడ అనుమతులు లేకుండా మంత్రిగా ఇంత డబ్బును విదేశాలకు ఎలా తరలించారన్న దానిపైనే కేసు పెట్టారు. కానీ దీనికి కెటిఆర్ ఇప్పటికీ సూటిగా సమాధానం చెప్పడం లేదు. సుప్రీంకోర్టు దాకా వెళ్లి క్వాష్ పిటిషన్లు మాత్రం వేస్తున్నారు. అబద్దాలు ఆడేవారికి అరుపులు ఎక్కువ అన్నట్లుగా ఉచ్చనీచాలు మరచి ఇష్టం వచ్చినట్లుగా విమర్శలు చేస్తున్నారు. కాళేశ్వరం అవినీతి అబద్దమా..ధరణి అక్రమాలు అబద్దమా...సిరిసిల్ల భూముల పందేరం అబద్దమా...ఫార్ములా కేసులో 55 కోట్లు దాటించింది అబద్దమా.. అన్నది మాత్రం చెప్పడం లేదు. నోరుంది కదాని, రాయడానికి, వినడానికి కొందరు ఉన్నారు కదాని పదేళ్ల అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు నానాయాగీ చేస్తున్నారు. ఎసిబి విచారణను తప్పుపడుతున్నారు.ఇక్కడ గమనించాల్సిందేమంటే..అరెస్టును నిలుపుదల చేయాలన్న కేటీఆర్ అప్పీల్ కూడా తిరస్కరణకు గురైంది. ఈ క్రమంలో కేటీఆర్‌కు మరోసారి ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న విచారణకు రావాలని ఈడీ అధికారులు నోటీసుల్లో తెలిపారు. నాపై అక్రమ కేసు పెట్టారని, ఇది రాజకీయ ప్రేరేపిత లొట్టపీసు కేసు అని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ కేసులో అసలు పసలేదని భావిస్తే...హైకోర్టు క్వాష్ పిటిషన్ ఎందుకు కొట్టేసినట్లు..కెటిఆర్ సమాధానం చెప్పాలి. ఎసిబి విచారణ చేయవచ్చని కూడా చెప్పింది. అవినీతిపరులకు అంతా అవినీతే కనిపిస్తుందని ఆరోపించి నంత మాత్రాన కెటిఆర్ అవినీతి వ్యవహారం నుంచి తప్పించుకోలేరని గుర్తించాలి. అధికారం అడ్డుపెట్టుకుని అక్రమకేసు పెట్టారని ఆరోపిస్తున్న కెటిఆర్...అదే అధికారం అడ్డం పెట్టుకుని పదేళ్ల పాటు విచ్చలవిడిగా చేసిన అక్రమాలపై ఎందుకు సమాధానం చెప్పడం లేదు.నేనెలాంటి తప్పు చేయలేదని, నాకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉంది... సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తా... జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో చర్చకు సిద్ధం...ఏసీబీ, ఈడీ విచారణకు కూడా హాజరవుతా ..అంటున్న కెటిఆర్ పదేపదే కోర్టు మెట్లు ఎక్కాలని ఎందుకు చూస్తున్నారో చెప్పాలి. ప్రపంచంలో హైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు తేవాలని ఫార్ములా ఈ-కార్ రేస్‌ను నిర్వహించామని, దాని నిర్వహణకు సంబంధించిన విధానపరమైన నిర్ణయాలకు మంత్రి హోదాలో సంతకాలు చేశానని ఏసీబీ అధికారుల ప్రశ్నలకు కేటీఆర్ సమాధానమిచ్చినట్టు సమాచారం. అయితే ఆర్థిక అనుమతులు లేకుండా ఎందుకు డబ్బును దాటించారన్న దానికి సూటిగా సమాధానం చెప్పడం లేదు. డొంకతిరుగుడు మాటలు మానేసి డబ్బులు ఎందుకు దాటించారో చెప్పాలి. కానీ దీనికి సమాధానం లేదు. ఈ ఫార్ములా ఆగిపోవడంతో హైదరాబాద్ బ్రాండ్ దెబ్బతిన్నదని గగ్గోలు పెడితే చెవిలో ఎవరూ పూలు పెట్టుకోలేదని గుర్తించాలి. ముఖ్యంగా క్యాబినెట్ ఆమోదం లేకుండా డబ్బులు ఎలా బదిలీ చేశారనే అంశం గురించి ప్రశ్నిస్తుంటే..ఇంతవరకు కెటిఆర్ లేదా ఆయన అనుచర గణం సమాధానం ఇవ్వండ లేదు. ఈ ఒక్క కేసే కాదు వంద కేసులు పెట్టినా పోరాటం ఆపబోమని, ప్రతినిత్యం ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూనే ఉంటామని అహంకార పూరిత ప్రకటనలు చేసినంత మాత్రాన అవినీతి కేసులు ఆగిపోవు.

# వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏసిటిఓలకు వెంటనే గజిటెడ్ హోదా ఇవ్వండి..

- **మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం పక్షాన సీఎం రేవంత్ రెడ్డి సి ఎస్ శాంతా కుమారిలకు విజ్ఞప్తి...**



**కరీంనగర్ జిల్లా, జనవరి 12:** ఆదివారం రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తేదీ 23-2-2017 రోజు అప్పటి వాణిజ్య పనుల శాఖ కమిషనర్ ఏ అనిల్ కుమార్ మరియ రాష్ట్ర రెవిన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ అజయ్ మిశ్రాకు తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం పక్షాన ఈ శాఖలో పనిచేస్తున్న ఏ సిటీ ఓ లకు గజిటెడ్ హోదా వెంటనే కల్పించండి అని సంఘం పక్షాన లేఖలు ఇవ్వగా దాదాపు 8 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న ఏసీటీ ఓ లకు గజిటెడ్ హోదా కల్పించకపోవడం చాలా బాధాకరమైన విషయం అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు, తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన మొదటి పి ఆర్ సి కమిషన్ రికమండేషన్ చేయటం జరిగింది, మళ్లీ రెండో పి ఆర్ సి కమిషన్ గతంలోనే రికమండేషన్ చేయటం జరిగింది, కనుక దీనిని వెంటనే అమలు చేయండి అని లేఖ రాయడం జరిగింది, జే ఏ డి సర్వీసెస్ రికమండేషన్ చేయటం జరిగింది, ఆర్థిక శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఖజానాపై ఎటువంటి భారం పడదు అని వారు కూడా ఏ సి టి ఓ లకు గజిటెడ్ హోదా ఇవ్వండి అని తెలియజేశారు, మళ్లీ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీ కూడా ఒక లేఖలో గ్రూప్2లో ఎక్కువ మార్కులు వచ్చిన వారిని వాణిజ్య పనుల శాఖలో ఏ సిటీ ఓ గా భర్తీ చేయడం జరుగుతుంది, తక్కువ మార్కులు వచ్చినవారు కోపరేటివ్ రిజిస్టర్ సబ్ రిజిస్టర్ ఎస్ టి ఓ డిప్యూటీ తాసిల్దార్ మున్సిపల్ కమిషనర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఇలాంటి వారిని ఆ శాఖలలో భర్తీ చేయటం జరిగింది, ఇప్పుడు ఒక వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏసీటీ ఓ లకు గజిటెడ్ హోదా రాక ఈ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఏసీటీ ఓలు నాన్ గజిటెడ్ గా ఉన్నారు మిగిలిన శాఖలలో గ్రూప్ టు ద్వారా నియామకమైన డిప్యూటీ తాసిల్దార్ ఎస్ టి ఓ కోపరేటివ్ రిజిస్టర్ సబ్ రిజిస్టార్ మున్సిపల్ కమిషనర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వీరు అందరూ గజిటెడ్ హోదాలో ఆ శాఖలో కొనసాగుతున్నారు గ్రూప్ టు ద్వారా నియామకమైన ఏ సి టి ఓ తప్ప మిగతా గ్రూప్ టు ద్వారా నియామకమైన అధికారులు గజిటెడ్ గా కొనసాగుతున్నారు ఇంత అన్యాయమా సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నుండి విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏ సి టి ఓ లకు గెజిటెడ్ హోదా జీవో నెంబర్ 212 ద్వారా ఏ సి టి ఓ గెజిటెడ్ హోదా పొంది దాదాపు నాలుగు సంవత్సరాలు గడుస్తుంది, అదే తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏసిటిఓ లకు గెజిటెడ్ హోదా ఇప్పటివరకు దక్కలేదు 8 సంవత్సరాల నుండి సుదీర్ఘమైన ప్రశాంత వాతావరణంలో పోరాటం చేస్తున్న సంఘం తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం పక్షాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు ఉద్యోగ సోదరులు అందరూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మంత్రుల వద్ద పార్లమెంట్ సభ్యులు శాసనసభ్యులు ఎమ్మెల్సీ ల వద్ద వెళ్లి మాకు ఇంత అన్యాయం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుంది కనుక మాకు న్యాయం చేయండి అని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం పక్షాన వారికి లేఖలు ఇవ్వగా వారు వారి ఎమ్మెల్యేల లేఖలపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖలు ఇవ్వడం జరిగింది, సీఎం రేవంత్ రెడ్డి కార్యాలయం నుండి చీఫ్ సెక్రటరీ శాంత కుమారి కార్యాలయానికి లేఖ వెళ్లింది అక్కడినుండి మళ్లీ తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ మరియు వాణిజ్య పనుల శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ రజ్వి వద్ద నుండి ఫైల్ ఫుట్ అప్ ఐ ఆర్థిక శాఖ అక్కడి నుండి జెడి సర్వీసెస్ అక్కడి నుండి మళ్లీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ శాంత కుమారి కార్యాలయంలో ఏ సి టి ఓ లకు సంబంధించిన ఫైలు ఇప్పటివరకు పెండింగ్లో ఉంది ఈ ఒక్క ఫైల్ ను కదలి రావాలంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని ఇన్ని సంవత్సరాల నుండి ఓపికతో ఉన్న వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏ సిటీ ఓలకు గెజిటెడ్ హోదా దక్కాలంటే ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది అని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ సీఎం రేవంత్ రెడ్డి సిఎస్ శాంత కుమారిలకు విజ్ఞప్తి చేశారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రెండుసార్లు శాసనసభ సమావేశాలలో మజిలీస్ పార్టీ శాసనసభ పక్ష నాయకులు అక్బరుద్దీన్ ఓవైసీ ప్రశ్నించడం జరిగింది, అప్పటి ప్రభుత్వం కూడా ఏ సి టి ఓ లో న్యాయం దక్కలేదు తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరం క్రితం ఏర్పాటైన మన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మొదటి శాసనసభ లో కూడా మజిలీస్ పార్టీ శాసన పక్ష నాయకుడు అక్బరుద్దీన్ ఓవైసీ ప్రశ్నించడం జరిగింది, ఇప్పటివరకు వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏ సి టి ఓ లకు న్యాయం జరగలేదు అయినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీ శాసన సభ్యుల వద్దకు వెళ్లి వారికి మా వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏసీటీ ఓ లకు న్యాయం జరగడానికి మీ వంతు కృషి చేయాలని వారిని అడగడంతోనే మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండ సురేఖ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంఐఎం పార్టీ అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ తోపాటు శాసనసభ్యులు ఎమ్మెల్సీలు బిజెపి పార్టీ శాసన పక్ష నాయకులు అల్లాటి మహేశ్వర్ రెడ్డి, సిపిఐ శాసన పక్ష నాయకుడు కొనమని సాంబశివరావు, బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు జి వెంకట్ స్వామి, జి వినోద్, ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి తో పాటు ఎంతోమంది శాసనసభ్యులు లేఖలు ఇచ్చినప్పటికి కూడా ఈ సమస్య ఇప్పటివరకు పరిష్కారం కాకపోవటం చాలా బాధాకరమైన విషయమని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏసీటీఓలకు వెంటనే గజిటెడ్ హోదా ఇవ్వాలని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంత కుమారిలకు విలేకరుల సమావేశంలో విజ్ఞప్తి చేశారు.

# అవగాహన రాహిత్యమే విమర్శలకు కారణం..

- **నన్ను,పార్టీని విమర్శించే స్థాయి వారిది కాదు..**
- **పునరావృతమైతే సహించేది లేదు..**
- **సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి..**



**బయ్యారం,జనవరి 12 :** మండలంలో గత కొన్ని రోజులుగా పార్టీ పేరు చెప్పుకొని, నేతలం అని చెప్పుకుంటూ పార్టీ పరువును తీయడమే కాకుండా సంబంధం లేని విషయంలో నన్ను విమర్శించడం అవగాహన రాహిత్యమేనని బయ్యారం సొసైటీ చైర్మన్ మూలా మధుకర్ రెడ్డి అన్నారు. మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై విలేకరుల సమావేశంలో పి సి డబ్ల్యూ రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు బదులుగా మండలంలోని బాలాజీ పేట అంశంపై మూల మధుకర్ రెడ్డి స్పందిస్తూ బాలాజీ పేటలో డ్వాక్రాకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై కాంగ్రెస్ పార్టీని లాగ వద్దనీ,గ్రామంలో డ్వాక్రా, స్త్రీ నిధి ఆర్థిక లావాదేవీలపై కాంగ్రెస్ పార్టీపై , నాపై విమర్శలు చేయడం విడ్డూరమని, తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవించక తప్పదని గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే వారు అక్కడే పరిష్కరించు కోవాలని, దానిని పార్టీకి అనువదించ వద్దని సూచించారు. విమర్శలకు ఓ హద్దు ఉంటుందని నేను మండల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా మంత్రులు, ఎమ్మెల్యేల సహకారం తీసుకొని ఎంత వీలైతే అంత మండలానికి నిధులు కానీ, అభివృద్ధి కార్యక్రమాలు కానీ తీసుకొస్తున్నానని తెలిపారు. అవకాశ వాదంతో పార్టీలు మారినంత మాత్రాన సరిపోదని ఆ వ్యక్తులు ఆ గ్రామానికి ఎంత వరకు ఆ గ్రామ అభివృద్ధికి ఏమి చేశారన్నదే ముఖ్యమని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తుందని, అధికారులు చేయవలసిన చర్యలు ఆ ప్రాంత సమస్యలపై చేస్తున్నారని, తప్పులు పొరపాట్లు చేస్తే సరిదిద్దు కోవచ్చుని, కానీ ఇదే అదునని చూసి ఎదుటి వారి మీద బురద చలితే సహించరని అన్నారు. వీలైనంత వరకు మండలంలోని ఆయా గ్రామాలలో సమస్యలు వస్తే అక్కడే సమస్యలకు పరిష్కారం చూపగలిగే శక్తి, వ్యక్తిత్వం ఉండాలని అది వదిలి పెట్టి ఆ సమస్యలపై సంబంధం లేని నాపై విమర్శలు చేసే స్థాయి వారికి లేదని, ఇదే పునరావృతం అయితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఏదో ఒక సాకును అడ్డం పెట్టుకొని సమస్యను సృష్టించే వారిని పార్టీ ఉపేక్షించదని, క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకనైనా వారి విధానాలు మారకపోతే ప్రజలలో వ్యతిరేకత తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి,వేల్పుల శ్రీనివాస్, భూక్య ప్రవీణ్ నాయక్, వెంకటపతి,సురేష్ తదితరులు ఉన్నారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 12 జనవరి:** తిమ్మాపూర్: క్రీడలతో శారీక దారుఢ్యం, పోటీతత?్వం, స్నేహభావం పె పెంపొందుతాయని తిమ్మాపూర్ సర్కిల్ ఎస్సైలు తాండ్ర వివేక్, నరేశ్, రాజేశ్ లు అన్నారు. మహాత్మా నగర్ పంచాయతీ పరిధిలోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో పోలీస్ అండ్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆదివారం నిర్వహించారు. శ్రీ చైతన్యకళాశాల డైరెక్టర్ నరేందర్‌రెడ్డి ప్రెస్ టీం కెప్టెన్ బత్తుల రాకేష్, పోలీసు టీం కెప్టెన్ నరేశ్‌ను ఆహ్వానించి టాస్ వేశారు.. రెండు మ్యాచ్‌లలో టాస్ గెలిచిన ప్రెస్ టీం మొదటగా బ్యాటింగ్ చేసి రెండు మ్యాచ్ ల్లో పోలీసు టీంపై విజయం సాధించింది. ఈ సందర్భంగా తిమ్మాపూర్ సర్కిల్ ఎస్సైలు వివేక్, నరేష్,రాజేష్ మాట్లాడుతూ క్రీడాలు మానసిక ఉల్లాసానికి శరీర దృఢత్వానికి దోహదపడతాయని, క్రీడా నైపుణ్యంపై అవగాహన కల్పించడం కోసమే పోలీస్ టీం, ప్రెస్ టీంలు క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించామని తెలిపారు. ఇరుజట్లు అద్భుత ప్రదర్శన కనబర్చాయని తెలిపారు.

# స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 12 జనవరి :** గన్నేరువరం మండల కేంద్రంలో స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవ ఉత్సవాలను పురస్కరించుకొని స్వామి వివేకానంద విగ్రహానికి బీజేపీ మండల అధ్యక్షులు తిప్పర్తి నీకేష్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతతోనే సాధ్యమని ఏ దేశంలో అయినా యువతే ఆ దేశానికి ప్రతిభ అని ప్రపంచ దేశాలకు సాటి చెప్పినా గొప్ప మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. ఈకార్యక్రమంలో ఏలేటి చంద్రారెడ్డి, అటికం రామచంద్రం, కూన మహేష్, పుల్లెల రాములు, కొలుపుల వేణు, కాంతల రాజిరెడ్డి, పంబాల రాజశేఖర్, కుర్ర హరీష్, సురేందర్ రెడ్డి, బోయిని అభిషేక్, కూన ప్రశాంత్, కొంకటి సాయి గణేష్, బోయిని హరీష్, ప్రశాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.




# ఐ.న్యూస్ క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సత్యనారాయణ రావు



**చిట్యాల, జనవరి 12** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఐ.న్యూస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ...ఐ న్యూస్‌కు ఒక చరిత్ర ఉందని వాస్తవాలను బయటికి తీయడం ప్రజా సమస్యలను బయటికి తీసి సమాజానికి తెలియజేసే ఐ న్యూస్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ..ఇంకా ఐ న్యూస్ ప్రజా సమస్యలు వేలికితీస్తూ అవినీతి అక్రమాలను బయటికి తీసి ప్రజల పక్షాన ఐ న్యూస్ నిలిచి అభివృద్ధి చెందాలని అన్నారు.అలాగే ఐ న్యూస్ ప్రేక్షకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

# అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ గోధ రంగనాథుల తిరుకళ్యాణ మహోత్సవం







**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 12జనవరి :** తిమ్మాపూర్: శ్రీ తాపాల లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవాలయం మహాత్మా నగర్ లో గత నెల 16 వ తేది నుండి ప్రారంభమైన ధనుర్మాస వ్రత మహోత్స వాలలో భాగంగా ఆదివారం 28 వ రోజున ప్రభాత సమయంలో తిరుప్పావై పాశురాల ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఉదయం 11:30 నుండి మంచి ముత్యాల తలంబ్రాల తో శ్రీ గోధారంగనాథుల తిరు కళ్యాణ మహోత్సవాన్ని శ్రీ తాపాల లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీ తిరునగరి వెంకటాద్రి స్వామి వారి ఆధ్వర్యంలో అర్చకులు వెంకట రమణ, హర్ష వర్ధన్, సాయి అభిలాష్ లచె నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మొదట విష్వక్సేన ఆరాధన,స్వస్తి పుణ్యాహావాచనం, రక్షాబంధనం, ఋత్విగ్వరణం, కన్యాదానం,మాంగల్య ధారణ మంచి ముత్యాల తలంబ్రాల కార్యక్రమం నిత్య సుదర్శన నరసింహ మూల మంత్ర హోమము, పూర్ణాహుతి, తీర్థ ప్రసాద గోష్టి తదనంతరం సామూహిక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,ఈ కళ్యాణ మహోత్సవం లో 48 జంటలు కన్యాదాత లుగా పాల్గొన్నారు, దేవాలయ కమిటీ వారు భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేశారు, దేవాలయ అధ్యక్షులు ఇనుకొండ్ నాగేశ్వర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి ఎల్లారెడ్డి, కోశాది కారి పెండ్యాల కొండలరెడ్డి,మాజి సర్పంచ్ శ్రీమతి జక్కని స్వరూప రవీందర్,మాజి జడ్పీటీసీ ఉల్లెంగల పద్మ ఏకానందం మాజి వైస్ ఎం పిపి పొన్నాల భూలక్ష్మీ సంపత్, మాజి ఉపసర్పచ్ మదుపు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు మదుపు అనంతరెడ్డి గుంటుకు కనకయ్య, సింగిరె డ్డి ఎల్లారెడ్డి,గూడ కమలాకర్,ఎర్రం సాగర్, తక్కిటి లింగారెడ్డి, పెండ్యాల సదాశివ రెడ్డి,రామకృష్ణ రెడ్డి, ఎంద్ర బాలరాజు,పాశం మురళీ కనకరాజు,మయూరి శ్రీనివాస్ కరీంనగర్ తిమ్మాపూర్, మండలములకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# స్వామి వివేకానంద 152వ జయంతి వేడుకలు...

**పెద్దపల్లి, 12జనవరి :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కూనారం రోడ్డు లో స్వామి వివేకానంద 152 వ జయంతి వేడుకలు జేఎస్టీయూహెచ్,జేఏసీ స్టేట్ కన్వీనర్ ఆకుల స్వామి, కోమటి పల్లి రాజేందర్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ యువత మేల్కొండి మీ లక్ష్యాన్ని సాధించేవరకు ఆగకండి ,మీరు జీవించి ఉన్నంతకాలం నేర్చుకుంటూనే ఉండండి ,అనుభవమే ప్రపంచంలో మీకు ఉత్తమ గురువు, అని స్వామి వివేకానంద వ్యాఖ్యలను గుర్తు చేశారు.ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పాఖల్‌కు గోదావరి జలాలు రావడం బిఆర్ఎస్ పార్టీ కృషే







● నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట, జనవరి 12 :** పాఖల్‌ని సందర్భంగా మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పాకాల ఆయకట్టు రైతులతో పాటు, నర్సంపేట నియోజకవర్గం ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.పాకాల ఆయకట్టు రైతుల యొక్క క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రెండో పంటకు గ్యారెంటీగా సకాలంలో గోదావరి జలాలు అందించే మహా సంకల్పంలో భాగంగా. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలో హరీష్ రావు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న సందర్భంగా పాకాల,రంగయ్య చెరువు ప్రాజెక్టులకు గోదావరి జలాల తరలింపు ప్రక్రియను ప్రారంభించి,పూర్తి కూడా చేసి నీటి విడుదల చేసి వంద శాతం ఒక ఎకరం పంట కూడా ఎండకుండా నీరు అందించిన ఘనత గత బిఆర్ఎస్ పార్టీది, ఖానాపురం మండలం ప్రజా ప్రతినిధులకే ఘనత దక్కింది అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ప్రాంత రైతులు,ప్రజలు నా వైపు చూడలేదు బాధాకరమైన విషయమే, అయినప్పటికీ కూడా ఆనాటి సంకల్పం ఈనాటి రైతులకు రెండో పంటకు ఉపయోగపడడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.రైతు భరోసా 15 వేలు ఇస్తామని 12 వెలకే పరిమితం చేసి రైతులను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ.నేడు బోనస్ ఒక బోగస్ అయింది అని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులను ఊళ్లోకి వస్తే ప్రజలు నిలదీస్తారు అనే భయంతోనే రైతు భరోసా అని డ్రామా. ఎన్నికలు అయిపోయాక అవన్నీ ఏమీ ఉండవు.పాకాల ఆయకట్టు రైతులు యొక్క క్షేమాన్ని కోరుతూ రెండో పంటకు ఉపయోగపడే విధంగా పాకాల చెరువుకు 3 టీఎంసీల నీళ్లు,రంగయ్య చెరువు ప్రాజెక్టుకు 2 టీఎంసీల నీళ్లు అధికారికంగా కేటాయించబడినది. మొత్తం కలిపి 5 టీఎంసీల నీళ్లతో 60 వేల ఎకరాల పంట పండించే అవకాశం ఉన్నది అన్నారు.అధికార పార్టీ నాయకులు ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించండి,పాకాల నాయకట్టు పండే పంటకే , పండుతున్న పొలాలకే నీళ్లు ఇవ్వడమే కాకుండా ఖానాపురం ,నర్సంపేట, నల్లబెల్లి,దుగ్గొండి, చెన్నారావుపేట మండలంలో ఈ రెండు ప్రాజెక్టుల కింద ఎత్తైన ప్రాంతాలకు కూడా నీళ్ల అందించే సర్వే పూర్తయింది,రూట్ మ్యాప్ కూడా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ దగ్గర పెండింగ్ లో ఉంది అన్నారు.ఆనాడు పాకాల వాగు మీద 3 చోట్ల బ్రిడ్జిలు మంజూరు తీసుకొస్తే, టెండర్లు అయినటువంటి బ్రిడ్జిల టెండర్లను రద్దు చేయించిన ఘనత కాంగ్రెస్ పార్టీది. టెండర్లు రద్దు కాకుంటే ఇప్పటివరకు బ్రిడ్జిలు కట్టడం పూర్తయిపోయేది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ టెండర్లు రద్దు చేయించడం ద్వారా అటు ఖానాపురం, చెన్నారావుపేట సంబంధించిన రైతులు పంట తీసుకురావాలన్న, కొనుగోలు కేంద్రాలకు వెళ్లాలన్న, యూరియా బస్తాలు మోసుకొని వెళ్లాలన్న, ట్రాక్టర్లు వెళ్లాలన్న, మహిళలకు, రైతులకు నడిచి వెళ్లాలన్న చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి అన్నారు. ఇవన్నీ సమస్యలు దృష్టిలో ఉంచుకొని ఆనాడు ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ దగ్గర ప్రత్యేక జీవో ద్వారా 3 బ్రిడ్జిలు మంజూరు చేయించడం జరిగింది.ఇప్పటి 14 నాలుగు నెలలు అవుతుంది కాంగ్రెస్ పార్టీ వచ్చి ఎందుకు పైసా పని కూడా జరగట్లేదు అని అన్నారు. అభివృద్ధి ఫలితాలు అందరివి, కాంగ్రెస్ రైతులు కూడా ఉంటారు వాళ్ల ఇబ్బంది నైనా గమనించి పనులు ప్రారంభించండి .మార్పులో భాగంగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ.మార్పు అంటే నియోజకవర్గానికి వచ్చిన నిధులన్నీ వెనుకకు వెళ్లడమేనా,మార్పు అంటే టెండర్ లైన పనులన్నీ రద్దు చేయడమా,మార్పు అంటే గతంలో ప్రారంభించిన ప్రారంభించిన పనులన్నీ రద్దు చేయించి మీ సొంత కాంట్రాక్టర్లకు మీ ఏజెన్సీలకు పనులు దక్కించుకోవడం అని అన్నారు.ఆనాడు నేను తెచ్చిన జీవోలు ఆన్నీ దొంగ జీవోలు అని కాంగ్రెస్ పార్టీ మూరు?లు సోషల్ మీడియాలో , ప్రెస్ మీట్ లో దుష్ప్రచారం చేసినారు.మరి ఈరోజు ఆ జీవోల పేరు మీదనే మీ సొంత ఏజెన్సీ అయినా శ్రీమాత కన్స్ట్రక్షన్ పేరుమీద వందల కోట్ల రూపాయల కాంట్రాక్టను దక్కించుకుంటున్నారు.మేము తెచ్చిన జీవోలు అని దొంగ జీవోలు అయినప్పుడు మరి మీ ఏజెన్సీకి ఎలా వర్తిస్తుంది. దుష్ప్రచారం అనేది ఏదో ఒక చోట నిర్ధారించబడుతుంది అన్నారు.మేము తెచ్చిన నిధులతో కాంట్రాక్ట్ పనులన్నీ మీ సొంత ఏజెన్సీ మీద చేసుకుంటుంటే జీవోలు ఎలా చెల్లుబాటు అవుతున్నాయో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.తాగునీటి రంగం విషయంలో డిబిఎం 38 ద్వారా 72 చెరువులను గుర్తించి ప్రత్యేక ఓటీల ద్వారా చెరువులను నీళ్లతో సమృద్ధిగా నింపడం జరిగింది. వాటి మీద కూడా దృష్టి సారించండి అని అన్నారు.పాకాల వాగు మీద 3 బ్రిడ్జిల పనులను త్వరలో ప్రారంభించి ఈ సీజన్లో పనులు పూర్తి చేయాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. తద్వారా భూములకు రేట్లు పెరిగా అవకాశం ఉంది, ప్రజలకు సౌకర్యంగా ఉంటది, చెన్నారావుపేట , ఖానాపురం మండలాలకు కనెక్టివిటీ పెరుగుతది అని అన్నారు.ఈ విధంగా ఆలోచించి ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఒడిసిఎంస్ చైర్మన్,మండల పార్టీ అధ్యక్షులు వెంకట నర్సయ్య మాజీ ఎంపీపీ ప్రకాష్ రావు మాజీ జెడ్పిటిసిస్వప్న శ్రీనివాస్ గౌడ్ పట్టణ పార్టీ అధ్యక్షులు,పట్టణ నాయకులు,మాజీ వైస్ ఎంపీపీ ఉమారాణి ఉపేందర్ రెడ్డి,,మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు,మరియు మండల, గ్రామ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# వివేకానందుడి ఆశయ సాధనకు కృషి చేయాలి

- అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 12 జనవరి :** వివేకానందుడి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు) అన్నారు. ఆదివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో వివేకానందుడి జయంతి పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం నిర్వహించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్, ఇన్చార్జి డీఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు మహేశ్వర్ రమేష్ బాబు, యువజన క్రీడల శాఖ అధికారి శ్రీనివాస్, డీఆర్డీఓ శ్రీధర్, ఇతర ఉన్నతాధికారులు, యువజన సంఘం సభ్యులు వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. వివేకనందుడు చిన్నవయసులోనే ఆధ్యాత్మిక బాట పట్టి సమాజానికి ఎంతో సేవ చేశాడన్నారు. స్వామి వివేకానందుడి బోధనలను ఆదర్శంగా తీసుకొని.. యువత నైపుణ్యాలు పెంచుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించా రు. నిర్దేశించుకున్న లక్ష్యం చేరుకునేందుకు పట్టుదల, ఆత్మవి శ్వాసంతో కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత ఎ.కిరణ్ కుమార్, యువ జన సంఘం సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

- వివేకానంద జయంతి వేడుకల్లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 12జనవరి:** కరీంనగర్ జిల్లా: బెజ్జంకి యువతకు స్వామి వివెకానంద స్ఫూర్తి ప్రదాత అని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.. ఆదివారం బెజ్జంకి మండల కేంద్రంలో స్వామి వివేకనంద జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు



లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లడుతూ స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని యువత దేశాభివృద్ధి కోసం పాటుపడాలని సమాజశ్రేయస్సు కోసం ప్రశ్నిచేతత్వాన్ని అలవర్చుకోని రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని అన్నారు...ఈ ప్రపంచానికి శాంతిని సోదరభావాన్ని నేర్పిన దేశం భారతదేశమని యువతరం చెడు సావాసాలకు వెళ్లకుండా లక్ష్య సాధనకోసం పాటుపడాలని వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున యువకులు పాల్గొని బెజ్జంకి మండలంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

# రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సేవలు పలువురికి ఆదర్శం





గార్ల,బయ్యారం సీఐ రవి కుమార్

**గార్ల, జనవరి 12:** రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా రోగుల ప్రాణాలు కాపాడేందుకు రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలవడం అభినందనీయమని గార్ల-బయ్యారం సిఐ రవికుమార్ అన్నారు. రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఐదవ వార్షికోత్సవాన్ని మండల కేంద్రంలోని ఆర్.టి.సి బస్సు స్టేషను ప్రాంగణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ రవికుమార్ రిబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ మారుమూల గ్రామమైన పినిరెడ్డి గూడెం గ్రామంలో గత ఐదు సంవత్సరాల క్రితం ఏర్పడిన రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఐదు సంవత్సరాలుగా అంచలంచలుగా ఎదిగి ఢిల్లీ, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఇప్పటి వరకు 691 మందికి ఆపదలో ఉన్న వారికి ఆయా బ్లడ్ గ్రూపుల కు అనుగుణంగా అందించడం గొప్ప కార్యక్రమం అని, నేటి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన మెగా క్యాంప్ లో 25 మందికి రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయం స్థితిలో రోగులకు రక్త దానం, తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తం అందిస్తూ అనేక మంది ప్రాణాలను కాపాడుతున్నారని చెప్పారు. నేటి యువత స్మార్ట్ ఫోన్ లు, కంప్యూటర్లు అనేక చెడు వ్యసనాలకు బానిసలు అవుతూ యువతలో ఉన్న శక్తిని నిర్వీర్యం చేసుకుంటున్నారని, ఈ నేపథ్యంలో నమ్మిన సేవ భావమే లక్ష్యంగా ఏర్పాటు చేసుకొని రక్తదానం అందిస్తూ పలువురు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. రక్తదానం చేస్తూ సమాజంలో తమ బాధ్యతగా భావించి స్వచ్ఛందంగా సేవలు అందిస్తూ అండగా నిలుస్తున్న రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ కు అండగా నిలవాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరికి ఉందన్నారు. రక్తదానం చేయడంలో అపోహలను తొలగించుకొని ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలిచేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు.ఈ సందర్భంగా సిఐ రవికుమార్, ఎస్సై ఎస్ కె.రియాజ్ పాషా లను శాలువలతో ఘనంగా సన్మానించి మోమెంట్ లను అందజేశారు.ఇప్పటి వరకు 25 సార్లు రక్తదానం చేసిన క్లబ్ సభ్యులు వంగూరి ఉపేందర్ ను సిఐరవికుమార్, ఎస్సై రియాజ్ పాషా లు ప్రత్యేకంగా అభినందించారు.ఉత్సాహపూరితంగా జరిపిన ఈ వేడుకలలో సిహెచ్ సి వైద్య అధికారి హన్మంతరావు, మాజీ ఎంపిపి మాళోత్ వెంకట్ లాల్,మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, డివైఎఫ్ ఐ జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి,కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి,మాజీ ఎం ఎ సి చైర్మన్ బి.నాగేశ్వరరావు, నాయకులు బి.హతిరాం, ఎ.రామకృష్ణ, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, కమిటీ కన్వీనర్ సిహెచ్. కొండల్ రావు, కో-కన్వీర్ వి.ప్రణయ్, కమిటీ సభ్యులు వి.కొండయ్య,వి.ఉపేందర్, నరేష్, శ్రీను, చందు,వెంకటేష్,రణధీర్ తదితరులు ఉన్నారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ మారుమూల గ్రామమైన పిన్నెటిగూడెం గ్రామంలో గత ఐదు సంవత్సరాల క్రితం ఏర్పడిన రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఐదు సంవత్సరాలుగా అంచలంచలుగా ఎదిగి ఢిల్లీ, విశాఖపట్నం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఇప్పటివరకు 691 మందికి, నేటి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన మెగా క్యాంప్ లో 25 మందికి రక్తదానం చేయడం అభినందనీఅన్నారు.

అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయం స్థితిలో రోగులకు రక్త దానం, తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తదానం అందిస్తూ అనేకమంది ప్రాణాలను కాపాడుతున్నారని చెప్పారు. నేటి యువత స్మార్ట్ ఫోన్ లు, కంప్యూటర్లు అనేక చెడు వ్యసనాలకు బానిసలు అవుతూ యువతలో ఉన్న శక్తిని నిర్వీర్యం చేసుకుంటున్నారని, ఈ నేపథ్యంలో నమ్మిన సేవ భావమే లక్ష్యంగా ఏర్పాటు చేసుకొని రక్తదానం అందిస్తూ పలువురు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. రక్తదానం చేస్తూ సమాజంలో తమకంటూ ఇక బాధ్యతగా భావించి స్వచ్ఛందంగా సేవలు అందిస్తూ అండగా నిలుస్తున్న రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ కు అండగా నిలవాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరికి ఉందన్నారు. రక్తదానం చేయడంలో అపోహలను తొలగించుకొని ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం ప్రాణదాతలుగా నిలిచేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు.ఈ సందర్భంగా సిఐ రవికుమార్, ఎస్సై ఎస్ కె.రియాజ్ పాషా లను శాలువలతో ఘనంగా సన్మానించి మోమెంట్ లను అందజేశారు.ఉత్సాహపూరితంగా జరిపిన ఈ వేడుకలలో సిహెచ్ సి వైద్య అధికారి హన్మంతరావు, మాజీ ఎంపిపి మాళోత్ వెంకట్ లాల్,మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, డివైఎఫ్ ఐ జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి,కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి,మాజీ ఎం ఎ సి చైర్మన్ బి.నాగేశ్వరరావు, నాయకులు బి.హతిరాం, ఎ.రామకృష్ణ, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, కమిటీ కన్వీనర్ సిహెచ్. కొండల్ రావు, కో-కన్వీర్ వి.ప్రణయ్, కమిటీ సభ్యులు వి.కొండయ్య,వి.ఉపేందర్, నరేష్, శ్రీను, చందు,వెంకటేష్,రణధీర్ తదితరులు ఉన్నారు.



# కాజీపేట డిజిల్ కాలనీలో ఘనంగా ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు..

**● ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ ఆధ్వర్యంలో..**






**హనుమకొండ ప్రతినిధి, జనవరి 12 :** వయనాడు పార్లమెంటు సభ్యురాలు ప్రియాంక గాంధీ పుట్టినరోజు సందర్భంగా 47 వ డివిజన్ డీజిల్ కాలనీ చౌరస్తా నందు ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు..స్వీట్లు పంపిణీ చేయడము పంచడం జరిగినది. ఈ కార్యక్రమానికి 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి హాజరై కేక్ కట్ చేయడం జరిగినది. అనంతరం జరిగిన కార్యక్రమానికి 47 వ డివిజన్ అధ్యక్షులు షేక్ అస్గర్ అధ్యక్షత వహించగా.., పసునూరి మనోహర్, కార్పొరేటర్ విజయశ్రీ రజాలి మాట్లాడుతూ..తండ్రి రాజీవ్ గాంధీ తో దేశవ్యాప్తంగా తిరుగుతూ రాజకీయం నేర్చిన ప్రియాంక గాంధీ తన తండ్రి మరణించిన తర్వాత తన తల్లి సోనియా గాంధీకి అన్న రాహుల్ గాంధీ కి చేదోడు వాదోడుగా ఉంటూ మనోధైర్యాన్నిస్తూ రాజకీయంగా ముందుకు నడిపించినారు.ప్రియాంక గాంధీ తన నానమ్మ ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పోలికలతో పుట్టి ఆమె ఆలోచన విధానంలో ముందుకు నడుస్తూ ఈ మధ్యకాలంలోనే వయనాడు పార్లమెంటు నుండి నాలుగు లక్షల పదివేల మెజారిటీతో గెలిచి ప్రత్యక్ష రాజకీయాలలో పార్లమెంటులో అడుగుపెట్టిన ప్రియాంక గాంధీ ఈ దేశం కోసం..దేశ సౌభ్రాతృత్వం కోసం సమగ్రత కోసం అహర్నిశలు కృషి చేస్తూ ముఖ్యంగా మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగినా నేనున్నానంటూ ముందుకు వస్తున్న ప్రియాంక గాంధీ ఇంకా ఇంకా ఎన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని, రాబోయే రోజులలో ఈ దేశానికి తన అన్న రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న ప్రియాంక గాంధీ గారికి చేదోడువాదోడుగా మనమందరం ఉంటూ రాహుల్ గాంధీ ప్రధాని చేయుటలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులు పనిచేస్తూ..కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ..రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేసినారు. ఈ కార్యక్రమంలో 47 వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇప్ప శ్రీకాంత్, తమ్ముడి మధు, కాంపల్లి లక్ష్మణ్, బిలాల్ బబ్బులు, తిరుపతి, శ్రీనివాస్, పొలిమేర గోపి, గాదె సామిల్, దుపెల్లి రవి, శేఖర్ మాచర్ల, ఇల్లందుల ఐలయ్య, భత్తుల సమ్మయ్య, సిరిసపెల్లి ప్రభాకర్ రావు, మేఘరాజు, సుభాష్, ఆర్ మల్లయ్య, జవాజి నరేందర్, జాన్ కొండ్ర తిరుపతి, రాజారపు మల్లేష్, రాజారపు యాదగిరి, కంకణాల సురేందర్, సుబ్బారావు, ధనరాజ్, తదితరులు హాజరై ప్రియాంక గాంధీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పండ్లు పంపిణీ చేయడం చేశారు.

# పవిత్రమైన దేవాలయాలలో అపవిత్రం చేస్తున్న భక్తులు?
# చోద్యం చూస్తున్న పూజారులు?





**● క్రమశిక్షణ పాటించాల్సిన వారే నిబంధనలు గాలికి వదిలేస్తే...? ● చిత్తం శివుని మీదు భక్తి చెప్పుల మీద దేవాలయం పక్కనే వాహనం దానిపైనే పాదరక్షలు? ● ఇవి హిందూ దేవాలయాల పరిస్థితి?**



**తొర్రూరు ప్రతినిధి, జనవరి 12:** హిందువులు పవిత్రమైన దేవాలయాలలో ఇష్టగా పూజలు చేస్తూ ఎంతో భక్తితో ఆలయాలలోని దేవుళ్లను పూజిస్తూ ఉంటారు. హిందూ దేవాలయాలపై ఇతరులు ఎవరైనా అపవిత్రం చేసిన వారిపై గొడవకు దిగి పవిత్రమైన హిందూ దేవాలయాలను అపవిత్రం చేయటం సరికాదని మాటలు చెప్పే వారే మరి ఇప్పుడు వారు చేస్తున్నది ఏమిటో ఈ దృశ్యాలను చూసి మీరే అర్థం చేసుకోండి?. ఇతర మతాలవారు వారి పవిత్రమైన దేవాలయాలలో ఎలాంటి క్రమశిక్షణతో ఉంటారు అందరికీ తెలిసిన విషయమే. ఈ దేవాలయాలలో పూజారులకు ఎందుకు పట్టింపు లేదు అని దేవాలయానికి వచ్చిన భక్తులు ఇక్కడి పరిస్థితులు చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పవిత్రమైన దేవాలయాలలో ఉన్న రావి చెట్టు చుట్టూ తిరిగే భక్తులకు స్థలాన్ని ఇవ్వకుండా చెట్టు చుట్టూ ద్విచక్ర వాహనాలను నిలిపి అసౌకర్యాన్ని కల్పిస్తున్నారని మహిళా భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే కాకుండా ఆలయ ప్రారంభంలో మార్కండేయ దేవాలయం గర్భగుడి పక్కనే ద్విచక్ర వాహనాలను నిలిపి వాటిపైనే పాదరక్షలను ఎవరు ఎత్తుకుపోతారు అని వాహనాల పైన పెట్టి పూజకు వెళ్లిన భక్తులకు, పూజారులు చేస్తున్న పూజారులకు ఇవన్నీ కనిపించడం లేదా అని ఆలయానికి వచ్చిన భక్తులు గుడి చుట్టూ ప్రదక్షిణలు ఎలా చేస్తారని అంటున్నారు. చిత్తం శివుడు మీద భక్తి చెప్పుల మీద అనే సామెత ఊరికే రాలేదని అంటున్నారు భక్తులు? ద్విచక్ర వాహనాలు, పాదరక్షలు ఎలాంటి అపరిశుభ్ర వాతావరణంలో తిరిగి వస్తాయో అందరికీ తెలిసిన విషయమే అయినప్పటికీ కూడా ఆలయం ప్రాంగణంలోకి రాకూడదని తెలిసినప్పటికీ కూడా పూజారులు లోపలికి అనుమతించడం సరైన పద్ధతి కాదని భక్తులు మండిపడుతున్నారు. ఇదే గుడి చివరిలో ఉన్న దేవాలయం సాయిబాబా మందిరం భక్తులు అక్కడి వరకు చెప్పులతో వెళ్లి ద్విచక్ర వాహనాలు అక్కడే నిలిపి పూజలు చేస్తున్నారంటే ఈ దేవాలయాలు ఎంత పవిత్రమైనవో పూజారులకే అర్థం కావాలి?. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని పాటి మీది దేవాలయాలు ఉంటే ఎంతో పవిత్రమైన దేవాలయాలు అని ప్రతి ఒక్కరికి కోరుకున్న కోరికలు తీర్చే దేవుళ్ళు అని అంటున్నారు భక్తులు. కానీ ఇప్పుడు జరిగేది ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పూజారులు ఆలయ ప్రాంగణంలోకి వాహనాలను అనుమతించకూడదని అలాగే పాదరక్షలకు రక్షణ కల్పించేందుకు ఎవరైనా బీదవారికి ఆ కార్యక్రమాన్ని అప్పగిస్తే వారికి కూడా కొంత ఉపాధి కలిగినట్లుగా అవుతుందని భక్తులు కొందరు వారి మనసులోని భావాన్ని వెళ్లబుస్తున్నారు. ఇదే రహదారిలో ఉన్న మరో ఆలయం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలోకి వాహనాలు వెళ్లకుండా గేటు బయటనే నిలిపి వేస్తూ ఉంటారని భక్తులు కూడా దేవాలయాలను అపరిశుభ్రం చేయకుండా చూసుకోవాలని పేర్కొంటున్నారు. ఆలయానికి వచ్చే రహదారి ఇరువైపులా కొందరు భక్తులు స్వచ్ఛందంగా వృక్షాలను నాటితే ఆ ప్రాంతంలోనే ఉన్న కొందరు వృక్షాలను తొలగించారని విశ్వసనీయ సమాచారం.

# లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి..

**● 26 నుంచి అమలయ్యే పథకాలపై అధికారులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం ● పక్కాగా క్షేత్రస్థాయి పరిశీలన, గ్రామసభలు నిర్వహించాలి ● ఎలాంటి పొరపాట్లు చేయొద్దు.. ● అర్హులకు అన్యాయం జరగొద్దు ● అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 12:** ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రారంభించనున్న నేపథ్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులతో సదరు పథకాలపై ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ పక్కాగా క్షేత్రస్థాయి పరిశీలన చేస్తూ.. నిబంధనల ప్రకారం అర్హులను ఎంపిక చేయాలని సిబ్బందిని ఆదేశించారు.రైతు భరోసా పథకం కింద సాగు భూములకే ఎకరాకు ఏటా రూ. 12 వేల చొప్పున అందించనున్నట్లు పేర్కొన్నారు. సాగుకు యోగ్యం కాని భూములు, రాళ్ల రప్పలు ఉన్న వాటిని, లేఅవుట్లు, వెంచర్లను మినహాయించాలని సూచించారు. గూగుల్ మ్యాప్ ద్వారా సర్వే చేయాలని సూచించారు. పట్టాదారు ఉన్నారా.. లేదా అర్హులను ఎంపిక చేసేందుకు క్లస్టర్‌కు ఏఈఓతో పాటు రెవెన్యూ సిబ్బంది ఒకరు ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయమై.. ప్రజాపాలన గ్రామసభలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను క్షేత్రస్థాయి పరిశీలించే సర్వే పూర్తి చేసినందుకు అధికారులు అభినందించారు. 2.10 లక్షల ఇళ్ల సర్వే చేసి 66,271 దరఖాస్తులను ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్హులుగా గుర్తించినట్లు పేర్కొన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏటా రూ. 12000 అందించనున్నట్లు పేర్కొన్నారు.అర్హులు భూమి లేకుండా ఉండి 2023-24 ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు ఉపాధి పని చేసి ఉండాలన్నారు.కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులను స్వీకరించి అర్హులను ఎంపిక చేయాలన్నారు. 100 దరఖాస్తులకు ఒక అధికారిని నియమించాలన్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు.. మున్సిపాలిటీల్లో వార్డు ఆఫీసర్లకు బాధ్యతలు అప్పగించాలని అన్నారు. ఈనెల 15లోగా మండలాల్లో అవగాహన సదస్సులు, శిక్షణ నిర్వహించి.. బృందంలోని సిబ్బందిని ఎంపిక చేసి సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. ఈనెల 16 నుంచి 20 వరకు గ్రామాల్లో సర్వే పూర్తి చేయాలన్నారు. 21,22,23 తేదీల్లో రెవెన్యూ గ్రామాల వారిగా గ్రామసభలు నిర్వహించి అర్హుల వివరాలను చదివి వినిపించాలని సూచించారు.



# భారతీయ యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

## గన్నేరువరం మాజీ ఉపసర్పంచ్ బూర వెంకటేశ్వర్

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 12జనవరి :** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండల కేంద్రంలో స్వామి వివేకనంద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 162 వ స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాజా మాజీ ఉపసర్పంచ్ బూర వెంకటేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మిక విలువలను ప్రపంచానికి చాటిన తత్వవేత్త స్వామి వివేకానంద. దేశ సంస్కృతిక వైభవాన్ని విశ్వ వ్యాప్తి చేయడంలో ఆయన నిరంతరం కృషి చేశారు, 1893లో చికాగోలో హిందుత్వాన్ని పరిచయం చేస్తూ చేసిన ప్రసంగంతో ప్రపంచవ్యాప్తంగా పేరు తెచ్చుకున్నారు. యువతే దేశ అభివృద్ధికి పునాదులు అంటూ నిరంతరం ప్రోత్సహించేవారు. అయినకు గౌరవంగా సూచికంగా వివేకానంద జయంతి జనవరి 12ని జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించు కుంటమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్లెల లక్ష్మణ్, న్యాత సుధాకర్, డా.ముడికే బాలరాజు, గౌడ సంఘం మండల అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్, వివేకనంద ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సభ్యులు తిప్పర్తి ప్రవీణ్ దేశరాజు శివ సాయి, గంట గౌతం యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ మీసేవ వెబ్ సైట్ పట్ల జాగ్రత్త

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 12జనవరి:** ప్రభుత్వం కొత్త గా 54 మీసేవ సెంటర్లను ఏర్పాటు చేయబోతుందని, అందుకు మీసేవ వెబ్ సైట్ లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని వస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దని కరీంనగర్ జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీరామ్ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయబోయే మీసేవ సెంటర్ నిర్వాహణ కోసం దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సందేశం పంపుతూ మోసగాళ్లు నకిలీ మీసేవ పోర్టల్ ను కూడా రూపొందించారని తెలిపారు. ఆ పోర్టల్ లో నమోదు చేసుకోవాల్సిందిగా సందేశం పంపుతున్నారని, ఈ విషయమై కేసు నమోదై దర్యాప్తు జరుగుతోందని, నకిలీ వెబ్ సైట్ ను బ్లాక్ చేయడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ నకిలీ వెబ్ సైట్ కి ఎలాంటి వ్యక్తిగత సమాచారమూ ఇవ్వవద్దని, డబ్బులు చెల్లింపు చేసి మోసపోవద్దని సూచించారు.

# భోగి, సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీ డా. కడియం కావ్య

**హనుమకొండ ప్రతినిధి: జనవరి 12:** వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాతి పండుగ శుభాకాంక్షలను వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సంక్రాంతి పండుగతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, రైతులు పాడి పంటలతో తులతూగాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలకు, సంస్కృతికి ప్రతీకని, ఈ



సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకరావాలని ఆకాంక్షిం చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు ప్రజలకు సమృద్ధిగా అందుతున్నాయన్నారు. రైతుల ఇంటా నిత్యం కొత్త కాంతులు చూడలన్నదే సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని వెల్లడించారు. భోగి పండగ మన అందరికి భోగా భాగ్యాలు ప్రసాదించాలని, కనుమ పండ గ కనువిందుగా జరుపుకోవాలన్నారు. ఈ సంక్రాంతి పండగ ప్రజల జీవితంలో నిత్యం కాంతులు విరిసిల్లాలని భగవంతున్ని కోరుకున్నారు. ప్రజలందరికి శుభం చేకూరాలని, ఈ పర్వ దినాన్ని ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కల్లు గీత కార్మికుల హక్కుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి

**కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యులు పులి నర్సయ్య గౌడ్**



**ములుగు ప్రతినిధి జనవరి 12** తాడ్వాయి మండల కల్లు గీత కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలోకటాపూర్ లో క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన గీత కార్మికులు కటాపూర్( తాడ్వాయి) :కల్లు గీత వృత్తి చేస్తున్నాగీత కార్మికులకు అందరికిఏజెన్సీ నాన్ ఏజెన్సీ అనే తేడా లేకుండా సెఫ్టి మోకులు టూ వీలర్ బైక్ లు అందించాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యులు పులి నర్సయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. తడ్వాయి మండల కమిటీ ఆధ్వర్యంలో కటాపూర్ ఎల్లమ్మ గుడి తాటి వనం లో సొసైటీ అధ్యక్షులు గడ్డం శ్రీధర్ గౌడ్ అధ్యక్షతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యులు పులి నర్సయ్య గౌడ్ మాట్లాడు తు కల్లు గీత కార్మికుల సమస్య ల పరిష్కారం కొరకు ప్రభుత్వం కృషి చేయాలనీ పిలుపు నిచ్చారు. యాభై సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి గీత వృత్తి పింఛన్ 4 వేలు తక్షణమే అందించాలని కోరారు.. ములుగు జిల్లా కేంద్రం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ప్రభుత్వం ఏర్పాటు చేయాలనీ అలాగే జిల్లా కేంద్రం లో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలనీ కోరారు.ప్రతి సొసైటీ కి కాటమయ్య ఎల్లమ్మ గుడి నిర్మాణం చేయాలనీ అన్నారు.ఏజెన్సీ లో అనాదిగా కల్లు గీత వృత్తి ని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నా కల్లు గీత కార్మికులకు సొసైటీ లు పునరుద్ధరణ చేసి సంక్షేమ పథకాలు ఎక్స్ గ్రేషియా.. వృత్తి పింఛన్ అలాగే ఎస్ టి సర్టిఫికెట్లు అందించి ముఖ్యమంత్రి మాట నిలబెట్టు కోవాలని అన్నారు.. సమస్య ల పరిష్కారం కొరకు రాజకీయాలకు అతీతంగా కల్లు గీత కార్మికులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని గీత కార్మికుల కు పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రంగు సత్యనారాయణ గౌడ్. మండల నాయకులు గండు సదయ్య గౌడ్ మాజీ సర్పంచ్ పులి నర్సయ్య గౌడ్ , బెల్లంకొండ రోశయ్య గౌడ్, తడక రవీందర్ గౌడ్, పాలకుర్తి మధు గౌడ్,బెల్లంకొండ రాజమౌళి గౌడ్, గడ్డం రాములు గౌడ్, పులి రవి, పులి రాజు, కక్కర్ల వెంకటేశ్, తడక కరుణాకర్, వర్ధకొండ నర్సయ్య, గండు సదానందం, గండు నరేష్ ,పనగంటి గణేష్, బూర అశోక్, బొలగని శ్రీను, పాలకుర్తి జగ్గులు, రంగు లాలయ్య, గడ్డం శంకరయ్య, ముంజ ప్రదీప్, గట్టు నరేష్, బత్తిని భిక్షపతి తో పాటు 30 మంది గీతాకార్మికులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్బంగా మెగా రక్తదాన శిబిరం





**ములుగు ప్రతినిధి జనవరి 12** ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా ఏరియా ఆసుపత్రిలో స్వామి వివేకానంద జయంతి సందర్బంగా సేవాభారతి ములుగు, లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు,నెహ్రూ యువ కేంద్రం వరంగల్ సంయుక్తంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. స్వామి వివేకానంద 162 జయంతి సందర్బంగా, సేవాభారతి ములుగు, నెహ్రూ యువ కేంద్రం వరంగల్ సంయుక్తంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం లో 20 మంది రక్త దాతలు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదాతలకు లయన్స్ క్లబ్ ములుగు వారి ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా కార్యక్రమం నిర్వహణ ప్రముఖులు పో ష న్న ( ఉ పా ధ్యా య ు ల ం )మాట్లాడుతూ తలసేమియా వ్యాధి బాధితుల కోసం, అత్యవసర పరిస్థితి లో రక్తం అవసరానికి తగినంతగా లభించనందువల్ల 18 సంవత్సరాలనుండి 60 సంవత్సరాల వరకు గల ప్రతి ఒక్కరు ప్రతీ 3 నెలల కు ఒకసారి రక్తదానం చేయవచ్చు అని అన్నారు.ఏజెన్సీ జిల్లా ఐన మన ములుగు జిల్లా లో రక్త దానం చేయడానికి ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమం ప్రముఖులు చల్లగురుగుల రాజువర్ధన్, కొత్తపల్లి పోషన్న, లైన్స్ క్లబ్ ఆఫ్ ములుగు ప్రెసిడెంట్ లయన్ మేరుగు రమేష్, సెక్రటరీ లయన్ చుంచు రమేష్, ట్రెజరర్ లయన్ సానికొమ్ము రవీందర్ రెడ్డి గంద్రత్ జయాకర్,పెన్దెం బిక్షపతి, అలుగోజు కోటి లింగాచారీ, రాయంచు నాగరాజు, నెహ్రూ యువకేంద్రం ప్రముఖులు దేవీలాల్ , సేవికా సమితి ప్రముఖులు వంకుడోతు జ్యోతి, జయరాజు, పోతు రాజశేఖర్, రమేష్, రమణ, మమన్ తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# ఉచిత బస్సు ప్రయాణం వల్ల పెరిగిన మహిళల రద్దీ

**దీనిని ఆసరాగా చేసుకొని దొంగలు బీభత్సం - పండగల సమయంలో మరి ఎక్కువ రద్దీ సీట్ల కోసం కొట్టుకుంటున్న వైనం - కనిపించని పోలీసులు**

**ములుగు ప్రతినిధి జనవరి 12** సంక్రాంతి పండగ వచ్చిందంటే ఆర్టీసీ బస్సులు ములుగు హనుమకొండ భూపాలపల్లి కళకళలాడుతుంటాయి అన్న సంగతి అందరికీ తెలిసిందే.కానీ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో రద్దీ కాస్త ఇంకా ఎక్కువైంది బస్సులో సిట్టింగ్ కంటే నిలబడే వాళ్లే ఎక్కు వమంది ఉంటున్నారు. బస్సు ఎక్కే సమయంలో మహిళలు కూర్చోవడానికి సీట్ల కోసం భారీగా గుంపు కూడి ఎక్కుతున్న సమయంలో అదే



అదునుగా చేసుకొని కొంతమంది దొంగతనాలకు పాల్పడుతున్నారు.మహిళలు నా సీట్ అంటూ నా సీట్ అని పోట్లాడుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి.అన్ని జరుగుతున్న పోలీస్ సిబ్బందిని బస్టాండ్ లో ఏర్పాటు చేయడానికి వెనకాడుతున్నారు.మామూలు సమయంలో అనుకుంటే ఓకే ఇప్పుడు పండగ సమయం కాబట్టి బస్టాండ్ లో రద్దీ ఎక్కువగా ఉంటుంది.ఇది దొంగలకి ఎంతో సులువు కావున పోలీస్ సిబ్బందిని బస్టాండ్ లో ఏర్పాటు చేసినట్లయితే కొంతమేర దొంగతనాలు నియంత్రించవచ్చని పలువురు వాపోతున్నారు.అసలే ఆర్టీసీ బస్టాండ్ లో సీసీ కెమెరాలు ఉన్న అవి పనిచేయవు ఏదైనా దొంగతనం జరిగినప్పుడు కెమెరాలు చూసి దొంగలను పట్టుకోవచ్చు అనుకుంటే ఆ కెమెరాలు పనిచేయవని సంబంధిత సిబ్బంది బాహాటంగా చెప్తుంటారు.ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని దొంగతనాలు జరగకుండా,బస్సు రాగానే ఎక్కువమంది గుంపుగా ఉండకుండా చూడాలని పలువురు పోతున్నారు

# స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే రైతు భరోసా ఆశ

**- ములుగు బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జీ బడే నాగజ్యోతి**



**ములుగు ప్రతినిధి జనవరి 12** స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇతర సంక్షేమ పథకాల పేరుతో ఆశ చూపుతోందని ములుగు జడ్పీ మాజీ చైర్ పర్సన్, ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి ఆరోపించారు మండలంలోని మేడారంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ప్రకటించారు. కానీ ఏడాది పాలన పూర్తి చేసుకున్నప్పటికీ నేటికీ ఆరు గ్యారెంటీలు 420 హామీలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలకు కేరాఫ్ గా మారాడని విమర్శించారు జనవరి 26 నుంచి సంక్షేమ పథకాలను అమలు చేయబోతున్నట్లు ప్రకటించడం ప్రజల దృష్టిని మరల్చడమేనని ఆరోపించారు.
ఇందిరమ్మ ఇళ్ల పేరుతో గ్రామాల్లో సర్వేలు చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ గడిచిన ఏడాది కాలంలోనే లక్ష 30 వేల కోట్లు అప్పు చేసిందన్నారు. నాడు కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ ఫలాలు కళ్ల ముందు కనిపిస్తున్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో దాడులు, దౌర్జన్యాలు అక్రమ కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు . రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు
గులాబీ సైనికులు స్థానిక ఎన్నికల్లో కష్టపడి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని బడే నాగు జ్యోతి కోరారు.
స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీఎంపిక ఉంటుందన్నారు
ఇట్టి కమిటీకి దండుగుల నా మల్లయ్య, దిడ్డి మోహన్ రావు, రామసాయం శ్రీనివాసరెడ్డి, ముంద్రాతి రాజమౌళి కొండూరి నరేష్ జీడి బాబు, గోపన బోయిన కొమరయ్య, పాయం నర్సింగరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,
ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దండుగల మల్లయ్య, ఆత్మ కమిటీ మాజీ ఛైర్మన్ దుర్గం రమణయ్య, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ కాక లింగయ్య, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, దిడ్డి మోహన్ రావు, కొండూరి నరేష్, మాదారి రామయ్య ,ముంద్రాతి రాజ మొగలి, ఎనగందుల బాపిరెడ్డి ,చిడం బాబురావు ,సిద్దబోయిన శివరాజు ,మేడిశెట్టి నర్సంమ్మయ్య, దానుక నర్సింగరావు, గజ్జల సమ్మయ్య, గోపాల్ రెడ్డి నరేష్ ఎల్లయ్య విక్రమ్ సత్యం సమ్మయ్య ఇరుప విజయ,లక్ష్మీనర్సు, దేవేందర్, రాజేందర్, రోహిత్, శ్రీధర్ ,మహేష్, వెంకటేశ్వర్లు ,కాంతారావు, రమేష్ ,బాబురావు, నర్సింగారావు, భాస్కర్ ,రామ్మూర్తి, లక్ష్మీ సమ్మయ్య ,రాములు, వెంకటేశ్వర్లు ,నవీన్ ,జంపయ్య, మధు ,పుల్లయ్య, రాజు, సాంబశివరావు, అరుణక్క,ఇంద్రారెడ్డి, రజనీకర్ రెడ్డి,వసంతారావు సత్యంతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి





**ములుగు ప్రతినిధి జనవరి 12**
ఈ కార్యక్రమంకి ఆయన పాల్గొని మాట్లాడుతూ పుట్టినరోజు యువతపై అత్యంత ప్రభావాన్ని చూపిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద అని,అందుకే ఆ మహానుభావుడి పుట్టిన రోజును ఏటా 'జాతీయ యువజన దినోత్సవం'గా నిర్వహించు కుంటున్నాం అన్నారు. ప్రపంచ యువతపై అత్యంత ప్రభావాన్ని చూపిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద అని,దేన్నైనా సాధించగలననే ఆత్మవిశ్వాసాన్ని ఒక వ్యక్తిలో కలిగించడం కన్నా మించిన సాయం లేదని చెప్పిన వివేకానంద అని నిరాశా, నిస్పృహలతో, మత్తు పదార్థాల బానిసత్వంలో కొట్టుమిట్టాడుతున్న యువతలో బలమైన ఆత్మవిశ్వాసం కలిగించడమే మన ముందున్న కర్తవ్య%శీ% కాబట్టి ఇందుకు వివేకానందుని స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అందుకోవాలని,విద్యా వ్యవస్థ జ్ఞానాన్ని అందించడంతో పాటూ సామాజిక బాధ్యతనూ, స్వావలంబననూ పెంపొందించాలని ఎలుగెత్తి చాటిన స్వామి వివేకానందుని జయంతిని ప్రతి ఏడాదీ జనవరి 12న 'జాతీయ యువజన దినోత్సవం'గా జరుపుకొంటున్నాం అని అన్నారు.యువతకు స్ఫూర్తి, ఆధ్యాత్మిక జ్యోతి, మన దేశ కీర్తి స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జరుపుతున్న జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మన సంస్కృతి ని ఎలూగెత్తి చాటిన వ్యక్తి మన స్వామి వివేకానంద అని అన్నారు. వివేకానంద 39 సంవత్సరాలకే చనిపోయారు అని కానీ వారి ఆశయాలు మాత్రం ఎప్పటికి యువత లో ప్రజలలో ఎప్పటికి నిలిచిపోయే విధంగా స్ఫూర్తి ప్రదాయాంగా ఉన్నాయని అన్నారు. ప్రతి యువత స్వామి వివేకానంద ను ఆదర్శ ప్రదాయాంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కారు బోతుల యాదగిరి గౌడ్ పత్తి నాగేశ్వరావు కొత్త వీరస్వామి కాసర్ల సురేష్ కంచు కుమారస్వామి కవ్వల శ్రీనివాస్ పెరిక ధర్మయ్య ఒద్దుల రాందాస్ గూడబ్ సంతోష్ బెల్లంకొండ వినోద్ శాతరాజు విక్రాంత్ కన్నబోయిన నాగరాజు జాటోత్ ధరమ్ సింగ్ బంటు మొగిలి జంబల నరసయ్య తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుని పడకుల మల్లేష్ కూడా సన్మానించడం జరిగింది

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య



**ములుగు ప్రతినిధి జనవరి 12** కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం లో జరుగుతున్న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క తనయుడు



రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య ముఖ్య అతిథిగా రావడం జరిగిందిక్రీడాకారులను ఉద్దేశించి సూర్య మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ టోర్నమెంట్ కు విచ్చేసిన ప్రతి ఒక్క క్రీడాకారునికి శుభాకాంక్షలు తెలియజేసారు ఆటలో గెలుపు ఓటములు సహజం సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన టోర్నమెంట్ ను అందరూ సంతోషం తో జరుపుకోవాలని అన్నారు ఎల్లవేళలా క్రీడాకారులకు ప్రభుత్వం అందుబాటులో ఉండి ప్రోత్సాహించడం జరుగుతుందన్నారు క్రీడాకారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా స్థానిక కన్నాయిగూడెం మండల ఎస్సై ఇనుగాల వెంకటేష్ విచ్చేసి మాట్లాడుతూ మారుముల అటవీ ప్రాంతంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహించిన యూత్ కాంగ్రెస్ కు అభినందనలు తెలియజేసారు యువత క్రీడాల్లో రాణించాలని మా ప్రోత్సాహం ఎప్పటికి ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం డి అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు,జిల్లా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి,జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి నేపాల్ రావు, జిల్లా యువజన కాంగ్రెస్ కోశాధికారి అన్వేష్,యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ దుర్గం బైరేష్, కన్నాయిగూడెం మండల యూత్ అధ్యక్షులు బోట నాగేష్,గోవిందరావు పేట మండల యూత్ అధ్యక్షులు చింత క్రాంతి,జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కో కన్వీనర్ సునార్కని సాంబశివ,కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చీదరి సుమన్, బీసీ సెల్ మండల అధ్యక్షులు గడ్డం నాగేష్,యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సునార్కని సురేందర్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు, మైనారిటీ సెల్ అధ్యక్షులు యకూబ్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుమ్మరి వెంకట్, స్థానిక ప్రెస్ మీడియా రిపోర్టర్లు క్రీడకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏటూరునాగారం మున్సిపాలిటీతోపాటే రాజుపేట అలుబాక మండలలుగా మంత్రి ప్రకటించాలి

**డా జాడి రామరాజు నేత**



**ములుగు ప్రతినిధి జనవరి 12** ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షమా శాఖ మంత్రి ఆదివాసీ దళిత బహుజన వర్గాల కేంద్ర బిందువు గా పేరొందిన ఏటూరునాగారం గ్రామపంచాయతీ నీ మున్సిపాలిటీగా ప్రకటిస్తూనే రాజుపేట అలుబాక మండలాలుగా ప్రకటించాలని అన్నారు అదేవిదంగా ఏటూరునాగారం మున్సిపాలిటీ కావడానికి అన్ని అర్వతాలు ఉన్నప్పటికీ మున్సపాల్టీ కాకపోవడానికి కారణం ఏమిటో పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షమా శాఖ మంత్రి చెప్పాలని అన్నారు మైదానప్రాంతనాయకురాలు కాబట్టే మైదానప్రాంత అభివృద్ధి కోసం మల్లంపల్లి మండలం చేసిన మంత్రి అన్ని అర్వతాలు ఉన్నా రాజుపేట అలుబాక మండలాలుగా కాకపోవడానికి కారణం ఏమిటో చెప్పాలనీ అన్నారు అదేవిదంగా ఇప్పటికైనా ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రాంతాల అభివృద్ధి కోసం మైదాన ప్రాంత నాయకురాలుగా కాకుండా ఆదివాసీ బిడ్డ గా ఈ ప్రాంత నాయకురాలుగా రాజుపేట అలుబాక మండలాలుగా ప్రకటించాలనిఅన్నారు ఏటూరునాగారం 2011జనాభా లెక్క ప్రకారం 20148 జనాభా కలిగిఉండి మున్సిపాలిటీకి అన్ని అర్వతాలు కలిగి ఉన్నప్పటికీ మంత్రి పక్షపాత దొరనితో ఏటూరునాగారం మున్సిపాలిటీ కాకుండా అడ్డుకొని 13148 జనాభా కలిగి ఉన్నా ములుగు పంచాయతీ నీ మున్సిపాలిటీ గా చేసుకోవడం ఏమిటో మంత్రి చెప్పాలని అన్నారు ఇప్పటికైనా ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు మైదాన ప్రాంతనాయకురాలు తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షమా నీటిపారుదల శాఖ మంత్రి పక్షపాత ధోరణి అర్థం చేసుకొని పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించుతే మాత్రమే ఏజెన్సీ ప్రాంతాలు అభివృద్ధి అవుతాయాన్ని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు

# హనుమకొండ కలెక్టరేట్లో మంత్రులు సమావేశం



**ములుగు ప్రతినిధి జనవరి 12** హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గంద్ర సత్యనారాయణ,
కె ఆర్ నాగరాజ్, తెల్లం వెంకట్రావు , హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ వినయ్ కృష్ణారెడ్డిలతో కలసి ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాల అమలుపై జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యాచరణ సమన్వయ సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కులంకషంగా సమీక్షించి సమర్థ నిర్వహణకు
జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు.
ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట టీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

**చిట్యాల ప్రతినిధి జనవరి 12** చిట్యాల మండలం కొత్తపేట గ్రామంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ గారి ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు: తిరునహరి వెంకటేశ్వర్లువర్కింగ్ ప్రెసిడెంట్:చిగురు రాజు కుమార్ ఉపాధ్యక్షులు: జాలిగపు తిరుపతిప్రధాన కార్యదర్శి:బాసాని ఓదెలుకార్యదర్శి:బోలావెన రవికోశాధికారి :మొగిలి సంతోష్ముఖ్య సలహాదారులు:తోట రాజయ్య, మ్యకల మొగిలి,దొంగారి రామన్న,నూనెటి రవి, తొర్న్ రాజు,లక్కాకుల రాజయ్య,నలిమెల మల్లేష్రైతు కమిటీ అధ్యక్షు లు:గంపల నర్సయ్యఉపాధ్య క్షులు:అల్లం రాజుప్రధాన కార్యదర్శి :ఉమ్మనవేణ రాజయ్యయూత్ కమిటీ అధ్యక్షులు:చిగురు నరేష్ఉ పాధ్యక్షులు:పాక బాలకృష్ణప్రధాన కార్యదర్శి:దొడ్డే నాగార్జునకార్యదర్శి :దొంగరి చందుకోశాధికారి:బాపని రమేష్కార్యవర్గ సభ్యులు:నక్కి సందీప్,మొగిలి శ్రీకాంత్,కరుణాకర్,మేకల శ్రీధర్, తొర్నె గణేష్,మేకల చందు,మరేడుకొండ రాజుబీసీ సెల్ కమిటీ అధ్యక్షులు:ఉమ్మనవెన శంకర్ఉపాధ్యక్షులు:తోట రాజయ్య ప్రధాన కార్యదర్శి: నూనెటీ రవి ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షులు: సావటి శ్రీనుఉపాధ్యక్షులు: సవటి భద్రయ్యప్రధాన కార్యదర్శి:ఎర్ర విజేందర్కార్యదర్శి: సావటి రామస్వామికోశాధికారి: సవటి చంద్రయ్యకార్యవర్గ సభ్యులు: దొడ్డే సమ్మయ్య,భద్రయ్య,ఎర్ర సమ్మయ్య ,శంకర్, దొడ్డె రవితేజ, సవటి సది.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్ యాదవ్ సీనియర్ నాయకులు పిట్ట సురేష్ మడికొండ రవీందర్ రావు మండల ప్రధాన కార్యదర్శి ఎరుకొండ రాజేందర్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దామెర రాజు మండల నాయకులు దొడ్డే శంకర్ పాల్గొన్నారు




# భళా.. బాపట్ల బ్లాక్ రైస్!

బీపీటీ 2841 రకం నల్ల బియ్యం వంగడాన్ని బాపట్ల వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. రోగనిరోధక శక్తిని పెంపొందించే యాంటీ ఆక్సిడెంట్లతో పాటు ఐరన్, జింక్ వంటి సూక్ష్మపోషకాలను పుష్కలంగా కలిగి ఉండటం.. పంట పడిపోకుండా ఉండటం, చీడపీడలను తట్టుకోవటం, ఎకరానికి 30%--%35 బస్తాల దిగుబడినివ్వటం దీని ప్రత్యేకతలు.రైతుల పొలాల్లో ప్రయోగాత్మకంగా సాగు చేయించగా వరుసగా మూడేళ్ల సత్ఫలితాలు వచ్చాయి. సేంద్రియ/ప్రకృతి సేద్యానికి అనువైన ఈ విశిష్ట వంగడం అధికారిక విడుదలకు సిద్ధమవుతోంది. ఆరోగ్యకరమైన ఆహారం గురించి వినియోగదారుల్లో ఇటీవల అవగాహన పెరగడం, ప్రజల కొనుగోలు శక్తి పెరగడం వలన పోషకాలు కలిగిన ఆహార పదార్థాల వాడకం పెరిగింది.సేంద్రియ ఆహారోత్పత్తులపై కొనుగోలుదారులు ఆసక్తి చూపుతున్నందున నలుపు, ఎరుపు దేశవాళీ వరి రకాల సాగు, వాడకం క్రమక్రమంగా పెరుగుతోంది. కోతకు ముందు పడిపోవటం, దిగుబడులు తక్కువగా ఉండటం వంటి సమస్యలను తట్టుకునే సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ పూర్వరంగంలో బాపట్ల వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు ఎకరానికి 30--35 బస్తాల దిగుబడినిచ్చే బీపీటీ 2841 బ్లాక్ రైస్ వంగడాన్ని అభివృద్ధి చేయటం విశేషం.

***130-140 రోజుల పంట:*** యం.టి.యు. 7029, ఐ.ఆర్.జి.సి. 18195, యం.టి.యు. 1081 అనే రకాల సంకరం ద్వారా బీపీటీ 2841 సన్న రకం బ్లాక్ రైస్ వంగడాన్ని శాస్త్రవేత్తలు రూపొందించారు. డా. బి. కృష్ణవేణి, డా. డి. సందీప్ రాజా, డా. సి.వి. రామారావు, డా. వై. సునీత, డా. కె.ఎ. మృదుల ఈ వంగడాన్ని అభివృద్ధి చేశారు. 2019%--%20 ఖరీఫ్ సీజను నుంచి రైతు క్షేత్రాల్లో మినీ కిట్ పరీక్షల నిర్వహణకు అనుమతి పొందింది.దీని పంట కాలం 130-140 రోజులు. ఈ రకం దాదాపు 110 సెం.మీ. ఎత్తు పెరుగుతుంది. పడిపోదు. దోమపోటు, అగ్గి తెగుళ్లను కొంత వరకు తట్టుకుంటుంది. మధ్యస్త సన్న రకం. వెయ్యి గింజల బరువు సుమారు 14%--%14.5 గ్రాములు. పైపొట్టును మాత్రమే తొలగించినప్పుడు (దంపుడు బియ్యం) 76.6% రికవరీనిస్తుంది. పాలీష్ చేస్తే 66% రికవరీనిస్తుంది. దంపుడు బియ్యం తింటే దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలన్నీ శరీరానికి అందుతాయి. పాలీష్ చేస్తే పై పొరలలోని నలుపు రంగులో ఉండే అంథోసైనిన్ తవుడులోకి వెళ్లి పోతుంది.

***ఎకరానికి 35 బస్తాల దిగుబడి :*** బీపీటీ 2841 రకం నారును 20“15 సె.మీ. దూరంలో నాటుకుంటే హెక్టారుకు 6 టన్నుల వరకు దిగుబడినిస్తుంది. అయితే, పిలక చేసే సామర్థ్యం



తక్కువ కాబట్టి 15“15 సెం.మీ. దూరంలో నాటుకుంటే (ఎకరానికి 20%--%25 కిలోల విత్తనం అవసరం) మంచిదని, ఇలా చేస్తే ఎకరానికి 35 బస్తాల (హెక్టారుకు 6.5 టన్నుల) వరకు దిగుబడి సాధించవచ్చని రైతుల అనుభవాల్లో తేలిందని బాపట్ల ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డా. రామారావు 'సాక్షి సాగుబడి'తో చెప్పారు.

***రోగనిరోధక శక్తే కీలకం:*** బీపీటీ 2841 సన్న వరి బియ్యం రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి. ఈ బియ్యం పైపొర నలుపు రంగులో ఉంటుంది. బియ్యానికి పై పొరలలోని నలుపు రంగు ఆంథోసైనిన్ అనే పదార్థం వల్ల వస్తుంది. మామూలుగా మనం రోజూ ఆహారంగీ తీసుకునే వరి రకాలతో పోల్చినప్పుడు నలుపు, ఊదా, ఎరుపు రంగు పై పొరగా కలిగినటువంటి వరి రకాలలో పాలీఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ పరిమాణంలో ఉంటాయి.నలుపు రంగు బియ్యం పై పొరలలో ఉండే దట్టమైన నలుపు రంగునిచ్చే ఆంథోసైనిన్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, సూపర్ ఫుడ్‌గా పిలవబడే బ్లూబెర్రీస్, బ్లాక్ బెర్రీస్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లతో సమానమైన పోషక విలువలను కలిగి ఉన్నట్లు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిశోధనలు వెల్లడిస్తున్నాయి.బీపీటీ 5204తో పోల్చితే యాంటీ ఆక్సిడెంట్లు బీపీటీ 2841 బ్లాక్ రైస్‌లో 3-4 రెట్లు ఎక్కువగా ఉన్నాయి. పాలీష్ చేయని బీపీటీ 2841 దంపుడు బియ్యంలో వంద గ్రాములకు 90.52 మిల్లీ గ్రాముల ఫినాలిక్ పదార్థాలు, వంద గ్రాములకు 110.52 మిల్లీ గ్రాముల యాంటీ ఆక్సిడెంట్ యాక్టివిటీ ఉన్నట్లు కోత బాపట్లలోని అనంతర సాంకేతిక పరిజ్ఞాన కేంద్రం ప్రయోగశాల పరీక్షల్లో వెల్లడైంది.5% పాలీష్ చేసిన బీపీటీ 2841 నల్ల బియ్యంలో కూడా వంద గ్రాములకు 90.19 మిల్లీ గ్రాముల యాంటీ ఆక్సిడెంట్ యాక్టివిటీ ఉన్నట్లు తేలింది. అదే విధంగా, పై పొట్టు మాత్రమే తొలగించిన ముడి బియ్యంలో 11.02%, పాలీష్ బియ్యంలో 6.3% మాంసకృత్తులున్నాయి. సూక్ష్మపోషకాలైన జింక్, ఇనుప ధాతువులు కూడా బీపీటీ 2841లో ఎక్కువ పరిమాణంలో ఉండటం విశేషం.


యాంటీ ఆక్సిడెంట్ యాక్టివిటీ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలను ఆహారంగా తీసుకున్నప్పుడు అవి శరీరంలో ఉత్పత్తయిన ఫ్రీరాడికల్స్‌ను సమతుల్యం చేయటం వలన పలు రకాల కేన్సర్లు, గుండె సంబంధిత సమస్య, మధుమేహం వంటి దీర్ఘకాలిక రుగ్మతలను ఎదుర్కొనే రోగనిరోధక శక్తి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

***రోగనిరోధక శక్తినిచ్చే బియ్యం:*** బీపీటీ 2841 బ్లాక్ రైస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, ప్రొటీన్, జింక్, ఐరన్ చాలా ఎక్కువ పరిమాణంలో ఉన్నాయి. అందువల్ల ఈ బియ్యం రోగనిరోధక శక్తిని ఇనుమడింపజేస్తాయి. ఫార్టిఫైడ్ రైస్ కన్నా ఇవి మేలైనవి. బ్రీడర్ విత్తనాన్ని గత తెలుగు రాష్ట్రాల్లో పది వేల మంది రైతులు సాగు చేశారు. సుమారు 15-20 వేల ఎకరాల్లో సాగు చేసి సంతృప్తికరమైన ఫలితాలు పొందారు.

చిరు సంచుల దశ పూర్తయింది. ఎస్వీఆర్సీకి ఈ ఏడాది నివేదించి విడుదలకు అనుమతి కోరుతాం. ప్రస్తుతం మా దగ్గర టన్ను వరకు విత్తనం ఉంది. ఒక్కో రైతుకు అరెకరానికి సరిపడే బ్రీడర్ విత్తనం ఇస్తాం. కిలో రూ.50. కావల్సిన రైతులు మాకు ఈ చిరునామా (ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి, వ్యవసాయ పరిశోధనా స్థానం, బాపట్ల -522101, ఆంధ్రప్రదేశ్)కు ఉత్తరం రాస్తే.. పేర్లు నమోదు చేసుకొని సీరియల్ ప్రకారం మే ఆఖరు వారం, జూన్ మొదటి వారంలో ఇస్తాం. వారే స్వయంగా వచ్చి తీసుకెళ్లాల్సి ఉంటుంది.

***-డా. సి.వి. రామారావు, ప్రధాన శాస్త్రవేత్త -అధిపతి, బాపట్ల వ్యవసాయ పరిశోధనా స్థానం.***

## వేసవిలో సలాడ్స్ తిన్నారంటే!



కాలానికి అనుగుణంగా తీసుకునే ఆహారం ఇంటిని, ఒంటినీ ఆరోగ్యంగా ఉంచుతుందనేది పెద్దల మాట. ఈ మాటను అనుసరించి వేసవిలో తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా వేసవి కాలంలో సలాడ్స్ తినడం మేలు చేస్తుంది. వేసవిలో కూరగాయలతో రకరకాల సలాడ్స్‌ను తయారు చేసుకోవచ్చు. గ్రిల్డ్ వెజిటబుల్స్, గ్రిల్డ్ వెజిటబుల్ పాస్తా, నూడుల్స్, గ్రిల్డ్ వెజిటబుల్ పనీర్ సలాడ్స్ వంటివి చేసుకోవచ్చు.

**హోల్ గ్రెయిన్ సలాడ్స్:** మొక్కజొన్న, మొలకెత్తిన పెసలు, శనగలు, కూరముక్కలు.. వంటివాటిని కలిపి తీసుకుంటే మంచిది. అలాగే మొలకెత్తిన గింజలు, బీన్స్, తరిగిన కూరముక్కలు, పండ్లతో కలిపి సలాడ్‌లా తీసుకుంటే కాల్షియం, ప్రొటీన్లు ఒంటికి అందుతాయి.ఇందులో తక్కువ క్యాలరీలున్న చీజ్‌ను తరిగిన కూరలతో కలపడం వల్ల కాల్షియం, ప్రొటీన్ల పరిమాణాన్ని పెంచవచ్చు. ఇక సలాడ్స్‌తో పాటు దోసకాయతో చేసిన సూప్‌ను భోజనానికి ముందుగా తీసుకోవడం వల్ల ఆకలి పెరుగుతుంది.

**గ్రీక్ రైస్ సలాడ్ తయారీ:**కావలసిన పదార్థాలు: అన్నం -3 కప్పులు, పుట్ట గొడుగులు - కప్పు (గంటసేపు నీళ్లలో నానబెట్టి, నీరు ఒంపేసి చిన్న చిన్న ముక్కలు చేయాలి), టొమాటో -1 (ముక్కలు చేయాలి), కీర దోస చక్రాలు -అర కప్పు, ఉల్లి తరుగు -పావు కప్పు, చీజ్ - పావు కప్పు, నిమ్మ రసం -ఒక టేబుల్ స్పూను, మిరియాల పొడి -అర టీ స్పూను

తయారీ: గిన్నెలో అన్నం, మిగిలిన పదార్థాలు వేసి బాగా మూత పెట్టాలి.

ఫ్రిజ్‌లో సుమారు గంటసేపు ఉంచి తీసేయాలి.

బౌల్స్‌లో సర్వ్ చేసే ముందు, కొద్దిగా కొత్తిమీర వేసి గార్నిష్ చేసుకుంటే సరి!

క్యాబేజీ సలాడ్ విత్ ఎ క్రంచ్: కావలసిన పదార్థాలు: క్యాబేజీ తరుగు - కప్పు, నూడుల్స్ -ఒక ప్యాకెట్, నువ్వులు - ఒక టేబుల్ స్పూను, వెల్లుల్లి రెబ్బలు -4 (మెత్తగా చేయాలి), బాదం పప్పులు -అర కప్పు (చిన్న చిన్న ముక్కలు చేయాలి)డ్రెసింగ్ కోసంసోయా సాస్ - 2 టేబుల్ స్పూన్లు, వెనిగర్ - పావు కప్పు, పంచదార - అర కప్పు, రిఫైన్డ్ ఆయిల్ - పావు కప్పు, మిరియాల పొడి -పావు టీ స్పూను, అల్లం తురుము - పావు టీ స్పూను, ఆలివ్ ఆయిల్ -2 టేబుల్ స్పూన్లు

తయారీ: పాన్‌ను స్టౌ మీద ఉంచి వేడయ్యాక సోయా సాస్, వెనిగర్, పంచదార, రిఫైన్డ్ ఆయిల్, మిరియాల పొడి, అల్లం తురుము వేసి రెండు నిమిషాలు ఉంచి దించేయాలి చల్లారాక ఫ్రిజ్‌లో సుమారు రెండు గంటలు ఉంచాలి

ఒక చిన్న బాణలి స్టౌ మీద ఉంచి వేడయ్యాక నూనె వేసి.. అది వేడెక్కిన తర్వాత నూడుల్స్, నువ్వులు, వెల్లుల్లి ముద్ద వేసి పదార్థాలన్నీ బంగారు రంగులోకి మారేవరకు కలిపి దింపేయాలి

ఒక పెద్ద బౌల్‌లో నూడుల్స్ మిశ్రమం, క్యాబేజీ తరుగు వేసి కలపాలి

ఫ్రిజ్‌లో నుంచి డ్రెసింగ్ మిశ్రమం బయటకు తీసి, ఈ మిశ్రమంలో వేసి బాగా కలిపి, బాదం పప్పులతో అలంకరించి చల్లగా అందించాలి.

త్రీ బీన్ సలాడ్: కావలసినవి: నానబెట్టిన అలసందలు - ఒక కప్పు బీ నానబెట్టిన చిక్కుడు గింజలుబీ -ఒక కప్పు బీ నానబెట్టిన సెనగలు -ఒక కప్పు బీ ఉల్లి తరుగు - అర కప్పు బీ కొత్తిమీర తరుగు - ఒక కప్పు బీ పంచదార -పావు కప్పు బీ ఆలివ్ ఆయిల్ - 3 టేబుల్ స్పూన్లు బీ ఉప్పు - ఒకటిన్నర టీ స్పూన్లుబీ నల్ల మిరియాలు - పావు టీ స్పూనుబీ వెనిగర్ -2 టీ స్పూన్లు

**తయారీ:** ఒక పెద్ద పాత్రలో మూడు రకాల గింజలూ వేసి బాగా కలపాలి˜ కొత్తిమీర తరుగు, ఉల్లి తరుగు జత చేసి బాగా కలపాలి˜ వేరొక బౌల్‌లో వెనిగర్, పంచదార, ఆలివ్ ఆయిల్, ఉప్పు, మిరియాల పొడి వేసి బాగా కలిపి గింజలున్న బౌల్‌లో వేసి కలిపి, ఫ్రిజ్‌లో నాలుగైదు గంటలు ఉంచి, బయటకు తీసి, అందించాలి.



## లా ల్లోరోనా.. రాత్రి వేళ చూస్తే పగబడుతుంది..!

ప్రేమ.. నమ్మకం.. మోసం.. వేదన.. క్షణికావేశం.. పశ్చాత్తాపం.. ఇంచుమించుగా ఇవే ప్రతి కథకు అంశాలు. అయితే అసంపూర్ణంగా, తీరని ఆవేదనతో ముగిసిన కొన్ని జీవితాలు.. చరిత్రనే వణికించిన కథలుగా మారతాయి. అంతులేని మిస్టరీలుగా మిగిలిపోతాయి. 'లా ల్లోరోనా' ఈ పేరు వింటే మెక్సికోలో పిల్లలే కాదు పెద్దలు కూడా భయంతో పరుగుతీస్తారు. 'లా ల్లోరోనా' అంటే స్పానిష్‌లో 'ఏడ్చే మహిళ' అని అర్థం. ఏళ్ల కిందటి ఓ కన్న తల్లి ఆక్రందనలే ఈ కథకు మూలం. శాంటాఫె నది తీరంలో రాత్రి పూట నేటికీ ఆమె ఏడుపు వినిపిస్తుందనేది స్థానికుల నమ్మకం. అసలు ఆమె ఎవరు? ఎందుకు అలా ఏడుస్తుంది? మెక్సికన్లు.. ఆమె పేరు విన్నా, ఆమె ఏడుపు విన్నా ఎందుకు భయపడుతుంటారు? ఈ వారం మిస్టరీలో చూద్దాం.కొన్ని శతాబ్దాల క్రితం.. మెక్సికోలో ఓ పేద కుటుంబంలో మారియా అనే ఓ అందగత్తె ఉండేది. పొడవాటి జుట్టు, చక్కటి మోము, ఆకట్టుకునే చిరునవ్వుతో అందరిలో చాలా ప్రత్యేకంగా కనిపించేది. ఆమె వీధిలో అలా నడిచి వెళ్తుంటే దేవకన్య వెళ్తుందని అంతా పొగిడేవారు. 'కనీసం రోజుకు ఒక్కసారైనా ఆమెను చూస్తే చాలు' అన్నట్లు కుర్రాళ్లు ఆమె రాక కోసం వేయికళ్లతో ఎదురుచూసేవారు. దాంతో మారియా.. పని లేకున్నా ఆ పొగడ్తల కోసమే ఎక్కువ సార్లు వీధుల్లో తిరిగేదట. ఆమె తెల్లటి గౌన్లే ఎక్కువగా ధరించేదట.ఓ రోజు మారియా అందాన్ని చూసి ప్రేమలో పడిపోయాడు గుర్రం మీద వచ్చిన ఓ యువకుడు. పొగడ్తలతో మాటలు కలిపి.. ఆమెను తన ప్రేమలో పడేసుకున్నాడు. అబ్బాయి అందగాడూ ఆస్తిపరుడూ కావడంతో పేదవాళ్లైన మారియా తల్లిదండ్రులు.. 'తమ బిడ్డకు మంచి సంబంధం దొరికింది' అని ఎంతగానో సంతోషించారు. అతడితోనే అంగరంగవైభవంగా మారియా పెళ్లి జరిపించారు. ఆమెకి ఇద్దరు మగపిల్లలు పుట్టారు. అప్పుడే మారియా జీవితంలో కష్టాలు మొదలయ్యాయి. రోజూ ఇంటికి రావాల్సిన భర్త.. మూడు నాలుగు రోజులకోసారి రావడం మొదలుపెట్టాడు. 'ఎందుకు ఈ మార్పు?' అంటూ ఓ రోజు మారియా భర్తను నిలదీసింది. 'నువ్వు గతంలో మాదిరిగా లేవు.. వీలైతే పెళ్లికి ముందులా మారు' అంటూ నిర్మొహమాటంగా చెప్పేశాడు భర్త. మారియా గుండె ముక్కలైపోయింది. 'అందం శాశ్వతం కాదుగా' అని వాదించింది. ఎన్నో విధాలుగా భర్తని మార్చుకోవాలని ప్రయత్నించింది. కానీ ఫలితం లేదు. పైగా తన భర్తకు అందంగా ఉండే స్త్రీలంటే మోజనీ, కోరుకున్న అమ్మాయిలకు డబ్బును ఎరగా వేసి.. మోజు తీరాక వదిలించుకుంటాడనీ తెలుసుకుంది. దాంతో మరింత కుమిలిపోయింది. రోజులు గడుస్తున్నాయి. భర్త రాకపోకలు పూర్తిగా తగ్గిపోయాయి.భార్యపై ప్రేమ తగ్గినంత సులభంగా.. పిల్లలపై మమకారాన్ని చంపుకోలేకపోయాడు మారియా భర్త. కేవలం పిల్లల కోసమే ఇంటికి వస్తూపోతూ ఉండేవారు. దాంతో మారియా మరింత రగిలిపోయింది. భర్తపై కోపం పిల్లలకు శాపంగా మారింది. క్రమంగా పిల్లలపై పగ పెంచుకుంది మారియా. వాళ్లను చంపి.. భర్తకు బుద్ధి చెప్పాలనుకుంది. వెంటనే పిల్లల్ని లాక్కెళ్లి సమీపంలోని శాంటాఫె నదిలో ముంచేసింది. అయితే నదిలో కొట్టుకుపోతున్న పిల్లల అరుపులు.. మారియాలోని తల్లిప్రేమను గుర్తు చేశాయి. 'అమ్మా కాపాడు..' అనే పసివాళ్ల ఏడుపులు మాతృ హృదయం తల్లడిల్లేలా చేశాయి. వెంటనే పిల్లల్ని కాపాడాలని ప్రయత్నించింది. కానీ అప్పటికే నీటి ఉధృతి ఎక్కువ



కావడటంతో పిల్లలు నదిలో కొట్టుపోయారు. ఎంత వెతికినా కనిపించలేదు.అప్పటి నుంచి ఆ నది ఒడ్డునే పిల్లల్ని వెతుక్కుంటూ.. ఏడుస్తూ.. అరుస్తూ.. ఉండిపోయింది మారియా. అదే బెంగతో కొన్ని రోజులకు ఆ నది ఒడ్డునే ఆమె చనిపోయింది. ఆ తర్వాత ఆమె ఆత్మగా మారి... ఇప్పటికీ పిల్లల కోసం వెతుకుతూ కనిపిస్తుందనేది మెక్సికో అంతటా వినిపించే కథ. ఇక్కడి దాకా సెంటిమెంట్ యాంగిల్‌లోనే నడిచిన 'లా ల్లోరోనా'కు.. హారర్ ట్విస్ట్‌లను జోడించి కథలు కథలుగా చెబుతుంటారు మెక్సికన్స్. తన పిల్లలు తనకు దూరమయ్యారు కాబట్టి మారియా ప్రేతాత్మలా మారిందని, ఎక్కడ చిన్నపిల్లలు కనిపించినా మాయం చేస్తుందని, ఆమెను రాత్రివేళ చూస్తే పగబడుతుందని, ఆమె ఏడుపు విన్నా దురదృష్టం తప్పదనీ ఏళ్లుగా ప్రచారం సాగుతోంది.ఇప్పటికీ చాలా మంది మెక్సికన్లు.. 'మేము ఆమె ఏడుపుని విన్నాం' అని చెబుతుంటారు. అక్కడి ప్రజలు రాత్రి వేళ నదులు, సరస్సుల దగ్గరకు వెళ్లాలంటే నేటికీ భయపడతారు. 2019లో, ఆమె ఆచూకీ కోసం కొన్ని ముఖ్యమైన ప్రదేశాల్లో.. పారానార్మల్ ఫైల్స్ బృందం ప్రయోగాత్మకంగా కొన్ని వీడియోలు చేసింది. అందులో ఘోస్ట్ ఫైండర్ సాయంతో.. ఆమె స్వరాన్ని గుర్తించామంటూ కొన్ని భీకరమైన అరుపుల్ని వినిపించారు. ఇదే కోణంలో చాలా హారర్ మూవీస్ వచ్చినప్పటికీ.. 2019లో వచ్చిన 'ది కర్స్ ఆఫ్ లా ల్లోరోనా' అనే సినిమా ప్రేక్షకుల్ని ఓ రేంజ్‌లో వణికించింది. ఇప్పటికీ మెక్సికోలో కొందరు చిన్నపిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి.. నది సమీపంలో నివాసం ఉండే సాహసం చేయరు. మొత్తానికి 'లా ల్లోరోనా' కథ మెక్సికో చరిత్రలో మిస్టరీగా మిగిలిపోయింది.



## తల తిరగడం కూడా గుండె వైఫల్యానికి సంకేతమే!

మారుతున్న జీవనశైలి కారణంగా ప్రస్తుతం చాలామంది అధిక బీపీతో బాధపడుతున్నారు. దీనిని ఆహారంతోనే అదుపు చేయవచ్చు. గుమ్మడి గింజల్లో ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని తినడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది.పొటాషియం, మెగ్నీషియం ఇందులో ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తపోటును అదుపులో ఉంచుతాయి. చేపలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి మన హృదయాన్ని ఫిట్‌గా ఉంచుతాయి. రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి.

మీకు తెలుసా?

తల తిరగడం కూడా గుండె వైఫల్యానికి సంకేతం. డీ హైడ్రేషన్ వల్ల మైకం వచ్చి గుండె పనిచేయదు. గొంతు లేదా దవడలో నొప్పి కూడా గుండెపోటుకు సంకేతం. అయితే అన్ని నొప్పులు గుండెనొప్పులకి కారణమని చెప్పలేం. కొన్నిసార్లు ఇది జలుబు లేదా సైనస్ కారణంగా వస్తుంది.కానీ కొన్నిసార్లు ఛాతీ నొప్పి గొంతు నుంచి దవడకు వ్యాపిస్తుంది. ఇది చాలా ప్రమాదం. మీరు చాలా త్వరగా అలసిపోయినట్లనిపిస్తే బలహీనతగా భావించకండి. ఎందుకంటే ఇది కూడా గుండెపోటుకు కారణమయ్యే లక్షణాలలో ఒకటని గుర్తుంచుకోండి.

## చెమట కాయలా? ఉపశమనం ఇలా...

ఎండలు మండుతున్నాయి. దీంతో విపరీతమైన చెమట, దురదలతో చాలా ఇబ్బంది పడిపోతుంటారు. చర్మం తన మృదుత్వాన్ని కూడా కోల్పోతుంది. చెమటకాయలు దురదకు కారణమై, చికాకు, ఆయా భాగాలలో మంట, నొప్పికి దారితీస్తాయి. అతిగా చెమట పట్టే వారిలో వీటి సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది.సాధారణంగా నుదుటిపై, ముఖం, మెడ, వీపు, ఛాతీ, తొడల మీద చెమట కాయలు వస్తుంటాయి. వీటి తీవ్రత ఎక్కువైతే చర్మం ఎర్రపొక్కులుగా మారటం, గోకటం వల్ల చర్మం చిట్లి రక్తం కారడం జరుగుతుంది. కొన్ని చిట్కాలతో కొంత ఉపశమనం పొందవచ్చు. అవేంటో చూద్దాం. రెండు పూటలా స్నానం చేస్తూ శరీరాన్ని శుభ్రంగా వుంచుకోవాలి.



చెమట ఎక్కువగా పట్టినప్పుడు స్నానం చేయడం, లేదా తడి వస్త్రంతో శరీరాన్ని తుడవడం తప్పనిసరి. వదులుగా ఉండే పల్చని కాటన్ వస్త్రాలు వేసుకోవాలి. నీళ్లు బాగా తాగాలి. దాంతో శరీరం చల్లగా ఉంటుంది. వీలైనంత వరకు ఎండలోకి వెళ్లకుండా చూసుకోవాలి.

స్నానం చేసే నీటిలో గుప్పెడు మల్లెపూలు, జాజిపూలు లేదా వట్టివేళ్ల చూర్ణం వేసి గంటసేపు నాననిచ్చి, ఆ నీటితో స్నానం చేయడం మంచిది. ఇటువంటి స్నానం శరీరాన్ని చల్లగా ఉంచుతుంది.


వంటినిండా చెమటకాయలు వచ్చినప్పుడు గంధం ముద్దని పేలిన చోట పల్చని పూతలా వేసుకుంటే, మంట, దురద తగ్గుతాయి. ఇందులో కర్పూరాన్ని కలిపి పేలిన చోట లేపనంలా రాసినా కూడా సమస్య అదుపులోకి వస్తుంది. మార్కెట్లో లభ్యమయ్యే గంధం పొడిలో సహజత్వం ఉండదు. అందుకే గంధపు చెక్కని సానపై అరగదీసి, దాన్ని వాడటం శ్రేయస్కరం.

చందనం పొడి, వట్టివేళ్ల పొడిని రోజ్‌వాటర్‌లో కలిపి పల్చని లేపనంలా చెమట కాయలపై రాసినా మంచిదే. కలబంద గుజ్జుని రాసుకున్నా కూడా చెమటకాయల నుంచి ఉపశమనం కలుగుతుంది. తాటి ముంజెలలోని నీటిని చెమట కాయలపై రాసి, ఆరిన తర్వాత శుభ్రమైన వస్త్రంతో మృదువుగా తుడిచేయాలి. పుచ్చకాయ, కర్బూజా, కీరదోస, ముంజెలు, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, పల్చని మజ్జిగ... వంటి చలువచేసే పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలి. కారం, గరం మసాలా, నూనెలో వేయించిన పదార్థాలకు దూరంగా ఉండాలి.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

జై బజరంగభళి సినిమాలో రాజేంద్రప్రసాద్ ఓ బావిలో పడగానే ఐరన్ మ్యాన్ అయిపోతాడు గుర్తుందా! అది కల్పితమైనప్పటికీ ఈ భూమిపై అటువంటి ఓ జలపాతం ఉందండి.. ఈ నదిలో ఏ వస్తువును వేసినా.. అది ఇనుములా గట్టిగా అయిపోతుంది. ప్రకృతిలో ఇలాంటి వింతలు కూడా ఉన్నాయిమరి. అసలిది ఎలా సాధ్యమని బుర్ర గోక్కోకండి. దీని వెనుక ఓ సైన్స్ సీక్రెట్ దాగి ఉంది. అదేంటో తెలుసుకుందామా..

# ఈ నీటిలో పడితే... రాయిలా అయిపోతారు





ఇంగ్లాండ్‌లోని మదర్ షిప్టాన్స్ కేవ్ గురించే మనం చర్చిస్తోంది. దీనిని డ్రాపింగ్ వెల్ అని కూడా పిలుస్తారు. దీనిని 1630లో మొదటిసారిగా ప్రజల సదర్శన కోసం తెరిచారు. ఈ భూప్రపంచంలో ప్రజలను అత్యంత అధికంగా ఆకట్టుకునే ప్రదేశాల్లో ఇదీ కూడా ఒకటి . వందల సంవత్సరాలుగా ఈ ప్రదేశానికి తరగని క్రేజ్ ఉంది. ఇక్కడి నీటి బుగ్గ నుండి బయటికి ఉబికి వచ్చే నీళ్లు జలపాతంలా కిందికి జారుతూఉంటాయి. ఐతే ఈ నీళ్లలో ఏవస్తువునైనా ఉంచితే అది వెంటనే రాయిలా గట్టిపడిపోతుంది. దీనిని చూడటానికి వచ్చే సందర్శకులకు.. పొరపాటున జారి ఈ నీళ్లలో పడితే మేముకూడా రాయిలా అయిపోతామేమోననే భయం కూడా లేకపోలేదు. ఈ నీటిబుగ్గ గురించి స్థానికంగా ఓ పురాణ కథ కూడా ప్రచారంలో ఉంది. మదర్ షిప్టాన్ (ఉర్సులా సౌతెయిల్ అని కూడా పిలుస్తారు)అనే బాలిక ఓ వేశ్యకు ఈ గుహలో జన్మించిందట. ఐతే ఆమె వికృత రూపాన్ని చూసిన ఆ ప్రాంత ప్రజలు దెయ్యమని అక్కడి నుంచి వెళ్లగొట్టారు. ఐతే ఆమె వేశ్య కుమార్తె రూపంలో వచ్చిన పురాతన చెడుకు నిలయంగా అక్కడి ప్రజలు చెబుతారు.

**రహస్యమేమంటే..**

ఇక్కడి నీటి బుగ్గ నుంచి వెలువడే నీటి లక్షణాల వల్లనే వస్తువులు రాయిలా మారిపోతున్నాయి. ఈ స్ప్రింగ్ నుండి వచ్చే నీటిలో పెద్ద మొత్తంలో కరిగే సున్నపురాయి ఉంటుంది. ఫలితంగా ఈ నీరు దేనినైనా తాకినప్పుడు, సున్నపురాయి నిక్షేపాలు వాటిపై ఏర్పడటం ప్రారంభమవుతుంది. ఇక ఎక్కువకాలం ఈ నీటిలో ఉంచితే సున్నపురాయి నిక్షేపాలు పొరలా ఏర్పడి ప్రతి వస్తువును రాయిగా మారుస్తుంది. ప్రజలు దశాబ్దాలుగా సున్నపురాయి అధికంగా ఉన్న ఈ నీటిలో వస్తువులను వేలాడదీస్తున్నారు. 1850లో వేలాడదీసిన టోపీలు ఈ నాటికీ ఉన్నాయక్కడ. ఓ వ్యక్తి ఈ నీటిలో సైకిల్ కూడా పెట్టాడు. అది ఏవిధంగా రాయిగా మారుతుందో చూడాలనుకున్నాడేమో. ఇది దాదాపుగా ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఏర్పాటు చేసిన కళాఖండంలా కనిపిస్తుంది. లైమ్ స్టోన్‌లో చాలామంది టెడ్డీబేర్‌లను కూడా వేలాడదీస్తారు. వేల సంవత్సరాలుగా నీటి తాకిడికి గురైన ఈ కొండ ఇలా గోడలా రూపొందింది. మినరల్స్ అధికంగా ఉండే ఈ సహజ నీటి బుగ్గ పైభాగమిది. ఈ విధమైన నీటి వనరుల గురించి ఇది వరకెప్పుడూ మీరు తెలుసుకుని ఉండరు. భూమిపై ఇలాంటివి ఉండటం చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. నీరు వస్తువులను రాయిగా మార్చడం అనేది నిజంగా ఏ భేతాల కథల పుస్తకం నుండి బయటికి వచ్చిన దృశ్యంలా అనిపిస్తుంది. కాబట్టి మీరు ఎప్పుడైనా ఇంగ్లండ్‌కు వెళ్లితే ఆ మ్యాజికల్ వాటర్ ఫాల్ చూడటం మాత్రం మర్చిపోకండే!

## ఆహ్లాదానికి... ఆరోగ్యానికి మల్లె



మల్లెపూలు మానసిక ఆహ్లాదాన్నిస్తాయని అందరికీ తెలిసిందే, అయితే ఈ పూలను ఔషధాలుగా కూడా వాడుకో వచ్చునని కొందరికే తెలుసు. ఔషధాలుగా ఎలా వాడచ్చో చూద్దాం.

తాజా మల్లెలను మెత్తగా నూరి.. తడిబట్ట పై చుట్టి, కళ్లమీద పెట్టుకుంటే.. కళ్లలో నీళ్లు కారడం, తడి ఆరిపోవడం, కళ్లు మూసినా, తెరిచినా చికాకు కలగడం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

మల్లెపూలు, గులాబీ పూల నుంచి తీసిన రసాన్ని.. ముఖానికి రాసుకుంటే ఛాయ మెరుగుపడుతుంది.

తలనొప్పి... తలంతా పట్టేసినట్లు అనిపించడం వంటి సమస్యలకు మల్లెపూలతో తలకు వాసెనకట్టు కడితే.. మంచి ఉపశమనంగా ఉంటుంది. మల్లెల్లోని సువాసన మనసుకు ఆహ్లాదాన్ని ఇవ్వడమే కాకుండా.. తలనొప్పిని తగ్గిస్తుంది.

కళ్లమంటలు, నొప్పులు తగ్గడానికి మల్లెల కషాయాన్ని వాడవచ్చు. పూలు, ఆకులతో కషాయం కాచాలి. ఈ కషాయాన్ని వడగట్టి చల్లార్చి.. రెండువంతుల కషాయంలో ఒక వంతు నువ్వులనూనె, ఒకవంతు కొబ్బరినూనె, ఒక స్పూను బాదం నూనె కలపాలి. ఈ మిశ్రమంతో వారానికి రెండుసార్లు తలకు మర్దన చేస్తే ఉపశమనం లభిస్తుంది.

మానసిక వ్యాకులత, డిప్రెషన్, అతి కోపం, మానసిక చంచలత్వం.. వీటన్నిటినీ శాంతపరిచే స్వభావం మల్లెపూలకు ఉంది. చక్కటి సువాసన వెదజల్లే గుప్పెడు పూలను తల దిండు పక్కనే పెట్టుకుని నిద్రించాలి. లేదంటే దీర్ఘ శ్వాసతో సువాసనను పీల్చాలి. ఇలా రోజుకు పదిసార్లు చేస్తే.. మంచి నిద్ర పడుతుంది. మనసు స్థిమితంగా మారుతుంది.

మధుమేహులకు మల్లెపూలతో చేసిన ఛాయ్ తాగితే మంచిది. రక్తంలో చక్కెర స్థాయులను తగ్గించే గుణం మల్లెలకు ఉంది.

కొబ్బరినూనెలో గుప్పెడు మల్లెపూలను వేసి ఒకరోజంతా నానబెట్టాలి. ఆ తరువాత కాచి వడగట్టాలి. చల్లారాక తలకు మర్దన చేసుకుంటే.. జుట్టు కుదుళ్లకు పోషకాలు అందుతాయి.

మాంసాహారం తింటున్నారా? ఆ తర్వాత ఇవి తినండి...

# చలిలో అనారోగ్యం... నెయ్యితో వైద్యం

*ప్రస్తుతం వ్యాధి నిరోధక సామర్థ్యం / ఇమ్యూనిటీ మీద సర్వత్రా అవగాహన పెరిగిన నేపథ్యంలో నెయ్యి అనేది ఒక సహజమైన ఇమ్యూనిటీ బూస్టర్‌గా ఆహార నిపుణులు సిఫ్స్‌ఫార్మ్ నిర్వాహకులు కిషోర్ ఇందుకూరి అభివర్ణిస్తున్నారు. నేషనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ ఇన్ఫర్మేషన్ తో పాటు ఇతర పలు సంస్థలు కూడా నెయ్యి అందించే ఆరోగ్య లాభాలను ధృవీకరించిన నేపథ్యంలో నెయ్యి వినియోగం వల్ల కలిగే పలు ప్రయోజనాలు ఆయన వివరించారిలా...*

దేశీ నెయ్యి యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. తద్వారా వింటర్ సీజన్‌లో విభిన్న రకాల వైరస్‌లను అడ్డుకుని ఫ్లూ, దగ్గు, జలుబుల నుంచి రక్షిస్తుంది.

ఆయుర్వేద గ్రంథాల ప్రకారం... దేహంలోని అంతర్గత ఉష్ణాన్ని క్రమబద్ధీకరించి ఉంచేందుకు నెయ్యి సహకరిస్తుంది. అందువల్లే దీనిని చలికాలపు వంటకాలు, గజర్ కా హల్వా, మూంగ్ దాల్ హల్వా తదితర మిఠాయిల్లో ఎక్కువ వినియోగిస్తారు.

శీతాకాలంలో ప్రధాన పండగలు రావడం, ఆ సమయంలో దీపాలను సైతం నెయ్యి తో వెలిగించడం వెనుక అంతరార్థం ఇదే.



అలాగే పిండివంటలు వండుకోవడం సర్వ సాధారణం. గారెలు, బూరెలు, అరిసెలు...మరేవైనా సరే వాటి తయారీలో ఆయిల్ వినియోగం తప్పనిసరి. అయితే వీలైనంత వరకూ పిండి వంటలు నెయ్యితో వండడం శ్రేష్ఠమంటున్నారు నిపుణులు

సంప్రదాయంగా మన భారతదేశ వంటల విధానంలో నెయ్యి ఒక తప్పనిసరి ముడి సరుకు. మరీ ముఖ్యంగా శాఖాహార వంటలకు సంబంధించి అటు రుచిని ఇటు ఆరోగ్యాన్ని పెంచేందుకు నెయ్యి తప్పనిసరిగా వినియోగించేవారు. అయితే రిఫైండ్ ఆయిల్స్‌తో నెయ్యిని మేళవించడం అనేది ఆధునికులు చేస్తున్న అతిపెద్ద పొరపాటని పోషకాహార నిపుణుల మాట.

పుష్కలంగా నీరుతో పాటు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కూడా నెయ్యిలో పుష్కలంగా ఉంటాయి. తద్వారా వ్యాధి నిరోధకత పెంపొందుతుంది.

శరీరం కొవ్వును గ్రహించడంలో నెయ్యి సహకరిస్తుంది. బరువు తగ్గించే మార్గాల్లో నెయ్యి వాడకం కూడా ఒకటని నవతరం వైద్యులు చెబుతున్నారు.

నెయ్యిలో శరీరానికి అవసరమైన, కొవ్వును కరిగించే ద్రవపదార్థాలు, శరీర ధర్మాల్ని నిర్వర్తించడంలో సహకరించే డి,కె,ఇ,ఇ విటమిన్స్ ఉంటాయి.

దీనిలో బ్యుటిరిక్ యాసిడ్ ఉంటుంది. దీనిని పెద్ద పేగు కణాలు శక్తి కారకంగా ఉపయోగించుకుంటాయి.

హార్మోన్ల సమతుల్యాన్ని కాపాడడంలో నెయ్యి కీలక పాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్‌ను కాపాడుతుంది.

కణాల విధులను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్ రాకను నెయ్యిలోని అధిక వేడి గుణం అడ్డుకుంటుంది.


పరగడుపున ఉదయం పూట నెయ్యిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కణాల పునరుజ్జీవన ప్రక్రియను అది బలోపేతం చేస్తుంది.


నెయ్యిలోని యాంటాక్సిడెంట్స్, యాంటీ ఇన్‌ఫ్లేమేటరీ గుణాలు చర్మంలోని సున్నితత్వాన్ని పరిరక్షిస్తాయి. చర్మాన్ని దెబ్బ తీసే పిగ్మంటేషన్ ను, ఇన్‌ఫ్లమేషన్ ను దూరం చేస్తాయి. వృద్ధాప్యాన్ని ఆలస్యం చేస్తాయి. ఇది సహజమైన మాయిశ్చరైజర్‌గా కూడా పనిచేస్తుంది.

గుండె పనితీరు, కంటి చూపును మెరుగుపరచి, కేన్సర్, మలబద్ధక నివారిణిగా ఉపకరిస్తుంది.

దగ్గు, జలుబు, తలనొప్పి వంటి శీతాకాల సమస్యలను తగ్గించేందుకు చేసే న్యాసా చికిత్సలో గోరు వెచ్చని నెయ్యిని వినియోగిస్తారు. భారతీయ పురాణాలు, సంప్రదాయాలు ఎప్పటి నుంచో నెయ్యి ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయి. అలాగే ఆయుర్వేద చికిత్స నిపుణులు...దీనిని సహజసిద్ధమైన ఇమ్యూనిటీ బూస్టర్‌గా అభివర్ణిస్తారు. అలాగే శాస్త్రీయ పరిశోధనలు కూడా నెయ్యిని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం అత్యుత్తమ ఆరోగ్య చిట్కాగా తేల్చాయి.

## అసలు పేరు 'నగ్న పర్వతం'.. కానీ పర్యాటకులు మరోలా పిలుస్తారు!



కొన్ని ప్రయాణాలు ఎంత థ్రిల్లింగ్‌గా ఉంటాయో అంతే భయాన్నీ క్రియేట్ చేస్తాయి. ప్రపంచంలోని అత్యంత ఎత్తయిన శిఖరాల్లో తొమ్మిదవ శిఖరంగా పేరున్న 'నంగా పర్బత్' పై జర్నీ కూడా అలాంటి అనుభవాన్నే ఇస్తుంది. పాకిస్తాన్‌లోని రెండవ ఎత్తయిన పర్వతం ఇది. ఆక్రమిత కాశ్మీరులోని గిల్గిట్ బాల్టిస్తాన్‌లో చిలాస్, అస్తోర్ ప్రాంతాల మధ్య ఉన్న ఈ శిఖరం ఎత్తు 26,660 అడుగులు (8,130 మీటర్లు). నంగా పర్బత్ అంటే 'నగ్న పర్వతం' అని అర్థం. 1953లో హెర్మన్ బుహ్ల్ (ఆస్ట్రియన్ జర్మన్) అనే పర్వతారోహకుడు మొదటిసారి ఈ పర్వతాన్ని అధిరోహించాడు. ఈ పర్వతం నిటారుగా ఉండడం వల్ల దీన్ని ఎక్కడం చాలా కష్టం. 20వ శతాబ్దం మొదట్లో ఈ పర్వతాన్ని అధిరోహించే ప్రయత్నంలో అనేకమంది మరణించడంతో దీనికి 'కిల్లర్ పర్వతం' అనే పేరూ వచ్చింది. ఇది చాలా ఇరుకైన రహదారి కావడంతో దీని మీద ప్రయాణం చాలా ప్రమాదకరం. కారకోరం హైవే దగ్గర ఆరంభమయ్యే ఈ పర్వత మార్గం గుండా.. 10 మైళ్ల దూరంలో ప్రయాణిస్తే ఒక అందమైన పల్లెటూరు వస్తుంది. ఈ క్యాంప్‌ను మోస్ట్ డేంజరెస్ అండ్ థ్రిల్లింగ్ టూర్ అంటారు పర్వత పర్యాటక ప్రియులు.

## ద్రాక్షపండ్ల ప్యాక్ వేసుకుంటున్నారా... వీటిలోని ఆంథోసైయనిన్ వల్ల..



ప్రస్తుతం మార్కెట్లో పుష్కలంగా దొరుకుతున్న ద్రాక్షపండ్లలో విటమిన్ ఎ, సి, బీ 6, ఫోలేట్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ చర్మానికి పోషణ అందించేవి. గ్రేప్స్‌ను ఆహారంగా లేదా ఫేస్ ప్యాక్ రూపంలో తీసుకోవడం వల్ల చర్మానికి కావాల్సిన పోషకాలు అందుతాయి.

వీటిలోని ఆంథోసైయనిన్(నీటిలో కరిగే కలర్ పిగ్మెంట్), యాంటీ ఆక్సిడెంట్‌లు ముఖం మీద మొటిమలు, వాటి తాలుకూ మచ్చలను తొగిస్తాయి. యాంటీ ఏజింగ్ మూలకంగా కూడా గ్రేప్స్ బాగా పనిచేస్తాయి. ఇన్ని పోషకాలు ఉన్న ద్రాక్షతో ఇంట్లోనే సులభంగా ఫేస్‌ప్యాక్‌లు ఎలా తయారు చేసుకోవచ్చో చూద్దాం....

చిన్న టొమాటో తీసుకుని ముక్కలుగా తరగాలి. ఈ ముక్కలకు ఆరు ద్రాక్షపండ్లను జోడించి మెత్తని పేస్టులా రుబ్బుకోవాలి. ఈ మిశ్రమాన్ని పెదవులు, కళ్లకు అంటకుండా ముఖానికి, మెడకు అప్లై చేసి ఇరవై నిమిషాలపాటు ఆరనివ్వాలి. తరువాత చల్లని నీటితో కడిగేయాలి.

ఆయిలీ స్కిన్..

జిడ్డుతత్వం ఉన్న చర్మానికి కూడా గ్రేప్స్ ప్యాక్ బాగా పనిచేస్తుంది. ఈ ప్యాక్ వేసుకుంటే అధికంగా ఉన్న జిడ్డుపోతుంది.

పది నల్ల ద్రాక్షపండ్లను పేస్టులా చేసుకోవాలి.

ఈ పేస్టులో టేబుల్ స్పూను ముల్తాని మట్టి, టీస్పూను రోజ్ వాటర్ వేసి బాగా కలపాలి.

ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి అరగంటపాటు ఆరనివ్వాలి. తరువాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి.

పొడి చర్మానికి..

మూడు స్ట్రాబెర్రీలు, ఐదు ద్రాక్షపండ్లను తీసుకుని మెత్తగా రుబ్బుకోవాలి. ఈ మిశ్రమాన్ని దూదితో తీసుకుని ముఖానికి రాసుకోవాలి. ఇరవై నిమిషాల తరువాత కడిగేయాలి. ఈ ప్యాక్ ముఖచర్మానికి ఇన్‌స్టంట్ మాయిశ్చర్‌ని అందించడంతోపాటు మృదువుగా మారుస్తుంది.

చర్మతత్వాన్ని బట్టి వీటిలో ఏ ప్యాక్‌ను అయినా వారానికి రెండుసార్లు అప్లై చేయడం వల్ల మంచి ఫలితం వస్తుంది.

## సోషల్ మీడియాతో భోజనం బంద్..

నిన్న మొన్నటి వరకు మనపై టీవీల్లో వచ్చే ప్రకటనలు ప్రభావం చూపించేవి. ఇప్పుడు వాటి స్థానాన్ని సోషల్ మీడియా భర్తీ చేస్తున్నది. సోషల్ మీడియా కారణంగా భోజనం మానేసి స్నాక్స్‌కు జనం జైకొడుతున్నారు. కొత్తకొత్త స్నాక్స్ కోసం వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై వెదుకుతున్నారు. కొత్తగా కనిపించే టిఫిన్లు, స్నాక్‌లను ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసి ఆరగిస్తూ ఆనందపడుతున్నారు. ఇలాంటి వారి సంఖ్య మన దేశంలో 81 శాతం వరకు ఉండటం విశేషం. స్టేట్ ఆఫ్ స్నాకింగ్ పేరుతో మోండెలెజ్ ఇంటర్నేషనల్, ది హారిస్ పోల్ సంయుక్తంగా అధ్యయనం చేపట్టాయి. భారతదేశంలో ప్రతి 10 మందిలో 8 మంది రోజుకు ఒకసారి స్నాక్స్ తినడానికి ఇష్టపడతారని వీరి అధ్యయనంలో తేలింది. చాలా మంది సాయంత్రం పూట స్నాక్స్ తింటారు. కరోనా మహమ్మారి కూడా ఈ అభిరుచిని పెంచింది. 83 శాతం భారతీయులు గత మూడేండ్లలో వివిధ కొత్త రకాల స్నాక్స్ తినడం ప్రారంభించిన విషయం వీరి అధ్యయనంలో వెల్లడైంది. అలాగే, 92 శాతం మంది భారతీయులు సోషల్ మీడియాలో ఫుడ్ కంటెంట్‌ను చూడటానికి ఇష్టపడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ రేటు 62 శాతంగా ఉన్నది.

గత ఏడాది సోషల్ మీడియా స్ఫూర్తితో 77 శాతం మంది కనీసం ఒక కొత్త చిరుతిండిని తినేందుకు ప్రయత్నించారంట. ప్రపంచవ్యాప్తంగా ఈ రేటు 55 శాతంగా ఉన్నది.

కాగా, 80 శాతం మంది స్నాక్స్ తినడం తమ సామాజిక ఆరోగ్యానికి మంచిదని నమ్ముతారు. అంటే వీరు ఆహారం ద్వారా ఇతరులతో మంచి సంబంధాలను ఏర్పరచుకోగలుగుతున్నారు.

దేశంలో ఈ-కామర్స్ విపరీతంగా పెరిగిపోవడంతో ప్రజల్లో కూడా చిరుతిళ్లు తినే అలవాటు పెరుగుతున్నదని మాండెలెజ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ అనిల్ విశ్వనాథన్ తెలిపారు. అయితే, ఇదే సమయంలో చిరుతిళ్లను రెగ్యులర్‌గా తినడం వల్ల ఊబకాయం వస్తుందనేది మరిచిపోవద్దు. అలాగే, ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాల వల్ల కూడా దీర్ఘకాలంలో మన ఆరోగ్యానికి హానికరం అని గుర్తించాలి. చిరుతిళ్లతో కడుపు నింపుకుంటూ ప్రజలు ఇంటి భోజనం మానేస్తున్నారు. ఫలితంగా శరీరానికి కావాల్సిన పోషకాల కొరత ఏర్పడి అనారోగ్య సమస్యలు బయటపడతాయి.

# హెల్దీ లివర్ కోసం..ఈ జాగ్రత్తలు తీసుకుందాం!

ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న కేన్సర్లలో లివర్ కేన్సర్ కూడా ఒకటి. ప్రతీ ఏడాది 8 లక్షలమంది లివర్ కేన్సర్‌తో బాధపడుతున్నారు. 7 లక్షలమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దేన్ క్యూర్ అన్నట్టు కాలేయాన్ని కాపాడుకునేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఎలాంటి ఆహార నియమాలు పాటించాలి? ఆ వివరాలు మీకోసం..

ప్రపంచంలో కాలేయ వ్యాధిగ్రస్తుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) సైతం హెచ్చరించిన నేపథ్యంలో మన శరీరంలోని కీలక అవయవమైన లివర్ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం చాలా అవసరం. మన శరీరంలోని జీర్ణకోశ నాళం నుంచి వచ్చే రక్తాన్ని వడపోయడమే లివర్ చేసే పని. అంతేకాకుండా ఆహారం ద్వారా వచ్చే రసాయనాలు, వాటిలోని విషతుల్యాలను సైతం కాలేయం తొలగిస్తుంది. ముఖ్యంగా శరీరంలో ఏర్పడే ఇన్ఫెక్షన్లు, కొవ్వులు, రక్తంలోని చక్కెర స్థాయిలను కూడా బకాలేయం నియంత్రిస్తుంది. మన జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేయాలంటే కాలేయమే కీలకం.

వాస్తవానికి కాలేయం సమస్యను గుర్తించడం అంత సులభం కాదు. చాలావరకు 90 శాతం కాలేయం దెబ్బతినేంతవరకు వ్యాధి లక్షణాలు





బయటపడవు. అందుకే జీర్ణ వ్యవస్థలో ఎలాంటి మార్పులు కనిపించినా అప్రమత్తం కావాలి. ముఖ్యంగా కాలేయంలో ఏదైనా సమస్య వస్తే కణజాలాల్లో ఫైబ్రయోస్ స్కార్స్ వల్ల కాళ్లల్లో వాపులు వస్తాయి. దీన్నే లివర్ ఫైబ్రోసిస్ అంటారు. పచ్చ కామెర్ల వ్యాధికి గురైనపుడు చర్మం, గోళ్లు పసుపు పచ్చవర్ణంలోకి మారతాయి. కళ్ళు లేత పసుపు రంగులోకి మారినట్లైతే కామెర్లుగా అనుమానించి, వెంటనే డాక్టర్‌ను సంప్రదించి తగిన వైద్యం పొందాలి.

ముఖ్యంగా కాలేయం ఆరోగ్యంగా ఉండాలంటే జంక్ ఫుడ్స్, ప్రాసెస్డ్ ఫుడ్ సోడా, ఇతర కార్బోనేటేడ్ పానీయాలకు దూరంగా ఉండాలి. లేదంటే తీవ్రమైన కాలేయ సమస్యలు, ఊబకాయం, ఫ్యాటీ లివర్ లాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. వీటిని నిర్లక్ష్యం చేస్తే సిర్రోసిస్‌కు దారి తీస్తుంది. చివరకు ఇది కేన్సర్‌గా మారే ప్రమాదం ఉంది. అందుకే ఆహార విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలి.

కొవ్వు పదార్థాలు, నూనెలో బాగా వేయించిన పదార్థాలు మితంగా వాడటం మంచిది. మళ్లీ మళ్లీ అదే నూనెలో వేయించిన పదార్థాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. మితిమీరిన ఉప్పు, చక్కెరవాడకం కూడా ప్రమాదకరం. వీటిన్నింటికంటే లివర్ ఆరోగ్య దెబ్బతీసేవాటిల్లో కీలకమైనది మద్యం, ధూమపానం అనేది గుర్తించి వాటికి దూరంగా ఉంటే మంచిది.

అలాగే తాజాగా ఆకుకూరలు, కూరగాయలతోపాటు శరీరానికి మేలు చేసే మంచి కొవ్వులను తీసుకోవాలి. విటమిన్ సీ కాలేయ వద్ద కొవ్వును నియంత్రిస్తుంది. కనుక విటమిన్ సీ ఎక్కువగా లభించే ఉసిరి, సల్ఫర్ అధికంగా ఉండే వెల్లులి పాయలు , సహజ వాధి నివారిణి పసుపు ఆహారంలో చేర్చుకోవాలి. గ్రీన్ టీ, ఆపిల్ పండ్లు సైతం కాలేయానికి మేలు చేస్తాయి. అలాగే కొంచెం ఖరీదైనవే అయినప్పటికీ వాల్ నట్స్, ఆలీవ్ ఆయిల్, అవకాడో కాలేయాన్ని శుభ్రం చేస్తాయి. వీటిన్నింటికి తోడు తగినంత నీరు తీసుకోవడం చాలా ముఖ్యం. ఒకవేళ ఏదైనా సమస్య వస్తే ఆందోళన చెందకుండా వైద్యుల సలహా తీసుకోవడం, సమయానికి మందులు తీసుకోవడం ఉత్తమం. ఏది ఏమైనా మన ఆరోగ్యం మన చేతుల్లోనే అనేది గుర్తించాలి.



# మంచి మాట.. నేను ఎవరు?



ప్రతి ఒక్కరూ నేను నేను అంటుంటారు. అసలు ఈ నేను ఎవరు? నేనులు ఎన్ని ఉన్నాయి. ఈ నేను లు అన్నీ ఒకటేనా?

ఇల్లు నాది అన్నాం.. నేను ఇల్లా..? కాదు గదా..!

నా వాహనం, నా భూమి, నా కుటుంబం, నా పిల్లలు, నా భార్య అన్నాం.. మరి ఇవన్నీ నేను కాదు గదా..!

అలాగే నా శరీరం అన్నప్పుడు శరీరం నేనెలా అవుతాను..?

నా మనస్సు అన్నప్పుడు నేను మనస్సునెలా అవుతాను.. శరీరం కన్నా, మనస్సు కన్నా నేను వేరుగా ఉండి ఉండాలి గదా..!

ఎవరా నేను..?

నిజానికి అన్ని నేనులు కలిసి నేనైన నేనే నేను.

అదే ఆత్మ... అంటే నేను ఆత్మను అని తెలుసుకోవాలి.

ఈ హోదాలు వారి వత్తిని చూపిస్తాయి. అది అంతవరకే ఉండాలి. 'అహంభావము' 'అహంకారం' అని రెండు రకాల పదాలు సాధారణంగా వాడుతూ వుంటాము. ఈ రెండూ ఒకే అర్థం కలిగినవి కావు. నేను కాని దాన్ని నేననుకోవడం అహంకారం..

ఇది నాది అనుకుంటే హక్కు ఉనట్టు, నాకు మటుకే సొంతం అనుకుంటే స్వార్థం ఉన్నట్టు, నేను చేయగలను అనుకుంటే ఆత్మ విశ్వాసం, నేనే చేస్తున్నాను నేను మటుకే చేయగలను అనుకుంటే అహంకారం, ఈ నేను అనేది దైవం చేతనే నడిచేది నడిపించేది కూడా ఆ శక్తే, అయితే ఆలోచనాశక్తి ని బుద్దిని మానవునికే అప్పగించింది దైవం. ఎందుకంటే ఆ ఆలోచన విధానమే నీ స్థాయిని ఇహపర లోకాలలో నిర్ణయిస్తుంది.. నీ ఆలోచనా విధానంలో సత్యం న్యాయం ధర్మం ఉంటే నీ బుద్ధికి తగట్టు ఆ దైవం నీకు తోడు గా నడుస్తుంది, అదే బుద్ధి అహంకారంతో నిండిపోయి నేను రాక్షసుడిగా జీవిస్తానా, లేక మానవుని గానా లేక దేవుని గా జీవిస్తానా అనేది ఈ నేను అనే నేను నిర్ణయించుకోవాలి.

రాక్షసుడు, దేవుడు అనే వారు ఎక్కడో లేరు మన జీవన విధానం లోనే ఉన్నారు. మానవుడు తన స్థాయి తగ్గించుకుని జీవిస్తే అదే రాక్షసుడు. మానవుడు తన కంటే ఉన్నతమైన లక్ష్యాలతో జీవిస్తే అతనే భగవంతుడు. చివరికి మానవుడు మన జీవన విధానంలోనే ఉన్న దేవుని వదిలి ఎక్కడెక్కడో వెతుకుతున్నాడు ఈ జీవితం ఎన్నో జన్మల పుణ్యం జీవితం అంటే జీవించడానికే. జీవించడమే గొప్ప సాధన.

సరిగ్గా జీవిస్తే మానవత్వం వెల్లివిరుస్తుంది. గొప్పగా జీవిస్తే దివ్యత్వం కనిపిస్తుంది. జీవించడంలో ఉండే మాధుర్యాన్ని ముందుగా తెలుసుకోవాలి. జీవన సౌందర్యంలో ఉండే తాత్వికతను గుర్తించాలి. ఆటుపోట్లతో, హెచ్చు తగ్గులతో, సుఖ దుఃఖాలతో ఎలాంటి జీవితం వచ్చినా తలవంచుకుని అనుభవించాలి. నేల విడిచి సాము చేసినట్లు జీవితాన్ని గాలికి వదిలెయ్యకూడదు. జీవితంతో చక్కటి ప్రయాణం చేస్తే సాధన శిఖరాలకు చేరినట్లే. 'ఒక దీపం మరో దీపాన్ని వెలిగించినట్లు పదిమంది జీవితాల్లో కాంతిని నింపాలి.

అంతకంటే మనిషికి సార్థకత లేదు' ఈ సత్యం తెలుసుకున్న మానవుడు చివరికి ఇలాంటి పనులకే పూనుకొంటాడు.. పూనుకోవాలి.

ఆధ్యాత్మిక జీవితం అనేటప్పటికి సాధనలమయం అనే భావన ఉంది. పుట్టుక నుంచి మరణం వరకు మంచి పనులే సాధన. ఏం చేస్తున్నామో ఎరుకతో చేస్తే అంతా అద్భుతమైన సాధన. లేకపోతే బతుకే అయోమయం.

జంతువు, పురుగు, పక్షి, పాము, చెట్టు... అన్నీ స్వార్థం లేక జీవిస్తున్నాయి. మరి మనమెందుకిలా?

నేను అనేది లేకుండా హాయిగా జీవించలేకపోతున్నాం..? బుద్ధి కలిగి ఉండటం మనిషికి వరం, శాపం కూడా.

చిన్న 'నేను' నుంచి పెద్ద 'నేను' వరకు సాగే అతిపెద్ద జీవనమే అత్యంత అద్భుతమైన సాధన. చిన్న నేను అర్జునుడు. పెద్ద నేను శ్రీ కష్ణుడు. అతి పెద్ద జీవనం కురుక్షేత్ర యుద్ధం. ఇది అర్థమైతే అదే అత్యంత అద్భుతమైన సాధన.

శ్రీరాముడు మనిషిగా జీవించి తన కర్తవ్యం నిర్వహించి, దేవుడిగా పేరు తెచ్చుకున్నాడు.

జీవితం అవకాశం ఇస్తుంది. దాన్ని సద్వినియోగ పరుచుకోవాలి.

కారణజన్ముడికైనా, సాదారణ జన్ముడికైనా బాధలు, కష్టాలు ఒకటే. విధిరాత మారదు. జీవితాన్ని భయపెట్టేవాడికి జీవితమే భయపడుతుంది. మనలో ఉండే అద్భుతమైన, అసాధారణమైన, అసామాన్యమైన గుణగణాలు చూసి లోకం మోకరిల్లుతుంది.

అసలు ఈ శరీరం నాదని, మనస్సు నాదని, బుద్ధి నాదని, ఎలా తెలుసుకుంటున్నాం? ఆత్మవల్లనే తెలుసుకుంటున్నాం. నాది అనే వస్తువుకు, నాకు మధ్య సంబంధం ఏమిటి? హక్కుదారుకు, వస్తువుకు మధ్య ఉండే సంబంధం. ఇది నా ఇల్లు అంటే నేను ఇల్లు కాదు. ఇంటి హక్కుదారును. నావి అంటే అవన్నీ నేను కాదు. వాటి హక్కుదారును మాత్రమే. మరి హక్కుదారైన నేనెవరిని..? ఈ నేను కాస్త నాది, నాకు అనే స్వార్థంతో ఉంది. హోదాలతో కూడిన పేర్లన్నీ అహంకారంతో కూడుకున్నవే.

భువనగిరి కిషన్ యోగి

## గుండెలపై కుంపటిలా కోవిడ్ సమస్యలు.. వారికే ఎక్కువ ప్రమాదం?



కోవిడ్ సోకిన తర్వాత గుండె స్క్రీనింగ్ పరీక్షలు తప్పనిసరి సర్వీసులు ఉపయోగించుకోవాలని కోరుతున్న వైద్యులు

'నాకు తెలిసి 30,40 ఏళ్ల వయసు గల ఎనిమిది మంది ఇటీవల గుండె సమస్యతో చనిపోయారు. పోస్టు కోవిడ్‌లో భాగంగా 40 శాతం మందిలో గుండె సమస్యలను గుర్తించాం. అంతకు ముందు 50 ఏళ్లు పైబడిన వారి కి మాత్రమే ఈ సమస్యలు కనిపించేవి. ఇప్పుడు యువకుల్లోనూ కనిపిస్తున్నాయి.' జెమ్స్ ఆస్పత్రిలో కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎల్ కే విజయ్‌కుమార్ చెప్పిన మాటలివి. పోస్టు కోవిడ్ సమస్య ఎంత పెద్దదో ఆయన మాటలే చెబుతున్నాయి.

కోవిడ్ నుంచి కోలుకున్నాక గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవడం అత్యవసరమని ఆయన సూచిస్తున్నారు. కోవిడ్ వచ్చాక సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం, పోస్టు కోవిడ్‌లో భాగంగా ఆరోగ్య తనిఖీలు చేయించుకోకపోవడం, సరైన పోషకాహారం, తగు వ్యాయామం, విశ్రాంతి తీసుకోకపోవడం, దినచర్యలో ఒత్తిడికి గురవ్వడంతో హృద్రోగ సమస్యలు ఎదురవుతున్నట్టుగా వైద్యులు స్పష్టం చేస్తున్నారు. కోవిడ్ వచ్చిన వారు తప్పనిసరిగా ఆస్పత్రులకు వెళ్లి పరీక్షలు చేసుకుంటే, మరణాల వరకు పరిస్థితులు వెళ్లవని కార్డియాలజిస్టులు ముక్తకంఠంతో చెబుతున్నారు.

గతంలో అలా.. ఇప్పుడు ఇలా..

గతంలో ఆస్పత్రులకు వచ్చే 70ఏళ్ల పైబడిన వారిలో 30 శాతం వరకు గుండె సమస్యలు వచ్చేవి. 60 ఏళ్లు దాటిన వారిలో 20 శాతం మంది బాధితులు ఉండేవారు. 50 ఏళ్లు దాటిన వారిలో ఈ సంఖ్య ఇదివరకు పది శాతమే. కానీ ఇప్పుడు 30 నుంచి 40ఏళ్ల వారికే గుండె సమస్యలొస్తున్నాయి. అకస్మాత్తుగా మరణాలు సంభవిస్తున్నాయి. జెమ్స్ ఆస్పత్రి ఇటీవల నిర్వహించిన 68 హెల్త్ క్యాంపుల ద్వారా గుర్తించిన 452 మందికి యాంజియో, 72 మందికి బైపాస్ సర్జరీలు చేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

ఆ రెండింటిపైనే..

కోవిడ్ వచ్చిన వారికి ప్రధానంగా రెండింటిపై ప్రభావం చూపుతోంది. ఒకటి ఊపిరితిత్తులపైనైతే, రెండోది గుండె పైన. కోవిడ్ వచ్చిన వారిలో 90శాతం మేరకు ఎంతోకొంత ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తాయి. దగ్గు, ఆయాసం తగ్గాక ఊపిరితిత్తుల సమస్య నుంచి బయటపడ్డామని తెలుస్తోంది. కానీ గుండె విషయంలో ఎప్పుడేం జరుగుతుందో అంచనా వేయలేకపోతున్నామని వైద్యులు తమ స్వీయ అనుభవాలు చెబుతున్నారు.

కోవిడ్ సోకిన వారిలో 40 శాతం వరకు ఎంతో కొంత గుండె సమస్యలు తలెత్తుతున్నాయి.

కొందరిలో హార్ట్ పంపింగ్ తగ్గిపోవడం, గుండె రిథమ్ ఎక్కువ, తక్కువ ఉండటం, హార్ట్ ఎటాక్, పెరాలసిస్ స్ట్రోక్, అకస్మిక మరణాలు సంభవిస్తున్నాయి.

కోవిడ్ వైరస్ ఆనవాళ్లు శరీరంలో మార్పులు తీసుకొస్తున్నాయి. సరైన ఆహారం, వ్యాయామం, సరిపడా విశ్రాంతి, మానసిక ప్రశాంతతో పాటు సమయానుకూల జాగ్రత్తలు తీసుకోకపోవడమే కారణమని వైద్య వర్గాలు చెబుతున్నాయి.సాధారణంగా 30 ఏళ్ల లోపు వారికి బీపీ, షుగర్ సమస్యలు ఉండవు. కానీ కోవిడ్ వచ్చాక ఇదే వయస్సులో గల చాలామంది వాటి బారిన పడుతున్నారు.

జన్యు పరమైన సమస్యలకు కోవిడ్ తోడు కావడంతో ఒక్కసారిగా ఆరోగ్య పరిస్థితులు మారిపోతున్నాయని వైద్యులు అంచనా వేస్తున్నారు. కోవిడ్ వచ్చిన వారు తప్పనిసరిగా ఆస్పత్రులకు వెళ్లి తనిఖీలు చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

## చిట్టి చిట్కాలతో గట్టి మేలు!



ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువమందిని వేధిస్తున్న సమస్య మధుమేహం మరొకటి అధిక బరువు. ఇటీవలి కాలంలో ఇవి చాలా సాధారణ సమస్యలుగా మారిపోయాయి. మారిన జీవన శైలి, ఆహార నియమాలు, జంక్‌ఫుడ్స్, ఇతర అనారోగ్యకరమైన జీవన పద్ధతులు ఈ ముప్పును మరింత పెంచుతున్నాయి. అయితే మన కిచెన్‌లోని అతి సాధారణ మసాలా దినుసులు, మూలికలతో షుగర్‌ను, కొలెస్ట్రాల్‌ను అదుపులోకి తేవచ్చు. ఆ వివరాలేంటి ఒకసారి చూద్దాం.

మధుమేహం దీర్ఘకాలిక వ్యాధులలో ఒకటిగా మారిపోయింది. దీని వలన తీవ్రమైన సమస్యలు రావడంతో పాటు, ఒక్కోసారి శారీరక వైకల్యంతో బాడీపై ప్రభావాన్ని చూపిస్తుంది. ఫలితంగా మనిషి సగటు ఆయుర్దాయం కూడా తగ్గిపోతుంది. అయితే షుగర్ వ్యాధి బారిన పడినంత మాత్రాన బెంబేలెత్తిపోవాల్సిన పనిలేదు. తమ రోజు వారీ ఆహారం, తేలికపాటి వ్యాయామాలపై ఎక్కువ శ్రద్ధ వహించాలి.

వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడు తూనే, శరీరంలో షుగర్ లెవల్స్‌ను క్రమబద్ధీకరించుకునేందుకు చిట్కాలు పాటిస్తుండాలి. ముఖ్యంగా వంట ఇంట్లో మనకు అందుబాటులో ఉండే సుగంధ ద్రవ్యాలు, ఇతర ఆయుర్వేద విలువలు కలిగిన మూలికలతో షుగర్ వ్యాధికి చెక్ చెప్పవచ్చు. అలాంటి వాటిలో దాల్చిన చెక్క, పసుపు, మెంతులు, జీలకర్ర, సోంపు ప్రధానంగా ఉంటాయి.

డయాబెటిక్ పేషెంట్‌కి రక్తంలో చక్కెర స్థాయి సాధారణ స్థాయిలో ఉండటం చాలా ముఖ్యం. ఇందుకు నిత్యం మనం వాడే వస్తువులు దోహదం చేస్తాయి. ముఖ్యంగా పసుపును సూపర్‌ఫుడ్‌గా పరిగణిస్తారు. వ్యాధులనుంచి తప్పించే సహజసిద్ధమైన యాంటిబయోటిక్‌గా పనిచేసే పసుపును ప్రతీ ఒక్కరు తమ రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి. మన బాడీలోకి ప్రవేశించే ఏ రకమైన వైరస్ లేదా బాక్టీరియాతోనైనా మనకు తెలియకుండానే ఇది ఫైట్ చేసుంది. ఇక మధుమేహం విషయంలో ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగు పరచడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తుంది.

అలాగే కేవలం మాసాలా దినుసుగా మాత్రమే కాదు దాల్చిన చెక్కలో యాంటీవైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. దాల్చిన చెక్క టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుందని ఒక అధ్యయనంలో తేలింది. దీన్ని మన రెగ్యులర్ డైట్‌లో చేర్చుకోవడంతోపాటు, షుగర్ బాధితులు దాల్చిన చెక్క టీని



తీసుకోవచ్చు. అలాగే దాల్చిన చెక్క నీరు లేదా టీ స్థూలకాయాన్ని తగ్గిస్తుంది. ఇది గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.


మధుమేహ వ్యాధిగ్రస్తులకు మెంతి గింజలు చాలా మేలు చేస్తాయి. ముఖ్యంగా టైప్-2 డయాబెటిస్ ఉన్నవారికి ఉపయోగం.ఒక టీస్పూన్ మెంతి గింజలను ఒక గ్లాసు నీటిలో నానబెట్టి రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు వడకట్టి ఈ నీటిని తాగాలి. లేదా ఆ మెంతులతో పాటు తీసుకున్నా మంచిదే. మనం రోజు పోపు దినుసులా వాడే జీలకర్ర కూడా సుగర్ లెవల్స్‌ను, కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో జీలకర్ర నీటిని తీసుకోవచ్చు. సోంపులో ఉండే అనిథాల్ శరీరంలోని అనేక ఇన్‌ఫ్లమేటరీ ఏజెంట్లను నివారిస్తుంది. సోపు గింజల్లో ఆరోగ్యకరమైన ఎంజైమ్‌లు మధుమేహ బాధితులకు మేలు చేస్తాయి.

# ఆ సినిమాతో నా జీవితం మారింది



ప్రపంచ మానవాళి అంతా.. గత ఏడాదికి విడ్కోలు పలికి, కొత్త ఏడాదికి స్వాగతం పలికేశారు. గత జ్ఞాపకాలను మనసులోనే దాచుకొని, కొత్త ఏడాది ఇచ్చే అనుభూతుల కోసం ఎదురుచూస్తున్నారు. ఇటీవల రష్మిక పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో ఇన్నాళ్ల జీవితంలో మీకు గర్తుండిపోయిన మధుర జ్ఞాపకం ఏంటి? అనే ప్రశ్న రష్మికకు ఎదురైంది. దానికి ఆమె సమాధానమిస్తూ.. '2016 డిసెంబర్ 30.. ఆ రోజును నా జీవితంలో మరిచిపోలేను. ఎందుకంటే.. నా తొలి సినిమా 'కిరాక్ పార్టీ' విడుదలైంది ఆ రోజే. ఆ సినిమాతో నా జీవితమే మారిపోయింది. ఆ సినిమాతో కన్నడలో బిజీ అయ్యాను. నా టాలీవుడ్ డెబ్యూ 'చలో' సినిమా ఛాన్స్ నాకొచ్చిందంటే.. కారణం 'కిరాక్ పార్టీనే'. ఆ సినిమా చూసే 'చలో'లో నన్ను తీసుకున్నారు. ఆ తర్వాత నా కెరీర్ సమూలంగా మారిపోయింది. ఇప్పుడంతా నన్ను నేషనల్ క్రష్ అంటున్నారంటే.. దాని వెనుక 'కిరాక్ పార్టీ' సినిమానే ఉంది. అందుకే.. ఆ సినిమా విడుదల డేట్ నాకు ప్రత్యేకం.' అంటూ గుర్తుచేసుకున్నది అందాల రష్మిక.

# మాళ్వీ మల్హోత్రా గ్లామరస్ లుక్స్



తెలుగు, హిందీ, మలయాళం మరియు తమిళ చిత్రాలలో తన విశేషమైన పనికి పేరుగాంచిన ప్రశంసలు పొందిన భారతీయ నటి మాళ్వీ మల్హోత్రా తన నిష్కళంకమైన శైలితో తన అభిమానులను ఎప్పుడూ ఆశ్చర్యపరచదు. ఆమె 2017లో హిందీ టీవీ సీరియల్ "ఉడాన్"తో తొలిసారిగా నటనారంగంలోకి ప్రవేశించింది. ఆ తర్వాత 2018లో కామెడీ-డ్రామా చిత్రం "హెూటల్ మిలన్"తో హిందీ చిత్రసీమలో ఒక ముద్ర వేసింది. ఇటీవల 2023లో కనిపించింది. "తిరగబడరా సామి", మల్హోత్రా రెండు మరియు రెండింటిలోనూ శాశ్వతమైన ముద్ర వేస్తూనే ఉంది ఆఫ్-స్క్రీన్. తన తాజా ఇన్‌స్టాగ్రామ్ ఫోటోలలో మాళ్వీ మల్హోత్రా అద్భుతంగా ఉంది. మల్హోత్రా యాక్సెసరీలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆమె తన చీర యొక్క గాంభీర్యాన్ని పెంపొందించే స్టేట్‌మెంట్ చెవిరింగులను ఎంచుకుంది. హార్ట్ ఎమోజితో క్యాప్షన్ ఉంది.



# కాంచన-4లో నాయికగా పూజాహెగ్డే

రెండేళ్లుగా మంచి విజయం కోసం నిరీక్షిస్తోంది అగ్ర కథానాయిక పూజాహెగ్డే. గత ఏడాది ఈ భామ తెరపై కనిపించలేదు. సినిమాల ఎంపికలో సెలెక్టివ్‌గా ఉండాలని నిర్ణయించుకున్నానని, అందుకే కాస్త బ్రేక్ తీసుకున్నానని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. ప్రస్తుతం ఈ భామ భారీ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. తమిళంలో దళపతి విజయ్, సూర్య చిత్రాల్లో నాయికగా అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నది. ఈ సినిమాలు తనకు బ్రేక్‌నిస్తాయని, నాయికగా తిరిగి పూర్వ వైభవాన్ని సొంతం చేసుకుంటానని ధీమా వ్యక్తం చేస్తోంది.తాజాగా ఈ అమ్మడు తమిళంలో మరో బంపరాఫర్‌ను చేజిక్కించుకుంది. రాఘవ లారెన్స్ 'కాంచన-4' చిత్రంలో పూజా హెగ్డే కథానాయికగా నటించనుందని గత కొద్దినెలలుగా వార్తలొస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం ఆమె దాదాపుగా ఖరారయ్యారని తెలిసింది. ఇందులో పూజాహెగ్డే డెవిల్ రోల్‌లో నటించనుందని అంటున్నారు. త్వరలో ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861